PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 102 | విజయవాడ, గురువారం 14 నవంబర్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 14 November 2024 | Rs

వంట నూనె మంట!

- రెండు నెలల్లో లీటర్‌కు రూ.40 పెంపు
- ప్రతి నెలా రెండుసార్లు పెరుగుదల
- కేంద్ర ప్రభుత్వం 24 శాతం ఎక్సైజ్ డ్యూటీ విధింపు

5

జార్ఖండ్ తొలి దశలో 65 శాతం పోలింగ్

వాయనాడ్‌లో 64 శాతం • పశ్చిమ బెంగాల్‌లో హింస

5

'బుల్డోజర్ న్యాయం' రాజ్యాంగ విరుద్ధం

- సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు
- నిందితులు, దోషులైతే బుల్డోజర్‌తో ఆస్తులు కూల్చివేస్తారా?
- రాత్రి వేళ మహిళలను, పిల్లలను రోడ్డుపైకి ఈడ్చుతారా?
- యోగి ప్రభుత్వంపై కొరడా ఝుళిపించిన ధర్మాసనం
- కొత్త మార్గదర్శకాలు జారీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'బుల్డోజర్ న్యాయం' రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు బుధవారం చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. న్యాయ వ్యవస్థ పాత్రను కార్యనిర్వాహక వ్యవస్థ (ప్రభుత్వం) పోషించజాలదని తేల్చి చెప్పింది. యుపిలోని ప్రయాగ్ రాజ్‌లో ఒక ముస్లిం వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో ప్రభుత్వం కూల్చివేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌తో సహా అక్రమ కూల్చివేతలకు వ్యతిరేకంగా దాఖలైన పలు పిటిషన్లపై సుదీర్ఘంగా విచారించిన అనంతరం జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఇది ఒక్క యుపికే పరిమితం కాదు, యావద్దేశానికి వర్తిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. అల్లర్లలో పాల్గొన్నారన్న ఆరోపణపై నిందితుల ఇళ్లు, ఆస్తులను ఆగమేఘాల మీద బుల్డోజర్లతో కూల్చివేసిన ఉత్తర ప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు లాంటి తీర్పు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అధికారులు న్యాయమూర్తుల్లా మారి నిందితుల ఆస్తులను కూల్చేస్తే సహించేది లేదని చెప్పింది. ఇందుకు అధికారులే జవాబుదారీ వహించాల్సి ఉంటుందని గట్టి హెచ్చరిక జారీ చేసింది. మహిళలు, పిల్లలు, జబ్బుతో బాధపడుతున్నవారు అన్న విచక్షణ కూడా లేకుండా రాత్రి పూట వారిని రోడ్డుపైకి లాగడం సంతోషకరమైన దృశ్యం కాదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేవలం ఓ కేసులో నిందితులు, దోషులుగా ఉన్నంత మాత్రాన ఆ వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్‌తో ఇంటిని పడగొట్టలేరు అని చెప్పింది. మన రాజ్యాంగం, క్రిమినల్ చట్టాల ప్రకారం నిందితులకు , దోషులకు కొన్ని హక్కులు, రక్షణలు ఉన్నాయన్న విషయాన్ని సుప్రీం కోర్టు గుర్తు చేసింది. కూల్చివేతలకు మతానికి లింక్ పెట్టడం సబబు కాదని స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాల కూల్చివేతకూ ఒక ప్రక్రియ ఉంటుందని, ఆస్తి యజమానికి ముందు నోటీస్ జారీ చేయడం, సమాధానం కోసం 15 రోజులు సమయం ఇవ్వడం, జిల్లా మెజిస్ట్రేట్‌కు లేదా కలెక్టర్‌కు సమాచారం ఇవ్వడం వంటి ప్రక్రియ ఉటుందని, దానిని కూడా అధికారులు బుల్డోజ్ చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు కీలక మార్గదర్శకాలను వెలువరించింది. బుల్డోజర్ న్యాయం పేరుతో ప్రభుత్వం చేపట్టిన అక్రమ కూల్చివేతలపై సెప్టెంబరు17న సర్వోన్నత న్యాయ స్థానం స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే.

సొంతింటి కలను కాలరాయకండి

"ప్రతి కుటుంబం సొంతింటిని కలిగి ఉండాలని ఎన్నో కలలు కంటుంది. నేరానికి శిక్ష కింద వారి ఆస్తులను లాక్కుని ధ్వంసం చేసే హక్కు అధికారులకు ఉంటుందా? అనేది ఇక్కడ ముఖ్యమైన మిగతా 5లో

కేటాయింపులు లేకుండానే ఖర్చులు

- పదేళ్లలో రూ.3.56 లక్షల కోట్లు?
- తప్పు పట్టిన కాగ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేటాయింపులు లేకుండానే చేసే ఖర్చులు పెరుగుతున్నాయని కాగ్ పేర్కొంది. ఫలితంగా వ్యయానికి తగిన నిధులు అందడం లేదని తెలిపింది. బుధవారం నాడు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన 2023-24 ఆర్థిక సంవత్సరపు నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. కొన్ని శాఖల్లో కేటాయింపులు లేకుండానే ఖర్చు చేస్తుండగా మరికొన్ని శాఖల్లో చేసిన కేటాయింపులు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఉందని తెలిపింది. 2014-15 నుంచి 2023-24 మధ్య పదేళ్ల కాలంలో మొత్తం 3,55,900 కోట్ల రూపాయలను కేటాయింపులు లేకుండా ఖర్చు చేసినట్లు తెలిపింది. ఈ అదనపు వ్యయం మొత్తం 20 ఖాతాల్లో చోటుచేసుకున్నట్లు తేల్చింది. పంచాయతీరాజ్, జ్యుడీషియల్, పాఠశాల విద్య, ఉన్నతవిద్య, విద్యుత్ శాఖల్లో ఇలా కేటాయింపులు లేకుండా ఖర్చు చేసినట్లు పేర్కొంది.

2023-24లో...

2023-24లో 49.44 వేల కోట్ల రూపాయలు కొన్ని శాఖలకు కేటాయించగా, అందులో 37.81 వేల కోట్లు మాత్రమే ఖర్చు అయ్యాయి. 11.69 వేల కోట్ల రూపాయలు ఖర్చు కాకుండా మిగిలాయి, దీనిని ప్రభుత్వం ఆదా నిధులుగా చూపించినట్లు తెలిపింది. ఇలా అదాగాచూపిన మొత్తాన్ని ఇతర శాఖల్లో ఖర్చు చేసినట్లు పేర్కొంది.

31 రోజులు మాత్రమే నగదు నిల్వలు:

2023-24లో రాష్ట్రం కనీస నగదు నిల్వను కేవలం 31 రోజులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఉంచగలిగిందని కాగ్ తెలిపింది.

165 రోజులు వేస్ అండ్ మీన్స్ ద్వారా 54,858 కోట్లు తీసుకోగా, 144 రోజులు ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా 49,960 కోట్లు వినియోగించినట్లు పేర్కొంది. 26 రోజులు ప్రత్యేక డ్రాయింగ్ సౌకర్యం ద్వారా నగదు నిల్వను నిర్వహించారని తెలిపింది.

లక్ష కోట్లకుపైగా చేబదులుతోనే

వేస్ అండ్ మీన్స్, ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా ఏకంగా లక్ష కోట్ల రూపాయలకుపైగా నిధులను అప్పుగా సమీకరించుకోవాల్సి వచ్చిందని కాగ్ తెలిపింది. 165 రోజుల వేస్ అండ్ మీన్స్ ద్వారా 54,858 కోట్లు, ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా 49,960 కోట్లు వాడుకున్నట్లు కాగ్ తన నివేదికలో పేర్కొంది. అత్యధికంగా గత 2023 మే, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లగా, 2013 ఏప్రిల్, జూన్, ఆగస్టు, నవంబర్, ఈ ఏడాది జనవరి మాసాల్లో వేస్ అండ్ మీన్స్ సౌకర్యాన్ని అధికంగా వినియోగించుకున్నారు.

అతిసార మృతులకు ఎక్స్‌గ్రేషియానా?

- ఇప్పుడు కొత్తగా అడుగుతున్నారేంటి?
- మండలిలో మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్

2

ఇరాన్‌లో రేపిస్ట్‌కు బహిరంగ ఉరి

5

నెల్లూరు, ప్రకాశంలో భారీ వర్షాలు

- జలమయమైన రహదారులు
- తిరుమలలో విరిగిపడిన చెట్లు, కొండచరియలు

2

విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఆపండి

- వ్యతిరేకించాలని ప్రజలకు సిపిఎం పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఈ చర్యను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పలు జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు ముందుగా ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లు బిగించారని, ప్రస్తుతం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్‌మీటర్లు పెడుతున్నారని తెలిపారు. నివాస గహాలకు మీటర్లు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయని తెలిపారు. మీటర్లు పగలగొట్టాలని నాయకులు పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అదాని, షిర్డీ సాయి సంస్థలతో కుమ్మక్కయ్యి, వేలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని నాడు ఆరోపించారనీ పేర్కొన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మాటతప్పి మీటర్ల ఒప్పందాలను కొనసాగిస్తూ ప్రతి కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్ పెట్టడం నమ్మకద్రోహమేనన్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలందరిపై భారం పెరుగుతుందని, ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని, బ్యాలెన్స్ పూర్తి కాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. పేదలకు అంధకారమే మిగులుతుందని, మరోవైపు ప్రతి మీటర్‌కు అయ్యే వ్యయం 96 నెలల పాటు వాయిదాల పద్ధతిలో వేలాది రూపాయలు వినియోగదారుల నుండే వసూలు చేస్తారనీ పేర్కొన్నారు. విద్యుత్ అధికంగా వినియోగించే రాత్రి వేళల్లో అధిక రేట్లు వసూలు చేయటం, నడ్డివిరిచే భారంమోపేందుకు, వ్యవసాయ ఉచిత విద్యుత్‌కు ఎసరపెట్టేందుకే పంపు సెట్లకు మీటర్లు బిగిస్తున్నారని, ఏ భారం ఉండదని పైకి చెబుతున్నా ప్రయివేటు విద్యుత్ ఉత్పత్తిదారులకు దోచిపెడుతూ, ప్రజలపై భారాలు వేసేందుకు, ఉచిత విద్యుత్‌ను దశలవారీగా తొలగించడానికి స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాడు వైసిపి, నేడు తెలుగుదేశం, జనసేన పార్టీలు మీటర్లను కొనసాగించడం గర్హనీయమని తెలిపారు. ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయల ట్రూఅప్ ఛార్జీల భారం వేస్తున్నారని, మరోవైపు స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నారని, ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను వంచించటం తగదని మిగతా 5లో

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం ఫిల్మ్ నగర్‌లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకొని వికారాబాద్‌లోని డిటిసి సెంటర్‌కు తరలించారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో పట్నం నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు విచారించారు. అనంతరం కొడంగల్ కోర్టులో హాజరు పర్చగా, న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. లగచర్ల ఘటనలో కీలక నిందితులు సురేశ్‌తో ఘటన జరిగిన రోజున నరేందర్‌రెడ్డి పలుసార్లు ఫోన్లో మాట్లాడినట్లు పోలీసులు చెప్తున్నారు. మణికొండలో నివాసముంటున్న సురేశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. అధికారులపై దాడి ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో 47 మందిని పోలీసులు గుర్తించారని, వారిలో 19 మందికి అసలు భూమే లేదని, మరికొంతమందికి ఉన్నా, వారి భూములు భూ సేకరణ పరిధిలో లేవని మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ తెలిపారు. ఫార్మా సిటీ భూ సేకరణకు సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు లగచర్ల గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లారు. అక్కడ రైతులతో కలెక్టర్ మాట్లాడుతుండగా కొంతమంది వ్యక్తులు కర్రలు, రాళ్లతో అధికారులపై దాడి చేశారు.

ఎన్ని ఇబ్బందులున్నా ముందుకే

- నదుల అనుసంధానంపై సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆర్థిక సమస్యలు, సవాళ్లు వంటి ఎన్ని ఇబ్బందులున్నా నదుల అనుసంధానంపై ముందుకే వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ అధికారులతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఎకరాకూ నీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిఎం అన్నారు. ఈ సమావేశంలో గోదావరి-పెన్నా నదుల అనుసంధానంపై వివిధ ప్రతిపాదనలు సిఎం ముందు అధికారులు ఉంచారు ప్రధాన ప్రతిపాదనల్లో గోదావరి నుండి పోలవరం నీటిని కృష్ణా నదికి తరలించి అక్కడ నుండి బల్లాపల్లి రిజర్వాయర్, తర్వాత బనకచర్లకు తీసుకెళ్లే విధానాలపై చర్చ జరిగింది. అదేవిధంగా, గోదావరి నుండి బల్లాపల్లి మీదుగా సోమశిలకు నీటిని తరలించే ప్రతిపాదన కూడా చర్చకు వచ్చింది. పోలవరం నీటిని ఎక్కువ మొత్తంలో కృష్ణకు తరలించేందుకు కాలువ సామర్థ్యాన్ని పెంచడం లేదా సమాంతర కాలువ తవ్వకం వంటి అంశాలను కూడా చర్చించారు.

సిఎం ఏం అన్నారు?

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, నదుల అనుసంధానం ద్వారా వథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎకరానికి సరఫరా చేయవచ్చని, అందులో భాగంగా పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంతో వేల ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. ప్రస్తుతం గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇవ్వడం, ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడమే వ లక్ష్యమని పేర్కొన్నారు.

పోలవరం పునరావాసం కోసం 18,295 ఇళ్లు

పోలవరం ప్రాజెక్టు పునరావాసం, పనుల ప్రగతిని కూడా ఈ సమీక్షలో అధికారులతో సిఎం చర్చించారు. పునరావాసం కోసం ఇంకా 18,925 ఇళ్లు నిర్మించాల్సి ఉందని అధికారులు వివరించారు. గత ప్రభుత్వంలో 2022 నుండి పునరావాస కాలనీల నిర్మాణాలు నిలిపివేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు పాత రేట్లతో పనులు చేయలేమని అంటున్నారని సిఎం దృష్టికి తీసుకువచ్చారు, పెండింగ్‌లోరూ.155 కోట్ల రూపాయల బిల్లులు ఉన్నట్లు తెలిపారు. అనంతరం సిఎం మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో భూసేకరణ, పునరావాస కార్యక్రమాలను సమాంతరంగా నిర్వహించాలని అన్నారు. ఈ పనుల కోసం తక్షణం రూ.2600 కోట్ల అవసరం ఉందని అధికారులు తెలపగా, ఆదేశాలు ఇవ్వనున్నట్లు సిఎం చెప్పారు.

. పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం, ఈసిఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణం గురించి వర్క్‌షాప్లఓ వచ్చిన అభిప్రాయాలను అధికారులు సిఎం దృష్టికి తీసుకువచ్చారు.

వాటర్ పాలసీపై...

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త వాటర్ పాలసీపై కూడా ఈసమీక్షలో చర్చ జరిగింది. కొంత కసరత్తు అనంతరం ఈ పాలసీని ప్రభుత్వం విడుదల చేయనుందని సిఎం చెప్పారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

దలాల్ స్ట్రీట్‌లో దారుణాలు

- మళ్లీ రూ. 6.8 లక్షల కోట్లు ఆవిరి
- ఐదో రోజూ సెన్సెక్స్ నేల చూపులే
- ద్రవ్యోల్బణం ఎగిసిన నేపథ్యంలో
- 1000 పాయింట్లు పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కానరావడం లేదు. వరుసగా ఐదో రోజూ నేల చూపులు చూశాయి. అక్టోబర్‌లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 6.21 శాతానికి ఎగిసి 14 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. ఈ ప్రభావం బుధవారం దలాల్ స్ట్రీట్‌పై తీవ్రంగా పడింది. బిఎస్ఇ సెన్సెక్స్ 984.23 పాయింట్లు లేదా 1.25 శాతం పతనమై 77,690.95కు పడిపోయింది. ఇంట్రాడేలో ఏకంగా 1,142 పాయింట్లు లేదా 1.45 శాతం క్షీణించింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.5.41 లక్షల కోట్లు ఆవిరై.. రూ.429.92 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. మంగళవారం సెషన్‌లోనూ రూ.3 లక్షల కోట్లు హరించుకుపోయింది. గడిచిన ఐదు సెషన్లలో ఏకంగా రూ.23 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. బిఎస్ఇ బాటలోనే ఎన్ఎస్ఇ నిఫ్టీ 324 పాయింట్లు కోల్పోయి 23,559 వద్ద ముగిసింది. కార్పొరేట్ సంస్థల నిరాశజనక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల వాటాల విక్రయంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు విశ్వాసాన్ని కోల్పోయాయి. మంగళవారం రూ.3,024 కోట్ల విలువైన ఎఫ్ఐఐలు విక్రయించారు. ఇక గత అక్టోబర్ నెలలో ఏకంగా రూ.1.14 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోగా.. ఈ నవంబర్ నెలలో ఇప్పటి వరకు రూ.23,911 కోట్లు తరలించుకుపోయారు. ద్రవ్యోల్బణం పెరుగుదల వల్ల కీలక వడ్డీ రేట్ల తగ్గింపును ఆర్‌బిఐ మరికొద్ది కాలం వాయిదా వేయనుందనే అంచనాలు, అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ పతనం తదితర పరిణామాలు దలాల్ స్ట్రీట్‌కు సవాళ్లుగా నిలిచాయి.

అన్ని రంగాలు ఢమాల్..

అన్ని రంగాలు నష్టాలను చవి చూశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆటోమొబైల్ రంగాల షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రియాల్టీ 3.23 శాతం నష్టపోగా.. పారిశ్రామిక రంగం 2.95 శాతం, కాపిటల్ గూడ్స్ 2.72 శాతం, సర్వీసెస్ 2.54 శాతం, లోహ సూచీ 2.54 శాతం, కమోడిటీస్ 2.45 శాతం చొప్పున నష్టపోయాయి. బిఎస్ఇలో 3,299 షేర్లు నేల చూపులు చూడగా.. 670 మాత్రమే రాణించగా.. మరో 98 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి.

స్విగ్గీ బంఫర్ లిస్టింగ్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ లిస్టింగ్ తొలిరోజే అదరగొట్టింది. ఇష్యూ ధర రూ.390తో పోల్చితే 8 శాతం ప్రీమియంతో రూ.420 వద్ద లిస్టింగ్ అయ్యింది. కొనుగోళ్ల మద్దతుతో కొద్ది సమయంలోనే కంపెనీ విలువ రూ.లక్ష కోట్ల మైలురాయిని సాధించింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో షేరు విలువ 16.92 శాతం లాభంతో రూ.456 వద్ద ముగిసింది.

అమరావతికి లోకాయుక్త, హెచ్ఆర్‌సి తరలింపు

- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి

కర్నూలులోని రాష్ట్ర లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్ఆర్‌సి) కార్యాలయాలను అమరావతికి తరలించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. త్వరలోనే ఉత్తర్వులు, ఆపై నోటిఫికేషన్ జారీ వెలువరిస్తామని వివరించింది. అయితే, ఆ వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రవి చీమలపాటితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. లోకాయుక్త, హెచ్ఆర్‌సిలను కర్నూలులో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ మద్దిపాటి శైలజ 2021లో దాఖలు చేసిన పిల్‌పై తదుపరి విచారణను మూడు నెలలకు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో జస్టిస్ పేరిట అన్ని కోర్టులు, ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని, వీటి విషయంలో చెప్పడం లేదని పిటిషనర్ తరపున న్యాయవాది డిఎస్ఎన్‌వి ప్రసాద్ బాబు చెప్పారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సింగమనేని ప్రణతి వాదిస్తూ, రాజధానిలో ఏర్పాటు చేసే విషయాలపై కౌంటర్ వేస్తామని చెప్పారు.

కెజిబివిల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్‌స్కేల్

'మండలి'లో కెఎస్ లక్ష్మణరావు, ఐవి ప్రత్యేక ప్రస్తావన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ (ఎంటిఎస్)ను వర్తింపజేసేందుకు గతంలో టిడిపి ప్రభుత్వం జారీ చేసిన జిఓ 40ను అమలు చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. శాసనమండలి 'ప్రత్యేక ప్రస్తావన'లో భాగంగా బుధవారం ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 350 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఉన్నాయన్నారు. గిరిజన సంక్షేమ గురుకులాల్లో 1,632 మంది వివిధ హోదాల్లో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరావు తెలిపారు. ప్రస్తుత డిఎస్‌సిలో 1,143 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, దీంతో తమ ఉద్యోగాల భద్రత గురించి వీరు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, డిఎస్‌సిలో వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అపార్ కార్డుల ఐడి క్రియేషన్ విషయంలో ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని, నిర్ణీత గడువు పొడిగించాలని, 10వ తరగతి పరీక్షలు తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించాలని ఎమ్మెల్సీ పి రఘువర్మ కోరారు. ఆచంటలో బాస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ వి రవీంద్రనాథ్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.



లక్ష్మణరావు

ఐవి

మహిళా సంరక్షణ కార్యదర్శుల జాబ్‌చార్ట్‌పై త్వరలో నిర్ణయం

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లోని మహిళా సంరక్షణ కార్యదర్శుల జాబ్‌చార్ట్ విషయం అందరితో సమగ్రంగా చర్చించి వారిని ఎలా ఉపయోగించుకోవాలా అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో టిడిపి ఎమ్మెల్యేలు కూన రవికుమార్, మిరియాల శిరీషదేవి, రెడ్డప్పగారి మాధవి, నెలవల విజయశ్రీ.. గ్రామ, వార్డు సచివాలయాల్లో మహిళా సంరక్షణ కార్యదర్శుల జాబ్ చార్ట్ గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. జిఎంఎస్‌కెల జాబ్‌చార్ట్ ప్రకారం పోలీస్, మహిళా, శిశుసంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన, అంగన్‌వాడీలతో పాటు వారు అనేక శాఖలతో పనిచేస్తారని హోంమంత్రి సభకు వివరించారు. ఫలితంగా వారి విధులు, సర్వీసు అంశాలు సమగ్ర నియంత్రణపై గందరగోళం ఏర్పడుతున్న మాట నిజమేనన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వైసిపి సోషల్ మీడియా కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి అరెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర హోం మంత్రి అనితపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త రాజశేఖర్‌రెడ్డిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా నకిరేకల్లుకు చెందిన ఆయనను గుంటూరులోని మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అసభ్యకర పోస్టులపై ఏలూరు జిల్లా నూజివీడులో కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా రాజశేఖర్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇటీవల జిల్లా జైలులో ఉన్న వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను అంబటి రాంబాబు పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజశేఖర్ తమ ఇంట్లోనే ఉన్నాడని, సంబంధిత ఆధారాలు ఉంటే అరెస్ట్ చేసుకోవచ్చని తెలిపారు. దీంతో నూజివీడు పోలీసులు గుంటూరులోని అంబటి ఇంటికి వెళ్లి రాజశేఖర్‌ను అరెస్ట్ చేశారు.

ఎస్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్, మెంబర్స్ భర్తీపై కౌంటర్ వేయండి

- రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్, మెంబర్స్ నియామకాలు చేసే విషయంలో ప్రభుత్వం కౌంటర్ వేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిఎడి కార్యదర్శికి నోటీసులిచ్చింది. ఆరు వారాలకు విచారణను వాయిదా వేస్తున్నట్లు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. కమిషన్‌కు ఛైర్మన్, ఇతర సభ్యుల నియామకం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందంటూ న్యాయవాది తాండవ యోగేష్ పిల్ దాఖలు చేశారు. గత 8 నెలలుగా కమిషన్‌కు ఛైర్మన్/సభ్యులు లేరని ఆయన చెప్పారు. ఖాళీల భర్తీకి మార్చి 15న నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ చర్యలు లేవన్నారు. తిరిగి కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వానికి సలహా ఇచ్చినట్లు ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ చెప్పారు.

వోల్వో బస్సులకు శిక్షణ పొందిన డ్రైవర్లు

- హైకోర్టు తుది ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

వోల్వో, ఇతర అత్యాధునిక బస్సులను నిర్ధిష్ట ప్రమాణాలతో శిక్షణ పొందిన డ్రైవర్లే నడపాలని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్‌టిసి) ఎమ్‌డికి ఆదేశాలు జారీ చేసింది. తగిన శిక్షణ లేని డ్రైవర్లకు వోల్వో, అత్యాధునిక బస్సులను నడిపే బాధ్యతలను అప్పగించరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వోల్వో, ఇతర అత్యాధునిక బస్సులను శిక్షణ పొందిన డ్రైవర్లే నడిపేలా ఉత్తర్వులివ్వాలంటూ ప్రకాశం జిల్లా, పేర్నమిట్టకు చెందిన మేడికొండ జార్జ్ పిల్ దాఖలు చేశారు. గతంలో ఆదేశించిన మేరకు విచారణకు ఆర్‌టిసి ఎమ్‌డిగా వ్యవహరిస్తున్న ద్వారకా తిరుమలరావు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. శిక్షణ లేని డ్రైవర్ వల్ల విజయవాడ బస్టాండ్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని న్యాయవాది తాండవ యోగేష్ చెప్పారు. విమానం నడిపే పైలెట్ మిరాజ్, ఎఫ్ 16 వంటి యుద్ధ విమానాలను నడిపితే ఎలా ఉంటుందో వోల్వో బస్సుల విషయంలోనూ అంతే కదా? అని హైకోర్టు ప్రశ్నించింది. ఆర్‌టిసి తరపున న్యాయవాది సాల్మన్ రాజ్ వాదిస్తూ, 107 ఆర్‌టిసి వోల్వో బస్సులున్నాయని, 321 మంది డ్రైవర్లు అవసరం ఉండగా, ప్రస్తుతం 471 మంది శిక్షణ పొందిన డ్రైవర్లు ఉన్నారని చెప్పారు. తాజా ఉత్తర్వుల నేపథ్యంలో పిల్‌పై తదుపరి విచారణ అవసరం లేదన్న హైకోర్టు విచారణను ముగిస్తున్నట్లు ప్రకటించింది.

1998 డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం

- త్వరలో నోటిఫికేషన్
- వచ్చే ఏడాదికి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ : మంత్రి లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

1998 డిఎస్‌సికి సంబంధించి పెండింగ్‌లో 595 పోస్టులున్నాయని, సభ్యులు ఇంకా ఎక్కువ మందిని భర్తీ చేయాల్సి ఉందని చెబుతున్న నేపథ్యంలో మరోసారి పరిశీలించి వారికి న్యాయం చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. డిఎస్‌సికి సంబంధించి పెండింగ్‌లో 4,534 పోస్టులుండగా, అందులో 3,939 పోస్టులు భర్తీ అయ్యాయన్నారు. క్వాలిఫైడ్ అభ్యర్థులు ప్రజావేదికలో తనను కూడా కలిశారని లోకేష్ తెలిపారు. 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టింగ్స్ విషయంపై బిజెపి శాసనసభా పక్ష నాయకుడు విష్ణుకుమార్‌రాజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఎంటిఎస్ కింద నియమించిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎటువంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఉండవని, వారికి 60 ఏళ్ల రిటైర్‌మెంట్ విషయంపై సిఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో 11 డిఎస్‌సిలు నిర్వహించి 1.5 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేశామని, అందులో 9 డిఎస్‌సిలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హయాంలోనే వేశామన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డిఎస్‌సి ఫైల్‌పైనే పెట్టారన్నారు. గతంలో డిఎస్‌సిపై పడిన లీగల్ కేసులను స్టడీచేసి లీగల్ లిటిగేషన్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి లోకేష్ సభకు తెలిపారు. త్వరలో బెస్ట్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు వచ్చే ఏడాదికి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

రెండేళ్లలో ట్రైబల్ యూనివర్శిటీ పూర్తి

2019లో నిర్ణయించిన స్థలంలోనే వచ్చే రెండేళ్లలో సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ట్రైబల్ వర్సిటీ స్థలం మార్చి ఐదేళ్ల పనులు ముందుకు సాగకుండా జాప్యం చేశారన్నారు. విజభన చట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు. 2014-19 మధ్య సిఎం చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిచ్చారని, ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సెక్టార్ వైజ్ ఫోకస్ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. విభజన చట్టంలో రాష్ట్రానికి కేటాయించిన విద్యాసంస్థలను కూడా వేర్వురు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలోనే ట్రిపుల్ ఐటిలకు భూములు కేటాయించారన్నారు. ఆయా విద్యా సంస్థలకు పెండింగ్‌లో ఉన్న రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

నెల్లూరు, ప్రకాశంలో భారీ వర్షాలు

- జలమయమైన రహదారులు
- తిరుమలలో విరిగిపడిన చెట్లు, కొండచరియలు

ప్రజాశక్తి-యంత్రాంగం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ప్రకాశం, బాపట్ల, కృష్ణా, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని పలుచోట్ల బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా సముద్ర తీరం వెంబడి ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వాన పడింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై వాన నీరు నిలిచిపోయింది. రాకపోకలకు జనం ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కృష్ణా జిల్లాల్లో కోత కోసిన వరి ధాన్యం తడిచిపోయింది. ప్రకాశం జిల్లా శింగరాయకొండలో అత్యధికంగా 70.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సముద్రంలో అలల తీవ్రత కారణంగా మత్స్యకారులు వేటను నిలిపేశారు. సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని టిపి నగర్ అప్పాపురంలో వర్షానికి గిరిజనుల ఇళ్లల్లోకి నీరు చేరింది. చీరాలలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దండుబాట రోడ్డులోని లోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇళ్ల చుట్టూ వర్షపు నీరు చేరి అక్కడ చెరువులను తలపించాయి. సుమారు రెండు గంటలపాటు వర్షం ఏకధాటిగా కురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో కురిసిన భారీ వర్షానికి కోత కోసిన వరి ధాన్యం తడిచిపోయాయి. కొంతమంది రైతులు పరదాలతో ధాన్య బస్తాలపై కప్పి జాగ్రత్త పడ్డారు. వేమవరం ప్రధాన రహదారిపై వడ్ల రాశులు, సంచులతో నింపిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిచిపోయాయి. దీంతో, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరులో భారీ వర్షం కురిసింది. నగరంలోని ఎన్‌టిఆర్ నగర్, జనార్ధన్‌రెడ్డి కాలనీ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. అండర్ బ్రిడ్జిల కింద నీరు చేరింది. ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతు వర్షపు నీరు ప్రవహిస్తుడడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణం మేఘావృతమై, చిరుజల్లులు పడుతున్నాయి. తిరుమల కొండపై భక్తులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం వేకువజామున కురిసిన వర్షానికి తిరుమల రెండవ ఘాట్ రోడ్లో కొండ రాళ్లు, చెట్లు విరిగిపడ్డాయి. రోడ్డుకు అడ్డంగా విరిగి పడిన రాళ్లను టిటిడి ఫారెస్ట్, విజిలెన్స్ సిబ్బంది తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఘాట్ రోడ్డులో యాత్రికుల భక్తులు టిటిడి సూచనలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

ప్రకాశం జిల్లా చీరాలలో వర్షపునీటిలో ప్రయాణిస్తున్న వాహనాలు

రెండు గంటలు.. 53 ప్రశ్నలు

- మాజీ మంత్రి 'కాకాణి'ని విచారించిన పోలీసులు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు జిల్లా ముత్తుకూరు పోలీసులు సుమారు రెండు గంటలపాటు విచారించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదైంది. కాకాణిని బుధవారం 11.50 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2.10 వరకు పోలీసులు విచారించారు. సుమారు 53 ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టినట్లు సమాచారం. సిఐ నాయక్ విచారణలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కాకాణి మాట్లాడుతూ.. 'క్యాష్ కొట్టు..షాపు పట్టు' అనే పోస్టును పెట్టానని, ఇందులో వాస్తవం ఉందని పోస్టు పెట్టానని తెలిపారు. సోమిరెడ్డి అవినీతిని భయటపెడుతూనే ఉంటానని, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఉడత బెదిరింపులకు బెదరబోమని, అందరి రికార్డులు తయారు చేస్తున్నామని చెప్పారు. అంతకుముందు స్టేషన్ వద్దకు భారీగా వైసిపి నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. కార్యకర్తలను స్టేషన్ బయటే పోలీసులు నిలిపివేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

స్టేషన్ వద్ద మాట్లాతున్న కాకాణి

అతిసార మృతులకు ఎక్స్‌గ్రేషియానా?

- ఇప్పుడు కొత్తగా అడుగుతున్నారేంటి?
- మండలిలో మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డయేరియా (అతిసారా) వ్యాధితో మృతిచెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇస్తుందా? అని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు శాసనమండలిలో వైసిపి సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల విజయనగరం జిల్లాలో చాలా మంది ప్రజలు మరణించిన విషయం వాస్తవమేనా? అని వైసిపి సభ్యులు పెనుమత్స వరాహ వెంకట సూర్యనారాయణరాజు, వరుదు కళ్యాణి, మొండితోక అరుణ్‌కుమార్.. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం కోరారు. ఈ సందర్భంగా మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, సభ్యులు పెనుమత్స, వరుదు కళ్యాణి, తుమాటి మాధవరావు, పండుల రవీంద్రబాబు మాట్లాడారు. డయేరియా మృతులపై ప్రభుత్వం ఒక్కోసారి ఒక్కోలా లెక్కలు చెబుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. గుర్ల మండలంలో ఒక్కరే అని అధికారులు చెబుతున్నారని, ముఖ్యమంత్రి సమీక్ష చేసిన సందర్భంలో 8 మంది అని చెప్పారని వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి తన పర్యటనలో 10 మంది అని చెప్పారని, ఇప్పుడు నలుగురు మాత్రమే అని చెబుతున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున కూడా ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటిస్తామని జిల్లా సమీక్షా సమావేశంలో పవన్‌కల్యాణ్ ప్రకటించారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటన వల్ల ప్రజలు మరణించారని, వీరికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అతిసారా కేసుల్లో ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన దాఖలాలు లేవని, అలాంటి వెసులుబాటు కూడా లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గంలో 2021లో డయేరియాతో ముగ్గురు మరణించారని, అప్పుడు కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పుడే ప్రభుత్వం ఏర్పడిందా? గతంలో ప్రభుత్వాలు లేవా? డయేరియాతో చనిపోయిన వారికి గత ఐదేళ్లలో ఎవరికైనా ఒక్కపైసా ఇచ్చారా? అలాంటి వెసులుబాటు ఉందా? ఉంటే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాం, పత్రికల్లో వస్తే ఎక్స్‌గ్రేషియా ఇస్తారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రి సత్యకుమార్‌పై వైసిపి ఆగ్రహం

మంత్రి సత్యకుమార్ యాదవ్‌పై వైసిపి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డయేరియా అంశంపై మంత్రి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో మరుగుదొడ్లు నిర్మించలేదని, ప్రధాన మంత్రి జల్‌జీవన్ పథకాన్ని ఉపయోగించలేదని, ప్రజల ప్రాణాలను గాలికి వదిలేశామని బొత్స సత్యనారాయణను ఉద్దేశించి అన్నారు. మేధోసంపత్తి కలిగిన వారు మండలిలో ఉంటారని తనకు ఇప్పుడే తెలిసిందని పండుల రవీంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంత్రి స్పందనపై బొత్స మాట్లాడుతూ.. మంత్రి సమాధానం వ్యక్తిగతంగా, వ్యంగ్యంగా మాట్లాడటం ఆక్షేపణీయమని అన్నారు. 2004 నుంచే ప్రతి ఇంటికీ నీరు ఇచ్చారని, ఇది తెలియకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. తాను దారిన పోయే దానయ్యకు సమాధానం చెప్పడం లేదని, అడిడిన ప్రశ్నకు సమాధానం చెప్పానని మంత్రి అన్నారు. మండలి ఛైర్మన్ కె మోషేను రాజు ఈ ప్రశ్నను ముగించి మరో ప్రశ్నపై చర్చకు వెళ్తుండగా.. వైసిపి సభ్యులు డయేరియాపై తమకు సరైన సమాధానం రాలేదని అన్నారు. దీనిపై సమాధానం చెప్పాలని ఛైర్మన్ పోడియం ముందుకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాని కారణంగా తాము వాకౌట్ చేస్తున్నట్లు బొత్స పేర్కొన్నారు.

'ప్రజాపోరు'ను విజయవంతం చేయండి

- నేడు కలెక్టరేట్లు, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా
- ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, కరపత్రాలు పంచుతూ సాగిన యాత్ర



విజయవాడ 63వ డివిజన్‌లో ప్రజాపోరు ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల ఎనిమిది నుంచి ప్రారంభమైన ప్రజాపోరులో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను నాయకులు తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లు, మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

అధిక ధరలు అరికట్టాలని, స్మార్ట్ మీటర్లు వద్దని, పెట్రోలు, డీజిల్ ధరలు నియంత్రించాలని, చౌక డిపోల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తు ధరలు ఇవ్వాలని, విజయవాడ వరద బాధితులకు సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ విజయవాడ 63వ డివిజన్ సుందరయ్య నగర్‌లో ప్రజాపోరు నిర్వహించారు. కంచికచర్లలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని, పట్నంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగుపారుదల లేక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. పెదనందిపాడు మండలంలో ఉప్పలపాడు, మిట్టపాలెంలో, పల్నాడు జిల్లా ముప్పాళ్లలో కరపత్రాలు పంపిణీ చేశారు.

విశాఖ జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన రామ్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. పిఠాపురం కాలనీ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. 45వ వార్డు ఎఎస్‌ఆర్ నగర్ సచివాలయం వద్ద నిరసన తెలిపారు. డివైఎఫ్ఐ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీలో గిరిజనులు నిరసన చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. నెల్లూరు జిల్లా లింగసముద్రం, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, అనంతపురం నగరంతో పాటు శింగనమల, ఆత్మకూరు మండలాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రజలపై ప్రభుత్వాలు వేస్తున్న భారాలను తెలియజేశారు. కర్నూలు నగరంలోని 35వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి, 14న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు, బండి ఆత్మకూరు మండల కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం అరిణాం అక్కివలస కూడలి వద్ద, టెక్కలి, వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లిలో పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ కాకినాడ జిల్లా పెద్దాపురం, యు.కొత్తపల్లి మండలాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు.

12వ పిఆర్‌సిపై పిడిఎఫ్ వాయిదా తీర్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన 12వ పిఆర్‌సిపై శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, స్వతంత్ర సభ్యులు పాకలపాటి రఘువర్మ.. ఛైర్మన్ కె మోషేను రాజుకు వాయిదా తీర్మానాన్ని బుధవారం అందజేశారు. 12వ పిఆర్‌సి కమిషన్‌ను గత ప్రభుత్వం నియమించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నియమించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.22 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని, వీటిల్లో కొంతమేరకైనా చెల్లించే ప్రయత్నం చేయాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ మధ్యలో ఆగిందని, దీనిని కొనసాగించాలన్నారు. ఈ అంశంపై చర్చకు అనుమతించబోమని పిడిఎఫ్ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించారు.

వైసిపి గుర్తింపును రద్దు చేయాలి

- ఎమ్మెల్యే సోమిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

ప్రభుత్వ డిజిటల్ కార్పొరేషన్ నిధులతో సొంత సోషల్ మీడియాను నడిపిన వైసిపికి రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత లేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వైసిపి గుర్తింపును రద్దు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని త్వరలోనే కోరతామన్నారు.

పరిహారం ఇవ్వకపోవడం శోచనీయం

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఐదు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతిసార వ్యాధి ప్రబలిందని వైసిపి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు. అతిసార వ్యాధితో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం పరిహారం ఇవ్వనని చెప్పడం శోచనీయమన్నారు.

స్వాట్‌ను ఉపసంహరించండి

- కార్మికుల భద్రతా టీములు ఏర్పాటు చేయండి
- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పారిశ్రామిక ప్రాంతాల్లో స్వాట్ టీములను ఉపసంహరించుకుని కార్మికులకు కనీస వేతనాలు, భద్రతా టీములు ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండు చేశారు. అనకాపల్లి జిల్లా పారిశ్రామికవాడలో కార్మిక ఆందోళనలు అణచడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన పోలీసు టీములను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడంపై శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాద చర్యలు నిరోధించేందుకు ఉపయోగించే స్వాట్ టీములను కార్మికులపై ప్రయోగించడం దారుణమని తెలిపారు. నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నా కనీస వేతనాలు అమలు జరపకుండా రక్త మాంసాలు పీలుస్తూ, దోపిడీకి గురవుతున్న కార్మికులను అణచాలని చూడటం దారుణమని తెలిపారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్లను సంతృప్తి పరచడానికి పోలీసులను వినియోగించడం సహించరాని విషయమని పేర్కొన్నారు. తక్షణం స్వాట్ టీములను ఉపసంహరించుకుని కనీస వేతనాలు భద్రత అమలుకు టీములను ఏర్పాటు చేయాలని కోరారు.

స్వాట్‌ను విరమించుకోవాలి : సిఐటియు

అనకాపల్లి జిల్లాలో స్వాట్ పేరుతో ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసి కార్మిక ఆందోళనలపై చర్యలు తీసుకోవాలనే తెలుగుదేశం కూటమి ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో ఆందోళనకారులను అదుపు చేసేందుకు ఉద్దేశించిన స్వాట్‌ను రద్దు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చెబుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం కేవలం పెట్టుబడిదారుల కోసం ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెస్తోందని పేర్కొన్నారు. యాజమాన్యం కనీస వేతనాలు అమలు చేయకపోవడం, పరిశ్రమల్లో రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్మికుల సంక్షేమం కాకుండా కేవలం యాజమాన్య సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. కార్మికులు వారి హక్కులు, మనుగడ, ప్రాణాల కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నారని, ఆ ఆందోళనలను అణచడానికి స్వాట్ ఏర్పాటు చేయడాన్ని వారు ఖండించారు. ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

స్టీల్‌ప్లాంట్‌ను ఐక్యంగా కాపాడుకుందాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఐక్యంగా కాపాడుకుందామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, కెఎస్ఎన్.రావు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 1371వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో ఎఐటియుసికి చెందిన వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌ను అన్ని విధాలా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోన్న కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. రూ.లక్షల కోట్ల విలువ చేసే భూములను కారు చౌకగా ప్రయివేటుపరం చేయడానికి స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల వైపు నెడుతున్నారని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల చేసి ముడిసరుకులు కేటాయిస్తే కార్మికుల సమిష్టి కృషితో లాభాల్లో నడవటం ఖాయమని తెలిపారు.

అంటరానితనం నిర్మూలనకు నామినేటెడ్ పోస్టు ఏర్పాటు చేయాలి

- ముఖ్యమంత్రికి కెవిపిఎస్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కేబినెట్ హోదాతో నామినేటెడ్ పదవి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కెవిపిఎస్ కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి బుధవారం ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో సనాతన ధర్మం పేరుతో కుల వ్యవస్థకు గౌరవం కల్పించే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కులవివక్ష, అంటరానితనం ఏ రూపంలో ఉన్నా నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. సనాతన విలువల పేరుతో పసిపిల్లల్లో తిరోగమన భావాల ప్రచారాన్ని నిరోధించాలని కోరారు. చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన నామినేటెడ్ పదవి రాజ్యాంగ విలువలను ప్రచారం చేసే విధంగా ఆదేశించాలని కోరారు. రాష్ట్రాన్ని ఆధునిక బాటలో నడిపించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి కుల వ్యవస్థ ఆటంకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కులం పేరుతో అవమానాలు, దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో దళితులకు ఇళ్లు అద్దెకు ఇవ్వడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో అరుగులపై కూర్చున్నా ఓర్చుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కులవివక్షపై తమ పరిశీలనకు వచ్చిన అంశాలను క్షేత్రస్థాయి అధికారులకు అందించామని వెల్లడించారు. మతం పేరుతోనూ దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆధునిక భావాలు, సమానత్వ విలువలను పెంపొందించేందుకు ప్రత్యేక పదవిని ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, వీటి నివారణ కేసులు విచారించి తగిన చర్యలు తీసుకునేందుకు ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్, కమిటీ సభ్యులను వెంటనే నియమించి జ్యుడీషియల్ హక్కులు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో దాడులు, అత్యాచారాలు జరిగిన ప్రతి ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు ప్రభుత్వం అండగా ఉందనే భరోసా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం

- అవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ

ప్రజాశక్తి-గుంటూరు

వక్ఫ్ చట్టసవరణ రాజ్యాంగ విరుద్ధమని, చట్ట సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. వక్ఫ్ చట్ట సవరణ వక్ఫ్ స్వయం ప్రతిపత్తిని హరించటమేనన్నారు. దీనికి వ్యతిరేకంగా కేరళ రాష్ట్రం మాదిరిగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోనూ తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పూర్తి మెజారిటీ లేకపోయినా తన మతోన్మాద అజెండా అమలు చేయడంలో ఏమాత్రమూ వెనుకాడడం లేదని, అందులో భాగంగానే మైనారిటీలు, దళితులు, మహిళలపై దాడులు తీవ్రమయ్యాయన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్-6తో పాటు మైనారిటీలకు అదనంగా ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని కోరారు. బడ్జెట్‌లో కేవలం రూ.4376 కోట్లు మాత్రమే కేటాయించడం విచారకరమని, తక్షణమే నిధులు పెంచుతూ సవరణ బడ్జెట్ ప్రతిపాదించి, ఆమోదించాలని కోరారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.భాష, నగర నాయకులు ఎస్.కె.సైదా, ఎండి సలీం, ఖాసిం షహీద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రజినిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాజీ మంత్రి విడదల రజిని, ఆమె అనుచరులు తనను వేధించారని టిడిపి చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు పిల్లి కోటేశ్వరరావు బుధవారం పల్నాడు జిల్లా ఎస్‌పి కె శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. 2019లో చోటు చేసుకున్న సంఘటనను ఆయన మీడియాకు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం దళితులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారన్నారు. టిడిపికి, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి అనుకూలంగా వ్యవహరిస్తున్నానన్న నెపంతో అప్పటి మంత్రి రజిని ఆదేశాల మేరకు అప్పటి సిఐ అరెస్ట్ చేసి విచక్షణా రహితంగా దాడి చేశారని, దాడిని సెల్‌ఫోన్ ద్వారా మంత్రికి చూపుతూ కొట్టారని తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి విడదల రజిని, ఆమె పిఎలు రామకృష్ణ, ఫణీంద్ర కుమార్, అప్పటి సిఐ సూర్యనారాయణలపై నరసరావుపేట ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సిఐ సూర్యనారాయణ మంత్రి అండదండలతో చట్ట విరుద్ధంగా వ్యవహరించారన్నారు. వైసిపి అధికారంలో తనను దారుణంగా వేధించారని, టిడిపి కోసం పనిచేస్తే చంపేస్తామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రెండు దశల్లో మెట్రో రైల్ ప్రాజెక్టు

- మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళిక (సిఎంపి) చేసినట్లు మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపామని, అనుమతి రాగానే ప్రాజెక్టుపై ముందుకు వెళ్తామని శాసనసభలో వెల్లడించారు. బుధవారం శాసనసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పిజివిఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, బిజెపి శాసనసభపక్ష నేత పెనుమత్స విష్ణుకుమార్‌రాజు మెట్రో రైల్ ఎప్పటిలోగా పూర్తవుతుందని అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విశాఖలో రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో రైల్ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామన్నారు. వందశాతం కేంద్ర ప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచినట్లు తెలిపారు. ప్రతిపాదనలకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రికి లేఖ ఇవ్వడంతోపాటు సిఎం చంద్రబాబు కూడా ప్రధానికి లేఖ రాశారని తెలిపారు. మొదటి దశలో 46.23 కిలోమీటర్లు, రెండో దశలో 30.67 కిలోమీటర్లు అమలు చేసేందుకు ఎపి మెట్రోరైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎమ్‌డి ప్రతిపాదనలు ఇచ్చారన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య ప్రాతిపదికన ప్రాజెక్టు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మొత్తం 40 శాతం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను సమకూర్చేందుకు 76.9 కిలోమీటర్లతో రూ.14,300 కోట్ల ఖర్చుతో నాలుగు కారిడార్లలో ఏర్పాటుకు డిపిఆర్ ఇచ్చారన్నారు.

2021 ఏప్రిల్‌లోనే డిపిఆర్ ఇచ్చినప్పటికీ వైసిపి ప్రభుత్వం 2023 డిసెంబరు 15 వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం మొదటి కారిడార్‌ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.4 కిలోమీటర్లు, రెండో కారిడార్‌లో గురుద్వార నుంచి పాత పోస్టాఫీసు వరకు 5.07 కిలోమీటర్లు, మూడో కారిడార్‌లో తాటిచెట్ల పాలెం నుంచి వాల్తేరు వరకు 6.75 కిలోమీటర్ల మేర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మొత్తంగా 46.23 కిలోమీటర్ల మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్టు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇక రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు 30.67 కిలోమీటర్లు 12 స్టేషన్లతో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్ వస్తున్న అంశాన్ని తమ సహచర ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్, ఎండాడ, హనుమంతువాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక, స్టీల్‌ప్లాంట్ జంక్షన్ల వద్ద టూ లెవల్ మెట్రో, ఫ్లై ఓవర్లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

టిటిడి పరిపాలన భవనం వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

టిటిడి హెల్త్ ఆఫీసర్‌పై చర్య తీసుకోవాలి

- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల నాలుగో వార్డులోని హెల్త్ విభాగంలో పనిచేస్తున్న సూపర్ వైజర్ బత్తయ్యపై దాడికి పాల్పడిన హెల్త్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం టిటిడి పరిపాలన భవనం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టి సుబ్రమణ్యం మాట్లాడుతూ డిప్యూటేషన్‌పై వచ్చిన హెల్త్ అధికారి తాను డాక్టర్నే కాదు, రౌడీని కూడా అంటూ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్‌ను కొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే అనేకమంది సూపర్‌వైజర్ల ఐడి కార్డులు ఆయన బలవంతంగా లాక్కొని డ్యూటీ నుండి తొలగించాడని తెలిపారు. ఇటువంటి అధికారుల వల్ల టిటిడి ప్రతిష్ట దెబ్బతింటుందని అన్నారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె వేణు గోపాల్ మాట్లాడుతూ కార్మికులను కొట్టే అధికారం ఎవరిచ్చారని, వెంటనే హెల్త్ అధికారిపై టిటిడి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ ఆఫీసర్ కొట్టిన దెబ్బలకు చెవి రంధ్రం పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.బుజ్జి, నరేంద్ర, జయంతి ,సుందరం, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దు, ప్రభాకర్, కేశవులు, హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిరంజీవి, బత్తయ్య, నాగరాజు, సురేంద్ర పాల్గొన్నారు.

శ్రీవాణి టికెట్ల కేటాయింపు సులభతరం

- గోకులం వద్ద నూతన కౌంటర్ ప్రారంభించిన అడిషనల్ ఇఒ

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో ఇచ్చే ఆఫ్‌లైన్ శ్రీవాణి దర్శన టికెట్ల కేటాయింపు ప్రక్రియను మరింత సులభతరం చేసినట్లు టిటిడి అడిషనల్ ఇఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. గోకులం సమావేశ మందిరం వెనుక వైపు శ్రీవాణి దర్శన టికెట్ల నూతన కౌంటర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో అడిషనల్ ఇఒ మాట్లాడుతూ.. గతంలో ఉన్న శ్రీవాణి కౌంటర్ క్యూలైన్లలో వర్షం పడినప్పుడు యాత్రికులు ఇబ్బంది పడడాన్ని గుర్తించి ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

శ్రీవాణి యాత్రికులు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా టికెట్లు పొందవచ్చని పేర్కొన్నారు. రోజుకు 900 టికెట్లను ఆఫ్‌లైన్ ద్వారా కేటాయిస్తున్నట్లు తెలిపారు. గతంలో టికెట్ కేటాయింపునకు మూడు నుండి నాలుగు నిమిషాలు పట్టేదని, ప్రస్తుతం ఒక నిమిషంలో టికెట్ కేటాయించేలా మార్పులు చేశామన్నారు. ఐదు కౌంటర్ల ద్వారా యాత్రికులు సులభతరంగా టికెట్లు కొనుగోలు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటి ఇఒ రాజేంద్ర, విజిఒ సురేంద్ర, ఎఇఒ కృష్ణయ్య పాల్గొన్నారు.

రామ్‌గోపాల్ వర్మ ఇంటికి పోలీసులు

- విచారణకు హాజరు కావాలని నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య ఆధ్వర్యంలోని పోలీసుల బృందం బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వర్మ ఇంటికి వెళ్లింది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌పై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని నమోదైన కేసులో విచారణకు హాజరు కావాలని నోటీసులు అందజేశారు. ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో.. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులతోపాటు.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వర్మ ఎక్స్‌లో పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు స్టేషన్‌లో కేసు నమోదైంది. మద్దిపాడు మండల టిడిపి కార్యదర్శి ఎం రామలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు తుళ్లూరులోనూ రామ్‌గోపాల్ వర్మపై కేసు నమోదైంది.

చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ ఫొటోలను రామ్‌గోపాల్ వర్మ గతంలో మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు పెట్టారని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు తుళ్లూరు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫారం-జి (3వ సారి)
పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో నయోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేటింగ్ ఎఎస్ఇపిసి కొరకు ఆసక్తి వ్యక్తీకరణ కోసం ఆహ్వానం
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఏ యొక్క సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెంబరుతోసహా	మెసర్స్ నయోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ CIN:U45200TG2010PTC068516
2.	రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా	ఇంటి నెం.6-3-1090/1/1, 3వఅంతస్తు,ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082, తెలంగాణ.
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	http://www.naolininfra.com/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మరియు దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరికరాలు సమకూర్చబడినవి
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	వర్తించదు- టెండర్లలో పాల్గొనడం ప్రాదిపతికన కార్పొరేట్ డేటార్ ప్రాజెక్టును చేపట్టును.
6.	చివరి ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	అందుబాటులోవున్న తాజా ఆడిట్‌చేసిన ఫైనాన్షియల్స్ ప్రకారంటర్నోవర్ ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు రూ.168.07 కోట్లు, ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వర్తించదు
7.	ఉద్యోగ్యులు/ కార్మికుల సంఖ్య	Nil
8.	రెండు సంవత్సరాల అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా తదుపరి వివరాలు, రుణదాతల జాబితా యుఆర్ఎల్ వద్ద లభించును.	ఆ.సం 2022-23 కొరకు తాజాఆడిట్‌చేసిన వివరాలు మరియు ఆ.సం.2023-24 కొరకు ప్రొవిజినల్ ఫైనాన్షియల్ అందుబాటులో ఉన్నవి దీనికోసం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను దిగువ ఇ-మెయిల్ వద్ద నుంచి పొందవచ్చును. cirp.naolin@gmail.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత యుఆర్ఎల్ వద్ద లభించును	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు ఇ-మెయిల్ పంపించుట ద్వారా పొందవచ్చును. cirp.naolin@gmail.com
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	29-11-2024
11.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజినల్ జాబితా జారీ తేది	09-12-2024
12.	ప్రొవిజినల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	14-12-2024
13.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	24-12-2024
14.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరాండం, ఎవల్యూయేషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది	29-12-2024
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	28-01-2025
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	cirp.naolin@gmail.com

మలిగి మధుసూధన రెడ్డి,
రిజల్యూషన్ ప్రొఫెషనల్,
నయోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్
Regn. No. IBBI/ IPA-001/IP-P00843/ 2017-2018/11427
AFA: AA1/11427/02/311225/107442,
31.12.2025 వరకు చెల్లుబాటు
ఎన్ఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్, క్రీమ్ స్టోన్ పక్కన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.
Email: cirp.naolin@gmail.com

తేది : 14-11-2024
ప్రదేశం: హైదరాబాద్

డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకటించాలి

- మంత్రి లోకేష్‌కు డివైఎఫ్ఐ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్‌సి నోటిఫికేషన్‌ను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డివైఎఫ్ఐ కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న బుధవారం ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఆరేళ్ల నుంచి డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఆవేదనతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి మొదటి సంతకం డిఎస్‌సిపై చేశారని గుర్తు చేశారు. డిసెంబర్‌లోపు ఈ ప్రక్రియ పూర్తిచేస్తామని తొలుత ప్రకటించారని, తరువాత నవంబర్ 6వ తేదీన నోటిఫికేషన్ ప్రకటిస్తామని చెప్పారని వివరించారు. ఇప్పుడు నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. దీనిపై నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. త్వరలో ఉభయ గోదావరి శాసనమండలి నియోజకవర్గ ఉపాధ్యాయ, పట్టభద్ర ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నిరుద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

నోటిఫికేషన్‌లో ఏ జిల్లాకూ అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. కోరుకున్న ప్రతి నిరుద్యోగికి ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు ఉద్యోగం వచ్చే వరకు శిక్షణ ఇవ్వాలని కోరారు. జిల్లాకు ఒక పేపర్ విధానం ప్రవేశ పెట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన క్రీడా పాలసీలో భాగంగా 3 శాతం స్పోర్ట్స్ కోటాను తక్షణమే అమల్లోకి తీసుకు రావాలని కోరారు. డిఎస్‌సిలో పిఇటి పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకుని డిఎస్‌సిపై ఒక స్పష్టత ఇచ్చి నోటిఫికేషన్ ప్రకటించాలని కోరారు.

సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టేవారిపై కేసులు పెడితే తప్పేముంది?

- పిల్ దాఖలు చేయడంపై హైకోర్టు అభ్యంతరం

ప్రజాశక్తి-అమరావతి

సోషల్ మీడియాలో అసభ్య, అనుచిత, అభ్యంతరకర పోస్టులు పెట్టేవారిపై కేసులు నమోదు చేస్తే తప్పెలా అవుతుందని పిటిషనర్లను హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు జడ్జిలపైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని గుర్తు చేసింది. ఇలాంటి వాళ్లను అదుపులో పెట్టేందుకు పోలీసులు కేసులు నమోదు చేస్తే తప్పులేదని వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యవహారాలపై ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేయడం సబుబుకాదని, పిటిషన్ వేసుకోవాలని పిటిషనర్‌కు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది.

సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టిన వాళ్లపై పోలీసులు అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్నారంటూ పోలా విజయ్ బాబు దాఖలు చేసిన పిల్‌ను బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. సీనియర్ అడ్వకేట్ ఎస్ శ్రీరామ్ వాదిస్తూ, సోషల్ మీడియాలో ఉత్సాహంగా పనిచేసే వాళ్లపై పోలీసులు తమ ఇష్టానుసారంగా కేసులు నమోదు చేయడం సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకమన్నారు. ఇప్పటికే బాధితులు పోలీసుల అక్రమ నిర్బంధాలపై హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలు చేశారన్నారు. వాదనల తర్వాత హైకోర్టు.. సోషల్ మీడియా ఉన్నది ఇష్టమొచ్చినట్లుగా చేయడానికి కాదని, ఇష్టారీతిన పోస్టులు పెట్టేవారిని చట్టం ముందు నిలబెడితే తప్పులేదని వ్యాఖ్యానించింది. ఈ విషయంపై తాము తర్వాత తగిన ఉత్తర్వులను జారీ చేస్తామని ప్రకటించింది.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. 2023 జులై నాటికి నియమించాల్సిన 12వ వేతన సంఘాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని, ఈ ప్రభుత్వం వెంటనే వేతన సంఘాన్ని నియమించాలని కోరారు. సోమవారం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్ల డిఎ, పిఆర్‌సి ఎరియర్స్ బకాయిలు రూ.22 వేలకోట్లలో కొంత భాగం అయినా ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. జిఒ నెంబర్ 114 ప్రకారం... 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయడానికి అర్హులుగా గుర్తించారని అన్నారు. ఇప్పటికి మూడు వేల మందిని మాత్రమే పర్మినెంట్ చేశారని, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసే ప్రక్రియ కొనసాగించాలన్నారు. 2003లో ఉపాధ్యాయులు, ఉద్యోగులుగా ఎంపికైన వారికి పాత పింఛను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, పల్నాడు జిల్లా దాచేపల్లి, పిడుగురాళ్లలో అతిసార వ్యాధి ప్రబలి 10 మందికిపైగా చనిపోయారని, మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని కోరారు. పంటల బీమా పథకంలో లోపాలు సవరించి రైతు సంఘాలతో చర్చించి పంటలకు సమగ్రంగా బీమా పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీమా ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో...

తండ్రీకొడుకులకు జైలు శిక్ష, జరిమానా

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం)

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన తండ్రీకొడుకులకు ఐదేళ్ల జైలు శిక్షతోపాటు, ఆరు లక్షల రూపాయల జరిమానాను ఎర్రచందనం కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి విధించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు ప్రకటించారు. వారి వివరాల మేరకు..తిరుపతి డివిజన్ కరకంబాడి బీటు కృష్ణాపురం సెక్షన్‌లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన అన్నమయ్య జిల్లా, పెనగలూరు మండలం, సిరివరం గ్రామానికి చెందిన తోట చిన్న చెంగయ్య, ఆయన కుమారుడు తోట చెంగయ్యలపై 2019లో కేసు నమోదైంది. విచారణలో ముద్దాయిలను దోషులుగా గుర్తించిన ఆర్ఎస్ఎస్ ఎడిజె న్యాయస్థానం తండ్రీకొడుకులకు శిక్షను విధించింది. ముద్దాయిలను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	75258735	బి అనిల్‌కుమార్ నాయక్	20-05-24	530100	0214-తిరుపతి	25-11-2024 3.30 PM
2	74496091	కె దామోదరన్	31-08-23	95000	0214-తిరుపతి	25-11-2024 3.30 PM
3	75223868	దేవిరెడ్డి ధన లక్ష్మి	08-05-24	171000	0568-వన్ టౌన్-విజయవాడ	22-11-2024 3.30 PM
4	74487289	పలుకూరు రవి శంకర్	28-08-23	335000	0704-కడప	21-11-2024 3.30 PM
5	75286458	కాటినేని దివ్య	27-05-24	107900	0704-కడప	21-11-2024 3.30 PM
6	74357981	ఉయ్యాల నాగ మల్లారెడ్డి	11-07-23	40000	0704-కడప	21-11-2024 3.30 PM
7	75157656	నెట్టం మహేశ్వర్ నాయుడు	15-04-24	400800	0705-అనంతపూర్	22-11-2024 3.30 PM
8	75380346	తోట రవీంద్ర రెడ్డి	26-06-24	229700	0705-అనంతపూర్	22-11-2024 3.30 PM
9	74434057	సొల్లపురం పల్లవి	05-08-23	106000	0705-అనంతపూర్	22-11-2024 3.30 PM
10	74428054	అంకె అశోక్ కుమార్	03-08-23	26000	0705-అనంతపూర్	22-11-2024 3.30 PM
11	75263246	గరిమెళ్ళ కొండలరావు	20-05-24	60100	0741-తణుకు	21-11-2024 3.30 PM
12	74491693	ఎ శేషగిరిరెడ్డి	29-08-23	205000	0993-హిందూపూర్	21-11-2024 3.30 PM
13	74431463	నాగేంద్ర NA	04-08-23	30000	0993-హిందూపూర్	21-11-2024 3.30 PM
14	75399900	సయ్యద్ ఫరూక్	03-07-24	167000	0995-నంద్యాల్	21-11-2024 3.30 PM
15	74446786	యెద్దుల మల్లికార్జునుడు	10-08-23	130000	1013 - ప్రొద్దుటూరు	25-11-2024 3.30 PM
16	74458768	చంద్రరావు జెర్రిపోతుల	16-08-23	25000	1032-అనకాపల్లి	22-11-2024 3.30 PM
17	74414604	ఒమ్మి మణికంఠేశ్వర రావు	31-07-23	18600	1032-అనకాపల్లి	22-11-2024 3.30 PM
18	75283721	లక్కోజు లీలా కళావతి	24-05-24	44700	1033-చిన్నమిరం	21-11-2024 3.30 PM
19	74442075	మన్నె రామకృష్ణ	08-08-23	28000	1033-చిన్నమిరం	21-11-2024 3.30 PM
20	74171112	గాజుల గోపి	06-05-23	94100	1034-నరసరావుపేట	22-11-2024 3.30 PM
21	74451686	వడ్లమూడి వెంకటలక్ష్మి నారాయణ	11-08-23	25000	1034-నరసరావుపేట	22-11-2024 3.30 PM
22	74103112	భోగతి సాయి ప్రత్యూష	06-04-23	205000	1622-తాడిపత్రి	25-11-2024 3.30 PM
23	75252301	దేవరపల్లి వెంకటేశ్వర్లు	17-05-24	799400	1624-పిడుగురాళ్ల	21-11-2024 3.30 PM
24	75253815	దేవరపల్లి వెంకటేశ్వర్లు	18-05-24	50300	1624-పిడుగురాళ్ల	21-11-2024 3.30 PM
25	74489794	నస్రీన్ ముంతాజ్ బేగం	29-08-23	76000	1632-మచిలీపట్నం	22-11-2024 3.30 PM
26	74447171	కె సోమశేఖర్	10-08-23	61000	1933-ఆదోని	22-11-2024 3.30 PM
27	74453820	జిగ్గిగారి మహబూబ్ బాషా	11-08-23	393300	1938-ఆళ్ళగడ్డ	22-11-2024 3.30 PM
28	74069593	పూల చంద్బాషా	20-03-23	190000	1938-ఆళ్ళగడ్డ	22-11-2024 3.30 PM
29	74442765	తుంగా రామకృష్ణ రెడ్డి	09-08-23	108000	1938-ఆళ్ళగడ్డ	22-11-2024 3.30 PM
30	75316106	BR రెబెకా	07-06-24	1034500	2025-రాయదుర్గం	25-11-2024 3.30 PM
31	75265693	పాటిల్ శ్రీనివాసులు	21-05-24	154200	2025-రాయదుర్గం	25-11-2024 3.30 PM
32	75182553	నడిమిండ్ల వెంకటేష్	23-04-24	154000	2025-రాయదుర్గం	25-11-2024 3.30 PM
33	74103472	మైల్లే సంధ్య	06-04-23	60600	2025-రాయదుర్గం	25-11-2024 3.30 PM
34	74457804	కురుబా రాజశేఖర్	16-08-23	30800	2025-రాయదుర్గం	25-11-2024 3.30 PM
35	74154122	సిద్దం చిన్నా	29-04-23	30500	2275-బద్వేల్	25-11-2024 3.30 PM
36	74450005	రాజు సారిపల్లి	10-08-23	25000	2284-రాజన్	21-11-2024 3.30 PM
37	74404344	పెదపూడి మాధవి	26-07-23	35000	2335-రేపల్లె	25-11-2024 3.30 PM
38	73697041	రమేష్ రెడ్డిరవి	07-09-22	2055000	2381-మార్కాపూర్	25-11-2024 3.30 PM
39	74428887	నంబూరి పూర్ణచంద్ర వర్మ	04-08-23	31500	2383-పాలకొల్లు	22-11-2024 3.30 PM
40	74460117	మనం సోమేశ్వర్రావు	17-08-23	79500	2389-తుని	25-11-2024 3.30 PM
41	75285881	ఆమంచి లక్ష్మీస్రవంత్	27-05-24	233600	2392-చీరాల	25-11-2024 3.30 PM
42	74486418	మాలా రాఖేష్ కుమార్	28-08-23	91000	2438-యెమ్మిగనూరు	25-11-2024 3.30 PM
43	73671214	కారుమంచి మస్తాన్వలి	23-08-22	36000	2438-యెమ్మిగనూరు	25-11-2024 3.30 PM
44	75214012	ముదావత్ హనుమాన్ నాయక్	06-05-24	202000	2478-వినుకొండ	26-11-2024 3.30 PM
45	75063487	జగన్నాదం నాగ సాయి రవీంద్ర	04-03-24	100700	2548-నూజివీడు	22-11-2024 3.30 PM
46	74495498	బి చంద్ర శేఖర్	31-08-23	36000	2703-K T రోడ్డు-తిరుపతి	25-11-2024 3.30 PM
47	75237118	చీపురు సతీష్ కుమార్	15-05-24	115000	2948-నర్సీపట్నం	25-11-2024 3.30 PM
48	75307162	చీపురు నాగేశ్వరి	01-06-24	110000	2948-నర్సీపట్నం	25-11-2024 3.30 PM
49	74438815	అబ్దుల్ సుబుర్	08-08-23	108000	2971-వుయ్యూరు	22-11-2024 3.30 PM
50	75346636	V మణి శంకర్	14-06-24	116900	2974-కొవ్వూరు	22-11-2024 3.30 PM
51	75330838	కనుకు ప్రదీప్ కుమార్	10-06-24	61000	3034-జంగారెడ్డిగూడెం	22-11-2024 3.30 PM
52	74467846	ఉప్పలపల్లి రామ్ రెడ్డి	19-08-23	41000	3119-కందుకూరు	26-11-2024 3.30 PM
53	74471574	కొర్రపాడు నవీన్ కుమార్	21-08-23	85000	3244-పులివెందుల	25-11-2024 3.30 PM
54	74056545	ఎస్ విజయ భాస్కర్	15-03-23	26700	3347-పలమనేరు	26-11-2024 3.30 PM
55	74466549	ముత్తా కుమార్	18-08-23	90000	4159-సి క్యాంప్ సెంటర్, కర్నూలు	21-11-2024 3.30 PM
56	73643753	రామ సత్యం కొట్టాలి	04-08-22	57200	4188-మధురవాడ-విశాఖపట్నం	22-11-2024 3.30 PM
57	74021683	తరిమల భాగ్యలక్ష్మి	27-02-23	260000	4246-రామ్ నగర్ అనంతపురం	22-11-2024 3.30 PM
58	73221300	శివాజీ సిహెచ్	09-09-21	120000	4300-ఆత్మకూర్	21-11-2024 3.30 PM
59	74442252	కరిపోతు కృష్ణ	08-08-23	28000	4518-కామవరపుకోట	25-11-2024 3.30 PM
60	74494189	మండిగ మణికంత	30-08-23	15800	4890-కొమరిపాలెం	25-11-2024 3.30 PM
61	74744573	షేక్ సజ్నా	11-12-23	548000	5171-కావలి 2	25-11-2024 3.30 PM
62	459598496	జూతురు సలీమ్ అక్తర్	30-08-23	450000	5451-గుంతకల్	26-11-2024 3.30 PM
63	75409415	ఏరూరు రెడ్డి ప్రశాంత్‌గౌడ్	06-07-24	111000	5451-గుంతకల్	26-11-2024 3.30 PM
64	75362813	బోయ సులోచన	20-06-24	93000	5451-గుంతకల్	26-11-2024 3.30 PM
65	74478261	దొంతల మోహన్	23-08-23	25000	5869-అన్నమయ సర్కిల్-నెల్లూరు	22-11-2024 3.30 PM
66	74469023	హరిజన లక్ష్మన్న	19-08-23	60000	6173-ఆస్పరి	25-11-2024 3.30 PM
67	75462451	D MD సబీహా	26-07-24	510000	6292-గూటీ	26-11-2024 3.30 PM
68	74483563	సికిందర్ బాషా బాపర్	25-08-23	150000	6292-గూటీ	26-11-2024 3.30 PM
69	74459109	చవ్వా శివారెడ్డి	16-08-23	80500	6507-జమ్మలమడుగు	26-11-2024 3.30 PM
70	74467833	కేన్ వెంకటనాయుడు	21-08-23	75000	6514 - ప్రొద్దుటూరు 2	25-11-2024 3.30 PM
71	75407067	సకలభక్తుల శ్రీనివాసరావు	05-07-24	208000	6728-నరసన్నపేట	25-11-2024 3.30 PM
72	75406134	పట్నాయకుని సాయి గణేష్	05-07-24	91000	7051-చీపురుపల్లి	26-11-2024 3.30 PM
73	75400211	ముఖితి సాగర్	03-07-24	132000	7351-చిల్డ్రన్స్ పార్క్-నెల్లూరు	22-11-2024 3.30 PM
74	74560960	ఉప్పాటి రాముడు	26-09-23	95000	7559-సర్పవరం జంక్షన్	25-11-2024 3.30 PM
75	75217403	మేడిశెట్టి త్రినాధ్‌చంద్ర శేఖర్	06-05-24	87000	8068-వేమగిరి జంక్షన్	26-11-2024 3.30 PM
76	75194779	మేడిశెట్టి త్రినాధ్‌చంద్ర శేఖర్	29-04-24	50700	8068-వేమగిరి జంక్షన్	26-11-2024 3.30 PM
77	74445969	వర లక్ష్మి తోకల	09-08-23	41000	8149-కైకలూరు	26-11-2024 3.30 PM
78	74465231	రాచూరి కృష్ణ	18-08-23	40000	8219-మోరంపూడి జెఎన్ రాజమండ్రి	26-11-2024 3.30 PM
79	73592917	జి సతీష్ కుమార్	30-06-22	110000	8282-చిత్తూరు టౌన్	25-11-2024 3.30 PM
80	75178101	ఏకభక్తుల శివసాయి	20-04-24	202600	8689-శ్రీశైలం	25-11-2024 3.30 PM
81	74471289	తాళ్లూరి వెంకట్	21-08-23	94500	9146-చింతలపూడి	25-11-2024 3.30 PM
82	74434908	రేలంగి మురళి	05-08-23	50000	9158-వన్ టౌన్ ఏలూరు	25-11-2024 3.30 PM
83	74462583	తాటి తిరుపతమ్మ	17-08-23	25000	9181-నందిగామ	21-11-2024 3.30 PM
84	75342523	గొర్లె లలిత శేఖర్	12-06-24	775000	9292-అచ్యుతాపురం	26-11-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

దురాలోచన!

కష్టజీవులు తమ శ్రమతో దేశ సంపదను పెంచుతారు. నిబంధనలు పాటించని యాజమాన్యపు చర్యల కారణంగా ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని తెలిసినా లెక్కచేయక పనిచేసే తెగువ కార్మికుల సొంతం! అటువంటి కార్మికులు తమ వేతనం కోసమో, భద్రత కోసమో మరో మార్గం లేక ఆందోళనలకు దిగితే, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా అణచివేయడం కోసం ప్రత్యేక పోలీసు దళాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంత దుర్మార్గం! అనకాపల్లి జిల్లా పోలీసు అధికారులు దీనికోసమే స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ (స్వాట్) టీమ్‌ను ఏర్పాటు చేశారు. మామూలు పోలీసులకు సాధ్యం కాని, హై రిస్క్ టాస్క్‌ల కోసం ఇటువంటి బృందాలను ఏర్పాటు చేస్తుంటారు. పేరులోనే ఉన్నట్టు ఆ బృందానికి ప్రత్యేక ఆయుధాలను, ప్రత్యేక ఎత్తుగడలను రూపొందించే నైపుణ్యాన్ని అందచేశారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా విడుదల చేసిన పత్రికా ప్రకటనతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పారిశ్రామిక ప్రాంతాల్లో ఆందోళనకారులను, నిరసనకారులను అదుపు చేసేందుకు, గుంపులను చెదరగొట్టేందుకు ఈ స్వాట్ బృందం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ విషయం చర్చనీయాంశం కావడంతో కొద్ది సేపటిలోనే మాట మార్చి పారిశ్రామిక ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటే ఈ బృందం సేవలు వినియోగించుకుంటామంటూ మరో ప్రకటనను పంపారు. అదే నిజమైతే లాంగ్ రేంజ్, షార్ట్ రేంజ్ షెల్స్, స్మోక్ షెల్స్, గ్యాస్ గన్ ఫైర్ చేయడం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం ఎందుకో అధికారులు చెప్పలేదు. విరుచుకుపడే మంటలను ఈ ఆయుధాలతో ఆర్పలేరు కదా! ఆ పని చేయాలంటే వేరే శిక్షణ కావాలి. అది స్వాట్ సభ్యులకు ఇవ్వలేదు. అంటే ఈ బృందాన్ని ఎందుకు ఏర్పాటు చేశారో, లక్ష్యం ఏమిటో స్పష్టంగానే అర్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి పదేపదే చెబుతున్న సమయంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం, అది కూడా పారిశ్రామిక ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్న అనకాపల్లి జిల్లాలో జరగడం గమనార్హం.

డైరక్టరేట్ ఆఫ్ జనరల్ ఫ్యాక్టరీ అడ్వైజ్ అండ్ లేబర్ ఇన్‌స్టిట్యూట్స్ (డిజిఎఫ్‌ఎఎస్‌ఎల్‌ఐ) 2017 నుండి 2020 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా చోటుచేసుకున్న పారిశ్రామిక ప్రమాదాల వివరాలను సమాచార హక్కులో భాగంగా వెల్లడించింది. దీని ప్రకారం ప్రతిరోజు దేశ వ్యాప్తంగా సగటున ముగ్గురు కార్మికులు రిజిస్టర్డ్ పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. 11 మంది తీవ్ర గాయాల పాలవుతున్నారు. సంవత్సరానికి 1,109 మంది మరణిస్తుండగా, 4 వేల మంది తీవ్ర గాయాల పాలవుతున్నారు. ఇలా గాయాల పాలైన వారిలో చేతులు, కాళ్లు కోల్పోయి శాశ్వతంగా వికలాంగుల జాబితాలో చేరుతున్న వారు 80 శాతంపైగా ఉన్నారని మరో అధ్యయనం తేల్చింది. ఇవి అధికారిక లెక్కలే! వాస్తవంగా ఇంతకు రెండు, మూడు రెట్లు ఎక్కువ మంది బాధితులు ఉంటారని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. డిజిఎఫ్‌ఎఎస్‌ఎల్‌ఐ ఇచ్చిన సమాచారం ప్రకారం 2018 నుండి 2020 వరకు దేశ వ్యాప్తంగా పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల కారణంగా 3,331 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, ఈ సంఘటనలకు సంబంధించి ఇప్పటి వరకు శిక్ష పడింది కేవలం 14 మందికి మాత్రమే!

పని ప్రదేశాల్లోనే కార్మికుల ప్రాణాలను బలిగొంటున్న రాష్ట్రాల్లో మొదటి స్థానంలో గుజరాత్ ఉండగా, ఐదవ స్థానంలో మన రాష్ట్రం ఉంది. మన రాష్ట్రంలో అనకాపల్లి జిల్లాలోనే అత్యధికంగా పారిశ్రామిక ప్రమాదాలు జరుగుతున్నాయి. 2021 నుండి 2023 జూన్ వరకు ఈ జిల్లాలో జరిగిన ప్రమాదాల్లో 28 మంది మరణించారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఎటువైపు ఉండాలి? ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించడానికా? వారు భద్రత కోరితేనో లేక మరణించిన వారి, క్షతగాత్రుల కుటుంబాలను పరిహారమివ్వమని కోరుతూ ఆందోళన చేస్తే నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికా? ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నీరుగార్చి కోడ్‌లను తీసుకువచ్చింది. చట్టాలను అమలు చేయాల్సిన కార్మికశాఖ ఆ పనిలో లేదు. అధికారులు ఫ్యాక్టరీలను తనిఖీ చేయరాదన్న సర్కారు ఉత్తర్వులతో వారు ఆ పని మరచిపోయి ఎన్నో ఏళ్లు అయ్యింది! ఇప్పుడు ప్రాణాలు పోతున్నా ఆందోళనలు చేయకూడదు, నిరసన తెలపకూడదు అంటే ఎలా? కేవలం పరిశ్రమలు ఏర్పాటు చేసినంత మాత్రాన అభివృద్ధి జరగదు. ఆ పరిశ్రమను నడిపించే కార్మికుల సంక్షేమం, వారి జీవన ప్రమాణాలను పెంచడం ఎంతో ముఖ్యం. ప్రభుత్వం ఈ విషయాలను కూడా పట్టించుకోవాలి. అమానుష దురాలోచనలు మానాలి.

మహనీయుల మాట

సోషలిజానికి సార్వజనీన మార్గాలు, సార్వజనీన నమూనాలు అంటూ ఏమీ లేవు. ఆయా దేశాల గడ్డలపై గల నిర్దిష్ట పరిస్థితుల్లో, నిర్దిష్ట కాలమానాల్లో సోషలిజం పెరగాలి.

శ్యామ్ వెబ్,
అమెరికా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు.

సందర్భం

మతోన్మాద శక్తుల కుట్రలను ఓడించిన నెహ్రూ

ఎం.వి.ఎస్. శర్మ



> **మతోన్మాదానికి, మత విశ్వాసాలకు సంబంధం లేదని, మత విశ్వాసాలు ప్రాచీనమైనవైతే, మతోన్మాదం ఆధునిక రాజకీయ పెడధోరణి అని నెహ్రూ స్పష్టం చేశారు. జాతీయోద్యమాన్ని దెబ్బ తీయడానికి సామ్రాజ్యవాద శక్తులు మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తాయని, ఆ మద్దతు అందనినాడు మతోన్మాద శక్తులు పేకమేడల్లా కూలిపోతాయని చెప్పారు. నేడు కూడా మతోన్మాద శక్తులు ప్రపంచంలో వివిధ దేశాల్లో బలంగా ముందుకు రావడం వెనుక కార్పొరేట్ శక్తుల ప్రోద్బలం ఉందన్నది స్పష్టంగానే మనందరికీ కనిపిస్తోంది.**

మన జాతి పిత గాంధీజీ హత్యకు పన్నిన కుట్ర వెనుక ఆర్‌ఎస్‌ఎస్ హస్తం ఉన్న సంగతి అందరికీ తెలిసినదే. ఐనప్పటికీ అదే ఆర్‌ఎస్‌ఎస్ నేతలు గాంధీజీ పట్ల ఎంతో భక్తి నటిస్తారు. ఈ నాటకం గురించి కూడా అందరికీ తెలుసు. గాంధీతో బాటు సర్దార్ పటేల్, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ తదితర జాతీయోద్యమ నాయకుల పట్ల కూడా హిందూత్వ శక్తులు చాలా గౌరవాన్ని నటిస్తూంటారు. కాని ఒక్క జవహర్‌లాల్ నెహ్రూ విషయంలో మాత్రం విపరీతమైన ద్వేషాన్ని వెళ్ళగక్కుతూ వుంటారు. చరిత్రలో నెహ్రూకు సంబంధించిన జ్ఞాపకాలు కూడా ఏవీ మిగలకూడదన్నట్టుగా వ్యవహరిస్తూంటారు. పురాతన కాలంలో చార్వాకుల పట్ల ఆనాటి పాలక వర్గాలు ప్రదర్శించిన అంతులేని విద్వేషం వంటిదే ఇది కూడా.

ఇంత విద్వేషాన్ని కలిగి వుండడానికి కారణం ఏమిటి? తామే సిసలైన దేశభక్తులమని రొమ్ములు బాదుకుంటూ చెప్పుకునే హిందూత్వ వాదులకు మూడు దశాబ్దాలపాటు బ్రిటిష్ పాలకులతో పోరాడిన నెహ్రూ పట్ల-అందులో తొమ్మిది సంవత్సరాలపాటు బ్రిటిష్ జైళ్ళలో మగ్గిన నెహ్రూ పట్ల ఈ ద్వేషం ఎందుకు? ఇది తెలియాలంటే స్వతంత్రం వచ్చిన తొలినాళ్ళలో హిందూ, ముస్లిం మతోన్మాదులు ఆ స్వతంత్రాన్ని వమ్ము చేయడానికి పన్నిన కుట్రలేమిటో తెలియాలి. ఆ కుట్రలను వమ్ము చేసి జాతీయోద్యమ స్ఫూర్తికి అనుగుణంగా లౌకిక తత్వాన్ని స్థిరపరచిన నెహ్రూ పాత్ర ఏమిటో తెలియాలి.

భారత దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వనున్నట్టు అప్పటి బ్రిటిష్ ప్రధాని అట్లీ 1946 ఆగస్టులో ప్రకటించారు. అప్పటి నుంచీ 1952 వరకూ ఆరేళ్ళపాటు హిందూ, ముస్లిం మతోన్మాద శక్తులు, సంస్థలు చేయని దురాగతం అంటూ లేదు.

1946 సెప్టెంబర్‌లో నెహ్రూ ప్రధానిగా ఒక మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది. ఒక నెల తిరక్కుండానే బెంగాల్ ప్రాంతంలోని నవాఖలిలో భారీ ఎత్తున హింసాకాండ చెలరేగింది. ప్రత్యేక పాకిస్తాన్ కావాలన్న డిమాండ్‌తో ముస్లింలీగ్ ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపునిచ్చింది (ఈ పిలుపును ఆర్‌ఎస్‌ఎస్ ఏనాడూ వ్యతిరేకించలేదు. పైగా హిందువులకు వేరే రాజ్యం కావాలంటూ అదే ద్విజాతి సిద్ధాంతాన్ని బలపరిచింది. మతాలు వేరైనా మతోన్మాదులు మాత్రం ఒకరినొకరు బలపరుచుకుంటూ వుంటారన్నదానికి ఇదే ఉదాహరణ). ముస్లిం లీగ్ నాయకత్వంలో నడుస్తున్న బెంగాల్ ప్రొవిన్షియల్ ప్రభుత్వం ఈ అల్లర్లను అణచివేయడానికి ఏ విధమైన శ్రద్ధా కనబరచలేదు. నవాఖలిలో హిందువుల మీద జరిగిన హింసాకాండకు ప్రతీకారంగా అన్నట్టు పొరుగునే ఉన్న బీహార్‌లో పెద్ద ఎత్తున ముస్లింల మీద దాడులు జరిగాయి. ఈ దాడుల వెనుక ఆర్‌ఎస్‌ఎస్ దే ప్రధాన పాత్ర అని వేరే చెప్పనక్కరలేదు.

మహాత్ముడు 1946 నవంబర్ 6న స్వయంగా నవాఖలి పర్యటించారు. అప్పటి నుంచీ మత ఘర్షణలు చెలరేగుతున్న ప్రాంతాలన్నింటా నాలుగు మాసాల పాటు, 1947 మార్చి 4 వరకూ పర్యటిస్తూనే వున్నారు. కాలినడకన కల్లోలిత ప్రాంత గ్రామాలలో తిరిగారు. నెహ్రూ కూడా నవంబర్ 1946లో బీహార్ అంతా పర్యటించారు. నెహ్రూతోబాటు సర్దార్ పటేల్, రాజేంద్రప్రసాద్, మౌలానా ఆజాద్, ఆచార్య కృపలానీ, జయప్రకాశ్ నారాయణ వంటి ఇతర జాతీయ నేతలందరూ మతోన్మాద ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకోవడానికి రంగంలోకి ప్రత్యక్షంగా దిగారు. దానితోబాటు నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వ నేతగా అధికార యంత్రాంగాన్ని పూర్తిగా రంగంలోకి దించి పరిస్థితిని అదుపు చేయడానికి సర్వశక్తులనూ ఒడ్డారు. "హిందూ-ముస్లిం ఘర్షణలు జరిగే ప్రదేశంలో నేను ప్రత్యక్షంగా అడ్డుగా నిలబడతాను. హిందూ, ముస్లిం సోదరులు ఒకరినొకరు చంపుకునే ముందు వాళ్ళు నా శవం మీదుగా నడిచిపోవలసిందే" అని నెహ్రూ ప్రకటించారు.

బ్రిటిష్ ప్రభుత్వం మతోన్మాద శక్తులకు ఆజ్యం పోయడానికే అన్నట్టు దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చడానికే నిర్ణయించింది. దాని పర్యవసానంగా ఇటు బెంగాల్ నుంచి, అటు పశ్చిమ పంజాబ్ నుంచి శరణార్థులు లక్షలాదిగా భారత దేశంలోకి తల దాచుకోడానికి రాసాగారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగింది. 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నెహ్రూ "దేశంలో శాంతి, సామరస్యాలను నెలకొల్పడం ఈ ప్రభుత్వపు మొదటి బాధ్యత. అందుకోసం మతోన్మాద శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తాం....దేశం ఏదో ఒక మతం పాలనలో నడవాలనుకోవడం చాలా తప్పు. మన మువ్వన్నెల జెండాకు తలొంచి గౌరవించే వారందరూ, వారే మత విశ్వాసాలను కలిగివున్నప్పటికీ, ఏ కులానికి చెందిన వారైనప్పటికీ, సమాన హక్కులను కలిగి వుంటారు" అని ప్రకటించారు. ఆ వెంటనే నెహ్రూ ఘర్షణలు జరిగిన ప్రాంతాలన్నింటినీ ప్రత్యక్షంగా సందర్శించారు (నేటికీ మణిపూర్‌ను సందర్శించడానికి సాహసించని మోడీ స్థాయి ఏపాటిదో చూడండి).

> **ప్రభుత్వ కార్యకలాపాలలో, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు వంటి సందర్భాలలో మతపరమైన తంతులు ఏవీ ఉండరాదని నెహ్రూ ప్రకటించారు. తాను ఆచరణలో పాటించారు. వ్యక్తిగత మత విశ్వాసాలను రాజకీయాలలోకి రానివ్వలేదు. ఆ తర్వాత కాలంలో మత విశ్వాసాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలనే దుర్గ కాంగ్రెస్ పార్టీతో సహా బూర్జువా పార్టీలన్నింటిలోనూ క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ అవకాశవాదమే మతోన్మాద శక్తులకు ఊతం ఇస్తోంది.**

కొద్ది కాలంలోనే మత ఘర్షణలు నిలిచిపోయి పరిస్థితి అదుపులోకి వచ్చింది. గాడ్సే ఇంతలోనే మహాత్ముడిని పొట్టన పెట్టుకున్నాడు. "గాంధీజీ హత్య వెనుక ఉన్నది ఒకరిద్దరు వ్యక్తులు మాత్రమే కాదు. ఒక పెద్ద సంస్థ ఉంది" అని నెహ్రూ ప్రకటించారు. 1948 ఫిబ్రవరి 5న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో దేశంలో వివిధ ప్రాంతాల్లో అనేకమంది ప్రముఖులను హత్యలు చేసి అల్లకల్లోలాన్ని సృష్టించి దేశాన్ని అస్థిరతపాలు చేసి అధికారాన్ని చేజిక్కించుకోవాలనే కుట్ర సాగుతోందంటూ నెహ్రూ హెచ్చరించారు.

ఉప ప్రధాని, హోం శాఖామాత్యులు అయిన సర్దార్ పటేల్ ఈ కుట్రను ఛేదించడంలో నెహ్రూకు పూర్తి అండదండలిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ ను నిషేధించారు. 25000 మంది ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను జైళ్ళలో పెట్టారు. 1949లో తమకు, రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదంటూ ఆర్‌ఎస్‌ఎస్ రాతపూర్వకంగా ఇచ్చిన వివరణ తర్వాత ఆర్‌ఎస్‌ఎస్ మీద నిషేధాన్ని ఎత్తివేశారు (తమ ఆర్‌ఎస్‌ఎస్ మూలాలను మోడీతో సహా అనేకులు బహిరంగంగా ప్రకటించుకోవడం బట్టి ఆనాటి వివరణ ఎంత బూటకమో తేటతెల్లమౌతోంది).

ఆ తర్వాత 1951-52 కాలంలో మొదటి సాధారణ ఎన్నికల పూర్వ రంగంలో నెహ్రూ పోషించిన పాత్ర చాలా కీలకమైనది. "ముస్లిం పాకిస్తాన్"కు ప్రతిగా "హిందూ రాష్ట్ర" నినాదాన్ని మతోన్మాదులు ఈ ఎన్నికలలో ముందుకు తెచ్చారు. దానిని సవాలుగా తీసుకున్న నెహ్రూ జాతీయోద్యమ స్ఫూర్తికి అనుగుణంగా భారతదేశం లౌకిక రాజ్యంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజలు హిందూ రాష్ట్రను కోరుతున్నారా లేక లౌకిక భారతాన్ని కోరుతున్నారా తేల్చి చెప్పాలని ఆ ఎన్నికలను దాదాపు ఒక రిఫరెండం మాదిరిగా మార్చారు.

ఆ ఎన్నికలలో దాదాపు 40,000 కిలోమీటర్ల మేరకు నెహ్రూ ప్రయాణించారు. సభల్లో నెహ్రూ సుమారు 3 కోట్ల 50 లక్షల మందిని ఉద్దేశించి ప్రత్యక్షంగా ప్రసంగించారు. అప్పటి జనాభాలో అది దాదాపు పదో వంతు. హిందూ రాష్ట్ర నినాదాన్ని సమర్ధించిన జనసంఘం, హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్ కూటమి మొత్తానికి ఆ ఎన్నికల్లో కేవలం పదే పది సీట్లు దక్కాయి. అప్పటి లోక్‌సభ బలం 489. మతోన్మాద కూటమికి కేవలం 6 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి.

ఎన్నికల్లో ప్రజలను నెహ్రూ కోరిన తీర్పు చాలా ప్రధానమైనది. దేశ రాజ్యాంగ స్ఫూర్తిని, మౌలిక సూత్రాలను కాపాడుకోవడమా లేక విద్వేష రాజకీయాలకు దేశాన్ని బలి చేయడమా అన్న ప్రశ్నకు ప్రజలు స్పష్టంగా ఇచ్చిన తీర్పు లౌకిక భారత దేశానికి బలమైన పునాది వేసింది.

మతోన్మాదానికి, మత విశ్వాసాలకు సంబంధం లేదని, మత విశ్వాసాలు ప్రాచీనమైనవైతే, మతోన్మాదం ఆధునిక రాజకీయ పెడధోరణి అని నెహ్రూ స్పష్టం చేశారు. జాతీయోద్యమాన్ని దెబ్బ తీయడానికి సామ్రాజ్యవాద శక్తులు మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తాయని, ఆ మద్దతు అందనినాడు మతోన్మాద శక్తులు పేకమేడల్లా కూలిపోతాయని చెప్పారు. నేడు కూడా మతోన్మాద శక్తులు ప్రపంచంలో వివిధ దేశాల్లో బలంగా ముందుకు రావడం వెనుక కార్పొరేట్ శక్తుల ప్రోద్బలం ఉందన్నది స్పష్టంగానే మనందరికీ కనిపిస్తోంది.

ప్రభుత్వ కార్యకలాపాలలో, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు వంటి సందర్భాలలో మతపరమైన తంతులు ఏవీ ఉండరాదని నెహ్రూ ప్రకటించారు. తాను ఆచరణలో పాటించారు. వ్యక్తిగత మత విశ్వాసాలను రాజకీయాలలోకి రానివ్వలేదు. ఆ తర్వాత కాలంలో మత విశ్వాసాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలనే దుర్గ కాంగ్రెస్ పార్టీతో సహా బూర్జువా పార్టీలన్నింటిలోనూ క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ అవకాశవాదమే మతోన్మాద శక్తులకు ఊతం ఇస్తోంది.

భారత దేశ లౌకిక, ప్రజాస్వామ్య పునాదులను, రాజ్యాంగ మౌలిక విలువలను కాపాడుకోడానికి నేడు కృషి చేస్తున్నవారదరికీ నెహ్రూ నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. అందుకే అది మతోన్మాద శక్తులకు కన్నెర్రగా కూడా ఉంటుంది.

★

నివాళి

లౌకికవాది, అలీన విధాన రూపకర్త

నేడు నెహ్రూ జయంతి

వి. ఉమామహేశ్వరరావు

నవంబర్ 14 భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి. ఆ రోజునే జాతీయ బాలల దినోత్సవం కూడా.

భారత స్వాతంత్ర్యోద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీ తర్వాత అత్యధిక ప్రజాదరణ కలిగిన నెహ్రూ లౌకిక, ప్రజాస్వామిక శాస్త్రీయ దృక్పథంకై గట్టిగా నిలబడిన నాయకుడు. నేడు ఆర్.ఎస్.ఎస్ సంఘ్ పరివారం ఆ దృక్పథాలపైనే దాడి జరుపుతున్న సందర్భంగా వాటిని కాపాడుకోవాలి. నిలబెట్టుకోవాలి.

బలమైన సెక్యులరిస్ట్

దేశ విభజన సందర్భంగా మత ఘర్షణలప్పుడు 1947లో ఆపద్ధర్మ ప్రధానిగా మైనార్టీల రక్షణ, భరోసాకై పంజాబ్ రాష్ట్రంలోని ముల్తానా ప్రాంతాన్ని నెహ్రూ సందర్శించారు. 1948లో ఢిల్లీలో మైనార్టీలపై దాడుల్ని సర్దార్ వల్లభాయ్ పటేల్, రాజేంద్రప్రసాద్ తదితర మితవాదులు ప్రోత్సహించిన కాంగ్రెస్‌లోని మితవాదులు, హిందూ మతోన్మాదులకు వ్యతిరేకంగా మైనార్టీల రక్షణకు దృఢంగా నిలబడ్డారు. నెహ్రూ క్యాబినెట్‌లో వల్లభాయ్ పటేల్ తదితరులు సోమనాథ్ దేవాలయ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ప్రతిపాదించినపుడు...మనది "లౌకిక రాజ్యాంగం" అని, ఏ మతాన్నీ ప్రభుత్వం బలపర్చరాదని, నిధులివ్వడం తగదని స్పష్టం చేశారు. ఆలయ పునరుద్ధరణకు అవసరమైతే వ్యక్తులు, సంస్థలు నిధులు వసూలు చేసుకోవాలేగానీ ప్రభుత్వం ఏ ధార్మిక కార్యక్రమాలకూ నిధులు ఇవ్వరాదని నిక్కచ్చిగా చెప్పిన సెక్యులర్ వాది నెహ్రూ. విభిన్న మతాల సమాహారంగా దేశ లౌకికతత్వాన్ని కాపాడటానికి చివరి వరకూ నిలబడ్డారు.

ప్రజాస్వామ్య దృక్పథం

రాజ్యాంగ పరిషత్ సభలో భారత రాజ్యాంగంలో ఎన్నికల వ్యవస్థ తీరు తెన్నుల గురించి చర్చ జరిగినప్పుడు డా॥ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు నెహ్రూ భారతదేశంలో పటిష్టమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం, వయోజనులందరికీ ఓటు హక్కు ఇవ్వాలన్నారు. తద్వారా ప్రజలందరి భాగస్వామ్యం ఉండాలని రాజ్యాంగంలోనే పొందుపర్చిన ప్రజాస్వామ్యవాది. నేడున్న పాలకులు ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసి జమిలి ఎన్నిక ద్వారా ఫెడరలిజాన్ని రూపుమాపి అధ్యక్ష తరహా పాలనకు పూనుకుంటున్న నేపథ్యంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం భారత ప్రజల అతి ప్రధాన కర్తవ్యం.

సామ్రాజ్యవాద వ్యతిరేకి

బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన పోరులో కాంగ్రెస్ లోని మితవాదులు...1921లో కమ్యూనిస్టులు ప్రవేశ పెట్టిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని వ్యతిరేకిస్తే...కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా 1929లో మద్రాసు కాంగ్రెస్ మహాసభలో సంపూర్ణ స్వాతంత్ర్యం భారత ప్రజల హక్కు అని నెహ్రూ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. 1939లో ప్రపంచంలో తలెత్తిన ఫాసిస్టు ప్రమాదాన్ని గుర్తించి దేశ ప్రజలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని నెహ్రూ గొంతెత్తాడు.

స్వాతంత్ర్యానంతరం భారతదేశ విదేశాంగ విధానం సామ్రాజ్యవాదులకు లొంగి ఉండరాదని, స్వతంత్ర వైఖరి కలిగి ఉండాలని అలీన విదేశాంగ విధానాన్ని రూపొందించారు. అందులో భాగంగా 1954లో చైనాతో కలసి ప్రతిపాదించిన పంచశీల సూత్రాలు - దేశ సార్వభౌమత్వాన్ని, సరిహద్దుల్ని పరస్పరం గౌరవించాలి. - ఒక దేశం మరో దేశంపై దాడి చేయరాదు. - ఒక దేశ అంతర్గత వ్యవహారాల్లో వేరే దేశం జోక్యం చేసుకోరాదు. - దేశాల మధ్య వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. - ప్రపంచ శాంతిని పెంపొందించాలి. నేడు ప్రపంచంలో సామ్రాజ్యవాద దాడులు ఉదా : పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి, రష్యా - ఉక్రెయిన్ ఘర్షణ తదితర వివాదాల పరిష్కారానికి ఈ సూత్రాలు నేటికీ అనుసరణీయం. కానీ ప్రస్తుతం మోడీ పాలన మాత్రం సామ్రాజ్యవాదులకు లొంగి సలాములు చేస్తూ వాటి కుట్రలకు చేయూతనివ్వడం ప్రపంచ శాంతికి తీవ్ర ప్రమాదం. నాడు అనేక దేశాల్లో జరిగిన స్వాతంత్ర్యోద్యమాలను బలపర్చిన ప్రజాస్వామ్య పిపాసి నెహ్రూ.

> **1948లో ఢిల్లీలో మైనార్టీలపై దాడుల్ని సర్దార్ వల్లభాయ్ పటేల్, రాజేంద్రప్రసాద్ తదితర మితవాదులు ప్రోత్సహించిన కాంగ్రెస్‌లోని మితవాదులు, హిందూ మతోన్మాదులకు వ్యతిరేకంగా మైనార్టీల రక్షణకు దృఢంగా నిలబడ్డారు. నెహ్రూ క్యాబినెట్‌లో వల్లభాయ్ పటేల్ తదితరులు సోమనాథ్ దేవాలయ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ప్రతిపాదించినపుడు...మనది "లౌకిక రాజ్యాంగం" అని, ఏ మతాన్నీ ప్రభుత్వం బలపర్చరాదని, నిధులివ్వడం తగదని స్పష్టం చేశారు. ఆలయ పునరుద్ధరణకు అవసరమైతే వ్యక్తులు, సంస్థలు నిధులు వసూలు చేసుకోవాలేగానీ ప్రభుత్వం ఏ ధార్మిక కార్యక్రమాలకూ నిధులు ఇవ్వరాదని నిక్కచ్చిగా చెప్పిన సెక్యులర్ వాది నెహ్రూ.**

ఆధునికత - అభివృద్ధి

భారతదేశం స్వయం పోషకం కాకుండా నాడు బ్రిటీష్, అమెరికా సామ్రాజ్యవాదులు అడ్డుపడితే...దేశం తన కాళ్ల మీద తాను నిలబడాలంటే వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ప్రభుత్వ యాజమాన్యం కింద ప్రాజెక్టులు ఆధునిక పరిశ్రమలు నెలకొల్పబడాలని నాటి సోవియట్ యూనియన్ (రష్యా) సహకారంతో ఆధునిక దేవాలయాల్లాంటి భాక్రానంగల్, నాగార్జున సాగర్ తదితర భారీ బహుళార్థ సాధక నీటి పారుదల ప్రాజెక్టులు నెలకొల్పి లక్షల ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి, జల విద్యుత్ ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు. భిలాయ్, రూర్కెలా తదితర ఉక్కు ఫ్యాక్టరీలను, ఇస్రో లాంటి అంతరిక్ష పరిశోధన సంస్థలను ప్రభుత్వ రంగంలో నిర్మించడానికి నెహ్రూ చేసిన కృషి ప్రశంసనీయం. ఆర్థిక రంగంలో ప్రభుత్వ అజమాయిషీ కీలకమని బ్యాంకులు, బీమా



రంగాల జాతీయాకరణకు పునాది వేసింది నెహ్రూనే. ఉన్నత విద్యలో కీలకమైన ఐఐటి వ్యవస్థను స్థాపించింది ఆయన దార్శనికతే! నేటి బిజెపి సర్కారు పబ్లిక్ రంగ విధ్వంసానికి కార్పొరేట్లకు రాయితీలిచ్చి భారతదేశ స్వతంత్ర ఆర్థిక విధానానికి తూట్లు పొడుస్తూ దేశ ఆర్థిక పునాదిని బలహీనపరుస్తోంది. దీన్ని బలంగానూ, ఐక్యంగానూ ప్రజలంతా ప్రతిఘటించాలి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రణాళికాబద్ధ కృషి అవసరమని సోవియట్ యూనియన్ నమూనాలో పంచవర్ష ప్రణాళికల్ని రూపుదిద్దారు నెహ్రూ. దేశ ఆర్థికాభివృద్ధికి పునాదులు వేశారు. మోడీ పాలనలో ప్రణాళికా సంఘం రద్దు చేయబడి నీతి ఆయోగ్ పేరుతో దేశ సంపద లూటీకి కార్పొరేటీకరణే ఏకైక మార్గమని వల్లిస్తున్నారు. ప్రాంతాల మధ్య అంతరాలను సృష్టిస్తున్నారు. దీన్ని సాగనీయరాదు. పండిట్ నెహ్రూ అనుసరించిన రాజకీయ, ఆర్థిక విధానాలపై కొన్ని విభేదాలున్నా నేటి మోడీ పాలనలో భారత సెక్యులర్, ప్రజాస్వామ్య రాజ్యాంగానికి, ఆర్థిక స్వావలంబనకు ఏర్పడిన ప్రమాదాన్ని సామ్రాజ్యవాద కుట్రలను ప్రతిఘటించడమే నెహ్రూ లాంటి నాటి స్వాతంత్ర్య సమరయోధులకు మనం అర్పించే నివాళి.

/ వ్యాసకర్త సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

కవిత్వం

స్వాప్నికుడు

అతడు నవ భారత
భాగ్య విధాత
అతడు శాంతి దూత
అతడు అలీన భావాల కలనేత
అతడు పంచవర్ష ప్రణాళికా
రూపశిల్పి
కృషికి పెద్దపీట వేశాడు
పారిశ్రామికీకరణకు
తెరలేపాడు
నదులపై ప్రాజెక్టులు కట్టాడు
విలువలకు వలువలు చుట్టాడు
స్వతంత్ర భారత భవ్యదీప్తికి
వెలుగులద్దాడు
భరతమాత సుందర రూపానికి
మెరుగులు దిద్దాడు
ప్రపంచ మేధావిగా
అగ్రశ్రేణి రచయితగా
వినుతికెక్కాడు
ప్రపంచ చరిత్రను
ఆవిష్కరించాడు
బాలల్లో రేపటి భారతాన్ని
దర్శించిన దార్శనికుడు
స్వాప్నికుడు రాజకీయ దురంధరుడు
అతడె మన నెహ్రూజీ
అతడె మన జవహర్ లాల్ జీ
ఆ మనీషి స్మృతి
నిత్య చైతన్య ద్యుతి.

- మంకు శ్రీను

బాలల దినోత్సవం

ఉదయించే కిరణాలు బాలలు
బడికి వెలుగులు బాలలు
చదువులతల్లి బిడ్డలు
చిరునవ్వుతో చిందులేస్తుండే బాలలు
సంతోషానికి మారుపేరు బాలలు!!
ప్రగతికి బాటలు బాలలు
భరతమాత ముద్దుబిడ్డలు
ఎదుగుతున్న పిల్లలు
భావితరానికి వెలుగు దివ్వెలు!!
బాలలు బంగారు కిరణాలు
అవనిలో వెలిసిన చిరు మొగ్గలు
స్వచ్ఛమైన మనసుకు చిరునామా
బంగారు భవితకు పునాదులు
చిరునవ్వుకు చిరునామా బాలలు!!

- దేవులపల్లి సారిక రమేష్
సెల్ : 9963701294

తెగిన గాలిపటాలు!

రోడ్డు పక్కన నలిగి,
దుమ్ము కొట్టుకుపోయిన
ప్రాణం వున్న ఆ మెత్తటి పువ్వుల
కన్నీటి గేలానికి, పొరబాట్న
ఏ తడి గుండెలైనా గుచ్చుకుంటే
విలవిల్లాడాల్సిందే!
కరడుకట్టిన ఆకలికి పుట్టిన
కదిలించే కన్నీటి చిత్రాల దయనీయత
హృదయానికి ఏ మూలైనా తాకితే
వేదన చెందాల్సిందే!
అమ్మ ప్రేమ, నాన్న అనురాగం
ఎక్కడైనా చూస్తే వాళ్ళకో వింతే అది!
ఆకలి చల్లార్చే ప్రతీది వాళ్ళకు అమ్మానాన్నే!
మనుషుల్ని మాంసపు ముద్దల్లా
పొట్లాం కట్టి అమ్మేసే కటిక పేదరికం
వర్ధిల్లుతుంటే బాల్యానికి బాసట ఎక్కడ?
చేయి చాస్తే గానీ నిండని
కడుపులు కొన్నయితే
రెక్కాడితే గానీ నిండని కడుపులు కొన్ని
దేహాన్ని దాహానికి ఇస్తేగానీ నిండని
కడుపులు మరికొన్ని
బాల్యం అందమైనది తిరిగి రానిది..
ఇది వాళ్ళకు ఏ మాత్రం వర్తించని వాక్యం!
బాల్యం దుర్భరమైనది, గడిచిన ప్రతీరోజూ
మళ్ళీ రాకూడనిది..
ఇదే వాళ్ళకు సంబంధించి కఠిన వాస్తవం!

- భీమవరపు పురుషోత్తమ్,
సెల్ : 9949800253

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

త్వరలో భారతీయ భాషల్లో వైద్య విద్య: ప్రధాని మోడీ

పాట్నా : త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. అలాగే, దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ని ప్రధాని కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. కాగా, ఈ సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నీతీష్‌కుమార్ ప్రధాని పాదాలకు నమస్కరించేందుకు ప్రయత్నించారు. అయితే నితీష్‌ను మోడీ నిలువరించారు. కాగా, మోడీ పాదాలకు నీతీశ్ నమస్కరించేందుకు ప్రయత్నించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి కావడం గమనార్హం. జూన్‌లో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రధానిని కలిసిన సందర్భంలోనూ, అంతకుముందు లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ నవాదాలో నిర్వహించిన ఓ సభలో ప్రధాని పాదాలను తాకడానికి నితీష్ ప్రయత్నించారు.

ఇరాన్‌లో రేపిస్ట్‌కు బహిరంగ ఉరి

టెహరాన్ : సీరియల్ రేపిస్ట్‌ను ఇరాన్ బహిరంగంగా ఉరి తీసింది. గత రెండు దశాబ్దాల కాలంలో 200 మందికి పైగా మహిళలపై అత్యాచారాలకు పాల్పడి, దోషిగా తేలిన మహ్మద్ అలీ సలామత్ (43) కు ఉరిశిక్షను అమలు చేసినట్లు బుధవారం ప్రభుత్వ మీడియా తెలిపింది. అక్టోబరు ప్రారంభంలో ఇరాన్ సుప్రీం కోర్టు సలామత్ ఉరిశిక్షను ధ్రువీకరించడంతో మంగళవారం తెల్లవారు జామున హమెదాన్ నగరంలోని శ్మశాన వాటికలో ఈ శిక్షను అమలు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ వార్తా పత్రిక పేర్కొంది. నగరంలో మందుల దుకాణం, జిమ్‌ను నిర్వహించే సలామత్ తమపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ దాదాపు 200మంది మహిళలు ఫిర్యాదు చేశారు. గత 20ఏళ్ళ కాలంలో ఈ నేరాలకు ఆ వ్యక్తి పాల్పడ్డాడు. ఈ కేసుల్లో చాలావాటిల్లో బాధితులను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి లేదా వారితో డేటింగ్ చేసి తర్వాత వారిపై అత్యాచారానికి పాల్పడ్డాడని మీడియా వార్తలు తెలిపాయి. బాధితుల్లో కొందరికి అబార్షన్ మాత్రలు కూడా ఇచ్చాడని ఆరోపణలు వచ్చాయి. ఇరాన్‌లో ఈ మాత్రలు నిషేధం. ఈ ఏడాది జనవరిలో సలామత్‌ను అరెస్టుచేశారు. ఆ వెంటనే వందలాదిమంది మహిళలు నగరంలోని న్యాయశాఖ కార్యాలయం వద్దకు చేరి సలామత్‌కు ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీల అంశంపై వైసిపి దారిలోనే తెలుగుదేశం ప్రభుత్వం ప్రయాణిస్తోందని, ఈ అంశాలపై ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని, స్మార్ట్ మీటర్లు ఆపి ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండు చేశారు. స్మార్ట్ మీటర్లపై ఎక్కడికక్కడ ప్రజలు సమైక్యమై ప్రతిఘటించాలని, ప్రజా ప్రతినిధులను నిలదీయాలని, రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్‌మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలకు వ్యతిరేకంగా వామపక్షాల పిలుపుపై జరిగే ఆందోళనలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

జార్ఖండ్ తొలి దశలో 65 శాతం పోలింగ్

- వాయనాడ్‌లో 64 శాతం
- పశ్చిమ బెంగాల్‌లో హింస

న్యూఢిల్లీ : జార్ఖండ్ అసెంబ్లీ తొలి దశ ఎన్నికల్లో కడపటి వార్తలందేసరికి 65.71 శాతం ఓట్లు పోలయ్యాయి. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, రాత్రి 8 గంటల వరకూ కొన్ని చోట్ల కొనసాగింది. కేరళలోని వయనాడ్ లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికలో 64. 72 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికలతో పోల్చితే పోలింగ్ శాతం తగ్గింది. అయితే ఈ గణాంకాలు సుమారు అంచనాలు మాత్రమేనని, కచ్చితమైన ఫలితాలు రావడానికి కొంత సమయం పడుతుందని అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో నిల్చొన్నవారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. దాంతో పలు పోలింగ్ బూత్‌లలో ఇంకా ఓటింగ్ కొనసాగుతోంది.

జార్ఖండ్‌లో మొత్తం 81 స్థానాల్లో 43 అసెంబ్లీ స్థానాలకు బుధవారం మొదటి విడత పోలింగ్ జరిగింది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఎం హేమంత్ సోరెన్ దంపతులు రాంచీలో ఓటు వేశారు. టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన సతీమణి సాక్షితో కలిసి రాంచీలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధోనీ రాకతో పోలింగ్ కేంద్రం వద్ద సందడి నెలకొంది.

వాస్తవంగా సాయంత్రం 5 గంటలకు పోలింగ్ సమయం (కొన్ని కేంద్రాల్లో సాయంత్రం 4 గంటల వరకే) ముగిసినా అప్పటికి క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.

జార్ఖండ్‌లో రెండో విడత పోలింగ్ ఈ నెల 20న జరగనుంది. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

జార్ఖండ్‌లో పోలింగ్ కేంద్రం వద్ద ఓటింగ్ కోసం లైన్లో ప్రజలు

వయనాడ్‌లో భారీగా తగ్గిన పోలింగ్ శాతం

బుధవారం కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో పోలింగ్ శాతం భారీగా తగ్గింది. పోలింగ్ ముగిసే సమయానికి 64.72 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. క్యూలైన్‌లలో ఉన్న ఓటర్లు కూడా ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత కూడా 65 శాతానికి మించకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఇక్కడ 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 79.77 శాతం పోలింగ్ నమోదైంది. కొన్ని నెలల క్రితం జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో 72.69 శాతం జరిగింది. ఇక్కడ నుంచి గెలిచిన రాహుల్‌గాంధీ రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు నిర్వహించారు. ప్రియాంక గాంధీ పోటీచేస్తున్న ఇక్కడ పోలింగ్ శాతం తగ్గడం కాంగ్రెస్‌ను కలవరపరుస్తోంది. బుధవారం దేశవ్యాప్తంగా 31 అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలు నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ ఆరు స్థానాల్లో పోలింగ్ జరగ్గా పలు చోట్ల హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. నార్త్ 24 పరగణాల జిల్లా జగత్దాల్ ఏరియాలో గుర్తుతెలియని వ్యక్తులు టిఎంసి నేతను కాల్చిచంపారు. అతనిని జగత్దాల్ 12వ నెంబర్ వార్డు మాజీ అధ్యక్షుడుగా పోలీసులు గుర్తించారు. అలాగే, భట్‌పరలో జరిగిన నాటుబాంబు దాడిలో స్థానిక తృణమూల్ కార్యకర్త ఒకరు మరణించారు. ఈ ఘటనపై బిజెపి, టిఎంసి నేతలు పరస్పరం తీవ్ర విమర్శలు గుప్పించుకున్నారు. కాగా, కూచ్‌బెహార్‌లో ఇవిఎంలో రెండు బటన్లను టేప్‌తో కవర్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి.

రాజస్థాన్‌లో ఎన్నికల అధికారిపై అభ్యర్థి దాడి

ఉప ఎన్నికల సందర్భంగా రాజస్థాన్‌లో పోలింగ్‌ను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారిపై కాంగ్రెస్ మాజీ నేత, స్వతంత్ర అభ్యర్థి ఒకరు దాడికి యత్నించారు. దేవలీ- ఉనియారా నియోజకవర్గంలో ఈ దారుణం జరిగింది. ఇ స్థానంలో భారత్ ఆదివాసీ పార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా నరేశ్ మీనా బరిలోకి దిగారు. పోలింగ్ బూత్ వద్ద విధుల ను నిర్వహిస్తున్న సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్‌పై నరేశ్ మీనా చేయి చేసుకున్నారు. సిబ్బంది ఆయన్ను అడ్డుకున్నారు.

బుల్డోజర్లు ఇక గ్యారేజీలకే: అఖిలేష్ యాదవ్

లక్నో : రాష్ట్ర ప్రభుత్వాల బుల్డోజర్ న్యాయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై ఎస్‌పి అధ్యక్షులు అఖిలేశ్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బుల్డోజర్లు ఇక గ్యారేజీలకే పరిమితమవుతాయని ఎద్దేవా చేశారు. "సుప్రీంకోర్టు ఏం చెప్పిందో మీరు తెలుసుకోవాలి. ఈ ప్రభుత్వ చిహ్నంగా మారిన బుల్డోజర్‌కు వ్యతిరేకంగా మాట్లాడింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజల ఇళ్లను కూల్చివేసేవారి నుంచి ఏం ఆశిస్తాం..? కనీసం ఆ బుల్డోజర్లు గ్యారేజీకి పరిమితమవుతాయి. పేదలకు చెందిన ఏ ఒక్క ఇల్లు ఇక కూలదు" అని అఖిలేష్ యాదవ్ అన్నారు..

ఫిబ్రవరి 23న జర్మనీ ఎన్నికలు

బెర్లిన్ : జర్మనీలో మధ్యంతర ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 23న జరగనున్నాయి. ఈ మేరకు ప్రధాన పార్టీల మధ్య ఒక అంగీకారం కుదిరింది. గత వారంలో ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ నేతృత్వంలోని మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం కుప్ప కూలడంతో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటుకు తిరిగి ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమమైన మార్గమని ప్రధాన రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. కాగా డిసెంబరు 16న షుల్జ్ విశ్వాస పరీక్షను ఎదుర్కోనున్నారు. షుల్జ్‌కు చెందిన సోషల్ డెమోక్రాట్లు (ఎస్‌పిడి), కన్జర్వేటివ్ ప్రతిపక్షమైన క్రిస్టియన్ డెమోక్రాట్లు (సిడియు), వారి బవేరియన్ మిత్రపక్షాలైన సిఎస్‌యుల మధ్య కుదిరిన రాజీ మేరకు ఈ టైమ్‌టేబుల్‌ను రూపొందించారు.

సంపన్న దేశాల వాటా పెరగాలి

- కాప్ 29లో వర్ధమాన దేశాల డిమాండ్
- రుణాల రూపంలో సాయంపై ఆందోళన
- అపరిష్కృత అంశాలతోనే తాజా ముసాయిదా
- తాజా ప్రతిపాదనలను తిరస్కరించిన జి 77 ప్లస్ చైనా
- ట్రంప్ మాటే శిరోధార్యమన్న ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్

బాకూ : పేద, వర్ధమాన దేశాలకు సంపన్న దేశాల నుండి సమానమైన ఆర్థిక తోడ్పాటు అందాలని వర్ధమాన దేశాలు పిలుపిచ్చాయి. ఇక్కడ జరుగుతున్న వాతావరణ మార్పులపై చర్చల్లో భాగంగా భావసారూప్య వర్ధమాన దేశాల గ్రూపు నుండి భారత్ ఈ మేరకు విజ్ఞప్తి చేసింది. అభివృద్ధి చెందిన దేశాలు పేద, వర్ధమాన దేశాలకు అందించే ఈ సాయంలో దాదాపు 69శాతం రుణాల రూపంలోనే వస్తోందని, దీనివల్ల సాయం అందడం బదులు అసలే ఇబ్బందుల్లో వున్న దేశాలపై అదనపు భారం పడుతోందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. లైక్ మైండెడ్ డెవలపింగ్ కంట్రీస్ (ఎల్ఎండిసి), జి 77 ప్లస్ చైనా, బేసిక్ (బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇండియా, చైనా) వంటి కీలకమైన గ్రూపుల్లో భారత్ ఇతర వర్ధమాన దేశాలతో కలిసి వాతావరణ నిధి, సమానత్వం, సాంకేతికత బదిలీ వంటి అంశాలపై తన వాదనలు వినిపిస్తూ, వాటిని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తోంది. నూతన క్లైమేట్ ఫైనాన్స్ లక్ష్యంపై చర్చలు జరిపేందుకు రూపొందించిన ముసాయిదాను జి 77 ప్లస్ చైనా గ్రూపు తిరస్కరించింది. ఐక్యరాజ్య సమితి వాతావరణ చర్చల్లో దాదాపు 130 దేశాలకు ఈ గ్రూపు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ ఏడాది వాతావరణ సదస్సులో న్యూ కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ (ఎన్‌సిక్యుజి) కీలకమైన అంశంగా వుంది. అంతర్జాతీయంగా వెలువడే కాలుష్య ఉద్గారాలను నియంత్రణలోనే వుండేలా చూసేందుకు సమిష్టిగా చర్చించి, కృషి చేయాలన్నది ఉద్దేశ్యంగా వుంది. వాతావరణ మార్పుల విషయంలో సమర్ధవంతమైన కార్యాచరణకు అడ్డు పడుతున్న ఆర్థిక అంతరాలను పరిష్కరించాలని ఎల్ఎండిసి గట్టిగా డిమాండ్ చేస్తోంది.

సంబంధిత పక్షాల మధ్య విశ్వాసం నెలకొనాలంటూ ఆర్థిక నిబద్ధతను పాటించడం అత్యంత కీలకమని పేర్కొంటోంది. కఠినమైన పెట్టుబడుల లక్ష్యాలను విధించే ఈ కొత్త ఫైనాన్సింగ్ సూత్రాలపై ఎల్ఎండిసి దేశాలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేశాయి. పరిమిత వనరులు కలిగిన చిన్న దేశాలను బాగా ప్రభావితం చేస్తాయని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో అన్ని వర్ధమాన దేశాలకు సమానంగా అవకాశాలు కల్పించేలా సుస్థిరమైన రీతిలో వాతావరణ నిధులు అందచేందుకు కృషి చేయాల్సిన అవసరం వుందని భారత్ సహా ఇతర సభ్య దేశాలు స్పష్టం చేశాయి.

అపరిష్కృత అంశాలతోనే తాజా ముసాయిదా

పేద దేశాలకు నిధులను పెంచేందుకు నిర్దిష్ట మార్గాలు, అవకాశాలను తాజా ముసాయిదాలో బుధవారం ప్రతిపాదించారు. అయితే ఒప్పందం కుదరకుండా దీర్ఘకాలంగా జాప్యం జరుగుతూ రావడానికి కారణమైన అంశాలు పరిష్కారం కాకుండానే మిగిలిపోయాయి. వర్ధమాన దేశాల్లో వాతావరణ మార్పులపై చేపట్టాల్సిన కార్యాచరణకు అవసరమైన నిధులను పెంచడంపై ఒప్పందం కుదుర్చుకోవడం ఈ ఏడాది సదస్సులో ప్రధాన అంశంగా వుంది. దాదాపు 200 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చలు జరిపినా ఏకాభిప్రాయం మృగ్యమైంది, విభేదాలు అలానే వున్నాయి. కనీసం లక్షా 30వేల కోట్ల డాలర్ల మేరకు సంపన్న దేశాల నుండి వార్షిక సాయం వుండాలని వర్ధమాన దేశాలు కోరుతున్నాయి. ప్రస్తుతం అమెరికా, ఇయు, జపాన్‌లు సహా సంపన్నదేశాలు చెల్లిస్తున్న ఏటా వంద బిలియన్ల డాలర్ల కన్నా ఇది 10రెట్లు ఎక్కువే. అయితే ఈ మొత్తాలను పెంచడానికి కొన్ని దేశాలు సుముఖంగా లేవు.

ట్రంప్ మాటే శిరోధార్యమంటున్న ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్

క్లైమేట్ ఫండ్‌కు సంబంధించి అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ మాటే మాకు శిరోధార్యమని బ్రెటెన్ వుడ్స్ కవలలైన ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్‌ల అధిపతులు పేర్కొన్నారు. అమెరికా ప్రయోజనాల పరిరక్షణే ఈ రెండు అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల లక్ష్యంగా ఉండాలని ట్రంప్ బాహాటంగానే చెబుతూ వస్తున్నాడు. వాతావరణ మార్పులు, భూగోళం వేడెక్కడం అంతా బోగస్ అని, వాతావరణ మార్పులపై పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగుతున్నట్లు ట్రంప్-1 ప్రభుత్వం ఆనాడు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా ఐరాస కాప్ చర్చల నుంచి బటయకు వచ్చేందుకు ట్రంప్ నియమించిన అధికారుల బృందం కసరత్తు చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రపంచ కాలుష్యంలో అత్యధిక భాగం అమెరికా, ఇతర పారిశ్రామిక దేశాల నుంచే వెలువడుతోంది. కాబట్టి పరిహారం చెల్లింపు విషయంలోనూ సంపన్న దేశాలే ఎక్కువ బాధ్యత వహించాలని బడుగు వర్ధమాన దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనికి పారిశ్రామిక దేశాలు ససేమిరా అనడం వల్లే కాప్ చర్చల పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది.

వంట నూనె మంట!

- రెండు నెలల్లో లీటర్‌కు రూ.40 పెంపు
- ప్రతి నెలా రెండుసార్లు పెరుగుదల
- కేంద్ర ప్రభుత్వం 24 శాతం ఎక్సైజ్ డ్యూటీ విధింపు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశంలో వంట నూనెల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఒకేసారి 24 శాతం ఎక్సైజ్ డ్యూటీ పెంచడంతో వీటి ధరలకు అడ్డూ అదుపు లేకుండా ఉంది.ప్రతి 15 రోజులకు ఒకసారి టారిఫ్‌ను కేంద్ర ప్రభుత్వం పెంచుకుంటూపోతోంది. రెండు నెలల్లో లీటర్‌కు రూ.40 వరకు ధర పెరిగింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో విదేశాల నుంచి ముడి చమురు దిగుమతులు తగ్గడం కూడా ఒక కారణమని చెప్తున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరికొద్ది రోజుల్లో లీటర్ వంట నూనె రెండు వందల మార్కు దాటే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత నిత్యావసర ధరలు నియంత్రణలో లేకుండాపోయాయి. పప్పులు, నూనె, బియ్యం ఒక్కటేమిటి ప్రతి వస్తువు ధర పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా వంట నూనెల ధరలకు రెక్కలొచ్చాయి. గత మార్చిలో లీటర్ పామాయిల్ రూ.90, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.105 ఉండేది. ప్రస్తుతం పామాయిల్ ధర రూ.137కు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర రూ.145కు చేరుకుంది. కేంద్ర ప్రభుత్వం మలేషియా నూనె ధరల ప్రకారం ధరల మార్కెట్ టారిఫ్ ప్రకటిస్తోంది. ప్రతి 15 రోజుల ఒకసారి టారిఫ్‌ను సవరిస్తోంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి లీటర్ పామాయిల్ ధర రూ.18, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర రూ.30 పెరిగింది. రెండు నెలల్లో పామాయిల్ ధర రూ.40, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.45 ధర పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 15న టారిఫ్‌ను మరోసారి సవరించనుండడంతో మళ్లీ ధర ఎంత పెరగనుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది. మలేషియా నుంచి వంట నూనెల ముడిసరుకు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరుకు అధికంగా వస్తుంటుంది. యుద్ధం నేపథ్యంలో ఇప్పుడు ఇది తగ్గిందని చెప్తున్నారు. ముత్తుకూరు మండలం పంటపాళెం వద్ద ఎనిమిది పామాయిల్ పరిశ్రమలు ఉన్నాయి. విదేశాల నుంచి ఓడల ద్వారా వస్తున్న ముడిసరుకు ఇక్కడ నుంచి పైప్‌లైన్ల ద్వారా ఫ్యాక్టరీలకు, అక్కడి నుంచి ప్యాకెట్లు, డబ్బాల్లో మన రాష్ట్రంతోపాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ప్రతి రోజూ సుమారు వంద లారీలు ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాయి. యుద్ధం నేపథ్యంలో ఓడల్లో నూనె ముడిసరుకులు తక్కువగా వస్తున్నాయని చెప్తున్నారు. మలేషియా నుంచి ఒక్కో ఓడలో సుమారు రూ.700 నుంచి రూ.800 కోట్ల విలువైన ముడిసరుకు దిగుమతి అవుతుంటుంది. దీనికి బీమా చేయిస్తుంటారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఆయిల్ కంపెనీలు బీమా క్లెయిమ్ చేసుకుంటుంటాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి బీమా కంపెనీలు ఆయిల్ ఓడల బీమాకు అంగీకరించడం లేదని సమాచారం. ముడిసరుకు రవాణా రిస్క్‌ను ఆయిల్ కంపెనీలే భరించాల్సి వస్తుండడంతో దిగుమతులు కూడా తగ్గినట్లు చెప్తున్నారు. దీనివల్ల కూడా నూనె ధరలు పెరుగుతున్నాయని అంటున్నారు. వంట నూనెల ధరలు పెరగడంతో భోజనం, క్యాటరింగ్ ధరలు భారీగా పెరిగాయి.

గతంలో ఎప్పుడు ఇంత భారీగా పెరగలేదు

గతంలో ఇంత భారీ స్థాయిలో వంట నూనెల ధరలు పెరగలేదు. కేంద్ర ప్రభుత్వం 24 శాతం ఎక్సైజ్ డ్యూటీ పెంచింది. ప్రతి నెలా రెండుసార్లు టారిఫ్‌లు పెంచుతోంది. ఈ నెల 15న మరోసారి ధరలు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికీ, వ్యాపారులకూ ఈ పెరుగుదలలో ఎలాంటి సంబంధమూ లేదు. నూనెల ధరలు ఎంత వరకు వెళతాయో తెలియడం లేదు.

-సన్నపురెడ్డి పెంచలరెడ్డి,
ఎడిబుల్ ఆయిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

బీరుట్ సమీపంలో నివాస భవంతిపై దాడి

- 14 మంది మృతి
- ఇజ్రాయిల్ అర్మీ కేంద్ర కార్యాలయంపై
- గాజాకు అందని సాయం

బీరుట్/ గాజా : పాలస్తీనా శరణార్థులు తలదాచుకుంటున్న శిబిరాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 14 మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. ఇజ్రాయిల్ దాడికి ప్రతిగా తాము ఇజ్రాయిలీ ఆర్మీ కేంద్ర కార్యాలయంపై ఆత్మాహుతి డ్రోన్లతో దాడి చేసినట్లు హిజ్బుల్లాలు ప్రకటించారు. గత ఐదు వారాలుగా ఉత్తర గాజా దిగ్బంధనం కొనసాగుతున్న నేపథ్యంలో నవంబరు నెల్లో ఇప్పటివరకు ఒకే ఒక్కసారి మానవతా సాయం అందించే బృందం పర్యటించిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. అది కూడా నిర్వాసితులు తల దాచుకున్న శరణార్థి శిబిరాలపై దాడులు జరిగిన వెంటనే ఆహార సరఫరాల పంపిణీ జరిగిందని, అవి ఏ మేరకు అందాయో కూడా చెప్పలేమని పేర్కొంది. గాజాలో పరిస్థితులు అత్యంత అధ్వానంగా మారాయని సహాయక బృందాలు పేర్కొంటున్నాయి. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌కు దక్షిణంగా దావెత్‌లో నివాస భవంతిపై బుధవారం తెల్లవారు జామున జరిగిన దాడిలో ఆరుగురు మరణించారు. మరో 15మంది గాయపడ్డారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ తన లక్ష్యాలను నెరవేర్చుకుందని, ఇక గాజాలో దాడులను ఆపేందుకు సమయం ఆసన్నమైందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. నెల రోజుల గడువులోగా గాజాకు సాయం పెంపొందించకపోతే మిలటరీ సాయంలో కోత విధిస్తామని హెచ్చరించిన అమెరికా, ఇజ్రాయిల్‌కు మద్దతు కొనసాగుతుందని తాజాగా ప్రకటించింది.

ఇజ్రాయిల్‌లోని గలిలీ ప్రాంతంపై హిజ్బుల్లా 20వరకు రాకెట్‌లను ప్రయోగించిందని ఆర్మీ ప్రకటించింది. వాటిలో చాలావరకు అడ్డుకున్నామని, మరికొన్ని నష్టాన్ని కలిగించాయని తెలిపింది. హిజ్బుల్లాపై ఎలాంటి కార్యాచరణ చేపట్టనందుకు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఇజ్రాయిల్ రాజకీయ నేతలు లెబనాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లెబనాన్ గడ్డ పై నుండి హిజ్బుల్లా జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని మితవాద ఇజ్రాయిల్ బెయితెను పార్టీ అధ్యక్షుడు అవిగ్డార్ లిబర్‌మన్ డిమాండ్ చేశారు. లెబనాన్ ఆర్మీ చర్యలు తీసుకోని పక్షంలో ఆ దేశంలో మౌలిక వసతులను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.

ఢిల్లీలోని జహంగీర్‌పురలో కేంద్ర హోంశాఖ ఆదేశాలతో మైనార్టీల ఇళ్లను అక్రమంగా కూల్చివేస్తుండగా నిలదీస్తున్న బృందాకరత్ (ఫైల్)

ఆర్ఎస్ఎస్-బిజెపి 'బుల్డోజర్ రాజకీయాల'కు సుప్రీంకోర్టు తీర్పు ఒక చెంపదెబ్బ

- ఢిల్లీ సిపిఎం కమిటీ

న్యూఢిల్లీ : ఆర్ఎస్ఎస్-బిజెపి బుల్డోజర్ రాజకీయాలకు సుప్రీంకోర్టు బుధవారం వెల్లడించిన తీర్పు ఒక చెంపదెబ్బ అని ఢిల్లీ రాష్ట్ర సిపిఎం కమిటీ పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. బిజెపి బుల్డోజర్ రాజకీయాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రాష్ట్ర కమిటీ ఎప్పటి నుంచో పోరాడుతుందని గుర్తుచేసింది. ఢిల్లీలోని జహంగీర్‌పురలో మైనార్టీల ఇళ్లు, జీవనోపాధిపై బుల్‌డోజర్లతో దాడి చేసినప్పుడు సహచరులతో కలిసి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అడ్డుకున్నారని, 'బుల్డోజర్ న్యాయం'పై పిటీషన్లు వేసిన వారిలో బృందాకరత్ కూడా ఒకరని తెలిపింది. అలాగే ఈ అన్యాయానికి పాల్పడిన యుపి ముఖ్యమంత్రితోపాటు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఇతర అధికారులను కోర్టు ముందుకు తీసుకునిరావాలని కమిటీ డిమాండ్ చేసింది.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగితిస్తున్నాం : బృందాకరత్

బుల్డోజర్ చర్య చట్టవిరుద్ధం, దుర్మార్గమైనదిగా పేర్కొంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ తీర్పు ఇంతకు ముందే ఇచ్చివుంటే బాగుండేదని, ఇది బిజెపి పాలిత రాష్ట్రాల్లోని అనేక ఇళ్లను కాపాడిఉండేదని అన్నారు. ఇప్పటికైనా ఈ తీర్పు వచ్చిందని, ఈ తీర్పుతో బిజెపి లక్ష్యంగా చేసుకున్న నష్టపోయిన పేదలు ముఖ్యంగా మైనార్టీలకు, అలాగే భవిష్యత్‌లో నష్టపోయే వారికి న్యాయం జరుగుతుందని బృందాకరత్ తెలిపారు.

ట్రంప్ టీమ్‌లో మస్క్, వివేక్ రామస్వామి!

- ప్రభుత్వ ఎఫిషియెన్సీ విభాగం అధిపతులుగా బాధ్యతలు

వాషింగ్టన్ : అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఓజీఈ) అధిపతిగా భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామిని నియమిస్తున్నట్టు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌తో కలిసి వివేక్ రామస్వామి ఈ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ప్రభుత్వంలో బ్యూరోక్రసీ అడ్డంకులను తొలగించడానికి, మితిమీరిన నియంత్రణలను రద్దు చేయడానికి, వృధా వ్యయాల్లో కోత విధించడానికి, మొత్తంగా ఫెడరల్ సంస్థల పునర్నిర్మాణానికి అవసరమైన సూచనలు, సలహాలు తన ప్రభుత్వానికి మస్క్, రామస్వామి అందిస్తారని ట్రంప్ ఒక ప్రకటనలో తెలిపారు. తన ప్రభుత్వం మరింత సమర్ధవంతంగా పనిచేయడానికి వీరు మార్గం సుగమం చేస్తారని తెలిపారు. 2026 జులై 4తో వారి కార్యకలాపాలు ముగుస్తాయని చెప్పారు. చిన్నదైన, మరింత సమర్ధవంతమైన ప్రభుత్వం దేశానికి ఒక బహుమతి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రైవేటు రంగానికి చెందిన ట్రంప్ మద్దతుదారులకు ఈ నియామకాలు ఒక రివార్డ్‌లాంటివి. ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా, రాకెట్ కంపెనీ స్పేస్ ఎక్స్, సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లను మస్క్ నిర్వహిస్తుండగా వివేక్ రామస్వామి ఫార్మాస్యూటికల్ కంపెనీ వ్యవస్థాపకుడు, ఈ అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌పై పోటీకి దిగి, తర్వాత పోటీ నుంచి విరమించుకున్నారు. ట్రంప్ ఎన్నికల ప్రచారానికి

మస్క్ లక్షలాది డాలర్లు విరాళంగా ఇచ్చారు.

ఎవరీ వివేక్ రామస్వామి?

ఎలాంటి రాజకీయ పదవులు చేపట్టిన అనుభవం లేకున్నా అమెరికాలో కీలక స్థానానికి ఎదిగారు. భారతీయ అమెరికన్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున నామినేషన్ దక్కించుకోవడానికి ట్రంప్‌తో పోటీ పడ్డారు. అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డోనల్డ్ ట్రంప్ తన ప్రభుత్వంలో కీలక స్థానాల భర్తీపై సన్నాహాలు ముమ్మరం చేశారు. తాజాగా ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిల నియామకానికి సంబంధించిన ప్రకటన చేశారు. ఈ ప్రకటన చేసే క్రమంలో ఎలాన్ మస్క్‌ను ' గ్రేట్ ఎలాన్ మస్క్' అని, వివేక్ రామస్వామిని 'అమెరికా దేశభక్తుడు' అని ట్రంప్ అభివర్ణించారు. ఎలాన్ మస్క్‌తో కలిసి ఫెడరల్ ఏజెన్సీల పునర్నిర్మాణంపై వివేక్ రామస్వామి దష్టిసారించనున్నారు. అనవసరమైన నియమ నిబంధనలు తొలగించేందుకు, ప్రభుత్వం చేసే దుబారా ఖర్చులను నియంత్రించేందుకు వీరు కషి చేయనున్నారు.

'బుల్డోజర్ న్యాయం' రాజ్యాంగ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్న. చట్టబద్ధమైన పాలన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది. నిందితుల నేరం రుజువు కాక ముందే వారిని శిక్షించే విధానాన్ని న్యాయవ్యవస్థ హర్షించదు" అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. "ప్రజల ఆస్తులను ఏ కారణం చేత గానీ ధ్వంసం చేయరాదు. ప్రభుత్వాల ఏకపక్ష చర్యల నుంచి వ్యక్తులకు రక్షణ కల్పించే విధంగా రాజ్యాంగం వారికి కొన్ని హక్కులను ఇచ్చింది. అందులో ఆస్తులను కూల్చివేసే ముందు వ్యక్తులకు సమాచారం ఇవ్వాల్సిన చట్ట నియమం ఒకటి ఉంది. రాష్ట్రాలు కానీ, దాని ఎగ్జిక్యూటివ్ వ్యవస్థలు కానీ మితిమీరిన చర్యలు తీసుకోవడానికి వీల్లేదు. నిరంకుశత్వంతో నిందితులు, దోషుల హక్కులను రాష్ట్రాలు ఉల్లంఘించరాదు. ఏ అధికారి అయినా ఇటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడితే వారికి జరిమానా విధించాల్సి ఉంటుంది. హక్కుల విషయంలో దుర్మార్గంగా ప్రవర్తించిన వారిని న్యాయస్థానం విడిచిపెట్టదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది.

కూల్చివేతలు చేపట్టే అధికారం ఎవరికీ లేదు

"కేవలం ఆరోపణల ఆధారంగా వ్యక్తులను దోషులుగా ప్రకటించలేం. వారు ఆస్తులకు నష్టం కలిగిస్తే అది న్యాయ వ్యవస్థను ధిక్కరించడం కిందకే వస్తుంది. ప్రతి వ్యక్తికి ఇంటి ద్వారా ఆశ్రయం పొందే హక్కు ఉంది. దానిని తొలగిస్తే ఆర్టికల్ 19 ప్రకారం ప్రాథమిక హక్కును ఉల్లంఘించిన నేరం కిందకు వస్తుంది" అని ధర్మాసనం నొక్కి చెప్పింది. ముందస్తు షోకాజ్ నోటీసు లేకుండా, నోటీసులు అందజేసిన నాటి నుంచి 15 రోజుల్లోపు కూల్చివేతలు చేపట్టే అధికారం ఎవరికీ లేదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. కూల్చివేత ప్రక్రియలను వీడియో తీయాలని కోర్టు ఆదేశించింది. అయితే ప్రభుత్వ భూమిలో అనధికారికంగా నిర్మాణాలు జరిగినా లేదా న్యాయస్థానం ద్వారా కూల్చివేతకు ఆదేశించినా ఈ తీర్పు ఆదేశాలు వారికి వర్తించవని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగం, క్రిమినల్ చట్టాల ప్రకారం నిందితులు, దోషులకు కూడా కొన్ని హక్కులు ఉంటాయని వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

ఆర్టికల్ 142 ప్రకారం కీలక మార్గదర్శకాలు

కూల్చివేత ఉత్తర్వులు ఆమోదించిన తరువాత కూడా అవసరమైతే వాటిని సవాలు చేయడానికి బాధితులకు సమయం ఇవ్వాలి. షోకాజ్ నోటీసు లేకుండా కూల్చివేత చేయకూడదు. దానికి మున్సిపల్ చట్టాలలో ఇచ్చిన సమయం ప్రకారం లేదా నోటీసు తేదీ నుంచి 15 రోజులలోపు ఏది ఆలస్యం అయితే దానికి సమాధానం ఇవ్వాలి. మునుపటి తేదీ నుంచి ఎలాంటి ఆరోపణలు వచ్చినా కూల్చివేతలను నిలిపివేయాలని కలెక్టర్ ద్వారా షోకాజ్ నోటీసు పంపబడుతుంది. నేటి నుంచి నెల రోజుల్లోగా నిర్మాణాల కూల్చివేతలకు నోడల్ అధికారిని డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ (డిఎం) నియమించనున్నారు. నోటిసు ఉల్లంఘన రకం, వ్యక్తిగత విచారణ తేదీ, విచారణ రావాల్సిన వారి వివరాలు అందులో తెలియజేయాలి. నిర్దిష్ట డిజిటల్ పోర్టల్లో దానిని అందుబాటులో ఉంచాలి. అథారిటీ వ్యక్తిగా విచారణను నిర్వహిస్తుంది. అన్ని నిమిషాలు రికార్డ్ చేయబడుతుంది. ఆ తరువాత తుది ఉత్తర్వు జారీ చేయబడుతుంది. ఇది చట్టవిరుద్ధమైన నిర్మాణం చర్చించదగినదేనా అని సమాధానం ఇవ్వాలి. కూల్చవేత ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలి. కూల్చివేతలను వీడియో తీసి నివేదికను డిజిటల్ పోర్టల్ లో ఉంచాలి.

అధికారులే జవాబుదారీ వహించాలి

'బుల్డోజర్ న్యాయానికి' అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. నష్టపరిహారం చెల్లించడంతో పాటు వారి వ్యక్తిగత ఖర్చులకు కూడా బాధ్యత అధికారులదే అవుతుంది. నోటీసు బ్యాక్-డేటింగ్ ఆరోపణలను నిరోధించడానికి యజమాని/ఆక్రమణదారుకు షోకాజ్ నోటీసు అందిన వెంటనే, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి సమాచారం పంపాల్సి ఉంటుంది. స్వయంచాలక రసీదు వారి కార్యాలయం ద్వారా ఉండాలి. ప్రతి మునిసిపల్ స్థానిక అధికారం ఈరోజు నుండి మూడు నెలలలోపు నిర్దేశించబడిన డిజిటల్ పోర్టల్‌ను కేటాయించాలి. అందులో సేవకు సంబంధించిన వివరాలు, నోటీసును అతికించడం, ప్రత్యుత్తరం ఆమోదించబడిన ఆర్డర్ అందుబాటులో ఉండాలి.

డిప్యూటి స్పీకర్ పదవికి రఘురామ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవికి ఉండి శాసనసభ్యులు కనుమూరు రఘురామ కృష్ణరాజు పేరును ప్రతిపాదిస్తూ కూటమి నేతలు బుధవారం మూడు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. కూటమి అభ్యర్థిగా రఘురామ కృష్ణరాజు తరపున శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవరకు నామినేషన్ పత్రాలను అందజేశారు. టిడిపి తరపున విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జనసేన తరపున డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, బిజెపి తరపున విష్ణుకుమార్‌రాజు వేర్వేరుగా సంతకాలు పెట్టి డిప్యూటీ స్పీకర్ పదవికి రఘురామ పేరును ప్రతిపాదిస్తూ మూడు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ గడువు ముగిసే సమయానికి ఇతరులెవరూ నామినేషన్లు దాఖలు చేయలేదు. దీంతో ఎన్నిక లాంఛన ప్రాయమే. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ ఎన్నికైనట్లు ప్రకటించనున్నారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాల అమ్మకాలకు ఆదిత్య బిర్లా గ్రూపుతో ఒప్పందం : మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతోపాటు నేతన్నలకు ఏడాది పొడవునా పని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. ఇందుకోసం ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన 'ఆద్యం' హ్యాండ్-వోవెన్ సంస్థతో ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించినట్లు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో చేనేత ఉత్పత్తులు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయన్నారు. వాటిలో ఉప్పాడ, జమధాని, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం సిల్క్ చీరలు, పావడాలు జియోగ్రాఫికల్ ఇండికేషన్ హోదాను కలిగి ఉన్నాయన్నారు. ఆద్యం సంస్థతో ఒప్పందంలోని అంశాలను గురువారం నాటికి ఖరారు చేయాలని రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి ఆదేశించారు.

ఏరులో ఎడ్ల బండి మునిగి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - కోటనందూరు

ఏరులో ఇసుక కోసం వెళ్లి ఎడ్ల బండితో వెళ్లిన వ్యక్తి దుర్మరణం చెందారు. ఓ ఎద్దు కూడా మృత్యువాత పడింది. ఈ సంఘటన కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటనందూరు మండలం బొద్దవరం గ్రామానికి చెందిన కొత్తపల్లి అప్పలనాయుడు (41) ఎడ్లు బండిని తాండవ ఏరులోకి తీసుకెళ్లి ఇసుకను ఎడ్ల బండిపై వేసే క్రమంలో ఒక్కసారిగా బండితోపాటు గల్లంతయ్యారు. గమనించిన గ్రామ ప్రజలు తాండవ ఏరులో గాలింపు చర్యలు చేపట్టారు. అప్పలనాయుడు మృతదేహాన్ని వెలికి తీశారు. బండితో మునిగి మృత్యువాత పడ్డ ఎద్దునూ బయటకు తీశారు. అప్పలనాయుడుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అప్పలనాయుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ టి రామకృష్ణ తెలిపారు.

ఉన్మాదం సృష్టిస్తే ఊరుకోం

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజకీయాల ముసుగులో రాష్ట్రంలో ఉన్మాదం సృష్టిస్తుంటే ఊరుకోబోమని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. మహిళలను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కొందరిని అరెస్టు చేశామని, మరికొందరికి నోటీసులు ఇచ్చామని తెలిపారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నాయకులు జాతీయ మానవహక్కుల కమిషన్‌కు వెళ్లడం హాస్యాస్పదమన్నారు.

ప్రజల ఆశలకు తగ్గట్టుగా బడ్జెట్ : అనూరాధ

ప్రజల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని శాసన మండలి విప్ పంచుమర్తి అనూరాధ అన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసిందని, అయినా సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు చేసిందని అన్నారు. పింఛన్ల పెంపు, దీపం-2 పథకాన్ని ఇప్పటికే అమలు చేశామని, మిగిలిన హామీలు త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు.

పోస్టులను క్రమబద్ధీకరించాలి

- సిఎస్‌కు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి లేఖ

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్స్‌లోని అవుట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది పోస్టులను క్రమబద్ధీకరించాలని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సిఎస్‌కు జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, కో-ఛైర్మన్ బి కాంతారావు, కోశాధికారి డి దయామణి బుధవారం లేఖ రాశారు. రాష్ట్రంలోని 191 గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్స్‌లో 1,633 మంది అవుట్‌సోర్సింగ్ బోధనా సిబ్బంది ఏడేళ్లుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్‌సి నుంచి అవుట్‌సోర్సింగ్ కేడర్ పోస్టులను మినహాయించి, ఆ పోస్టుల్లో పనిచేస్తున్నవారిని క్రమబద్ధీకరించాలని కోరారు. క్రమబద్ధీకరణలోపు ఈ పోస్టులను కాంట్రాక్టు రెసిడెన్షియల్ విధానంలోకి మార్చి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, 12 నెలలు వేతనం ఇవ్వాలని కోరారు. హాస్టల్ కన్వర్టెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (81)లో పిజిటిలను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

నీటిపారుదల, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఏదీ?

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర బడ్జెట్‌లో నీటిపారుదల, వ్యవసాయ రంగాలకు సరైన ప్రాధాన్యత కల్పించలేదని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. శాసనమండలిలో బడ్జెట్‌పై బుధవారం జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. నీటిపారుదల శాఖకు రూ.16,705 కోట్లు కేటాయించినప్పటికీ, ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టుకు కేవలం రూ.63 కోట్లు కేటాయించారన్నారు. 4 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తే ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని, బడ్జెట్‌లో కేవలం రూ.300 కోట్లు కేటాయించారని తెలిపారు. పల్నాడు జిల్లాలో వరికలపూడిశెల ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాలకు సాగునీరు, వంద గ్రామాలకు తాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నా, ఈ ప్రాజెక్టుకు కేటాయింపులు లేవన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు రూ.350 కోట్లతో అంచనాలు రూపొందించగా నిధులు కేటాయించలేదని చెప్పారు. రివైజ్డ్ బడ్జెట్‌లోనైనా వీటికి నిధులివ్వాలని కోరారు. మరోవైపు రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించలేదన్నారు. ఇందుకు రూ.10 వేల కోట్లకు పైగా అవసరమైతే, కేవలం రూ.వెయ్యి కోట్లే ఇచ్చారని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా, బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి ప్రస్తావన లేదన్నారు. కౌలు రుతు చట్టం కోసం సమావేశాలు పెట్టారని, సభలో ప్రవేశపెట్టలేదన్నారు. సిసిఎల్‌ఎ కార్డులు పొందిన కౌలు రైతులకు పంటపై

రుణాలు ఇచ్చే అంశం పరిశీలించాలన్నారు. ప్రస్తుతం రైతు అంటే కౌలు రైతులేనని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, బడ్జెట్‌లో దీని ప్రస్తావన లేకుండా చేశారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులకు స్టడీ సర్కిల్స్ ఏర్పాటుచేసి ఉచితంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతికి ప్రభుత్వం రూ.3,400 కోట్లు కేటాయించిందని, అయితే విభజన చట్టంలో రాజ్‌భవన్, శాసనసభ, సచివాలయం వంటి నిర్మాణాలకు కేంద్రం నిధులు మంజూరు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కేంద్రం ఇస్తున్న రూ.15 వేలకోట్లు రుణమా లేక గ్రాంటా అనే సందేహం నెలకొందన్నారు. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలలో పోస్టులను భర్తీ చేయాలన్నారు. 15 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారని, ఇందుకు అవసరమైన నిధులు ప్రభుత్వమే సమకూర్చాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో కొన్నిచోట్ల తాగునీరు, డ్రెయినేజీ పైపులైన్లు పక్కపక్కనే ఉండటం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వీటిని మార్చాలన్నారు. విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 16,347 పోస్టులను భర్తీ చేసేందుకు నవంబరు 6న నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించినా, ఇవ్వకపోవడానికి కారణం వెల్లడించాలని కోరారు.

అంతకముందు ఈ అంశంపై చర్చలో వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, పి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ పెంచలేదన్నారు. బడ్జెట్ బుక్‌లో గత ప్రభుత్వ అప్పులు రూ.6.40 లక్షల కోట్లుగా పేర్కొన్నారని, ప్రజలకు మాత్రం రూ.13 లక్షల కోట్లు అంటూ అసత్య ప్రచారం చేశారని తెలిపారు. టిడిపి ఎమ్మెల్సీలు వి చిరంజీవి, పి అనురాధ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో అధికార, విపక్ష సభుల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగాయి. ఈ సందర్భంగా మండలి ఛైర్మన్ కె మోషేను రాజు చర్చలో ఇతర సభ్యులు జోక్యం చేసుకోవద్దని సూచించారు. సభ్యులు మాట్లాడే సమయంలో సభాస్థానానికే చెప్పాలని సూచించారు.

బొబ్బిలిలో మద్యం షాపు వద్ద ధర్నా చేస్తున్న స్థానికులు, ఐద్వా, సిపిఎం నాయకులు

జనావాసాల మధ్య మద్యం షాపులొద్దు

- బొబ్బిలి, నరసాపురంలో ఆందోళనలు

ప్రజాశక్తి- బొబ్బిలి, నరసాపురం

జనావాసాల మధ్య మద్యం షాపులు వద్దని డిమాండ్ చేస్తూ విజయనగరం జిల్లా బొబ్బిలి, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో మహిళలు బుధవారం ఆందోళనకు దిగారు. నిబంధనల ఉల్లంఘణ పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బొబ్బిలిలోని మేదరబంద జంక్షన్లో ఏర్పాటు చేసిన వైన్ షాపును వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ ఆ మద్యం షాపు వద్ద, ఆ షాపును అద్దెకు ఇచ్చిన యజమాని ఇంటి వద్ద స్థానికులు ధర్నా చేశారు. ఐద్వా, సిపిఎం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. వెంటనే షాపును అక్కడి నుంచి తరలించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కె.పుణ్యవతి మాట్లాడుతూ జనావాసాల మధ్య మద్యం షాపు పెట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నిత్యం మహిళలు, పిల్లలు, వ్యాపారులతో రద్దీగా ఉండే చోట మద్యం షాపునకు ఎలా అనుమతులు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. మద్యం షాపును ఖాళీ చేయించాలని ఇంటి యజమానిని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని పీచుపాలెం రాజీవ్ నగర్ కాలనీలో నివాసాల మధ్య దుకాణం ఏర్పాటు చేయొద్దంటూ స్థానిక మహిళలు ఆందోళనకు దిగారు. రోడ్డుకడ్డంగా నిలబడి ఈ మేరకు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసన ప్రదర్శన నిర్వహించారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిల్ల నరసాయమ్మ కన్నుమూత

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ) : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిల్ల నరసాయమ్మ (95) బుధవారం కన్నుమూశారు. వయో భారంతో విజయవాడ వన్‌టౌన్ పాల ఫ్యాక్టరీ సమీపంలోని ఆమె స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. నరసాయమ్మకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో సాయుధ పోరాటం ద్వారా బ్రిటీష్ పాలకులను ఎదుర్కోవాలనే లక్ష్యంతో నరసాయమ్మ... తన భర్త సర్దార్ రాంపిల్ల సూర్యనారాయణతో కలిసి నగరంలోని పాల ఫ్యాక్టరీ వద్ద ఎదురుగా ఉన్న కొండపై బాంబులు తయారు చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం నరసాయమ్మ - సూర్యనారాయణ దంపతులపై కుట్ర కేసు పెట్టి అరెస్టు చేసింది. కొన్ని నెలలపాటు బ్రిటిష్ వారు ఆమెను జైలులో నిర్బంధించారు. స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ సలహా మండలిలో నరసాయమ్మకు స్థానం కల్పించారు. నరసాయమ్మ మృతి వార్త తెలియగానే విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సంతాపం తెలిపారు. నరసాయమ్మ అంత్యక్రియలు గురువారం ఉదయం జరగనున్నాయి. ఆమె భర్త సూర్యనారాయణ 15 ఏళ్ల క్రితమే చనిపోయారు.

రాంపిల్ల నరసాయమ్మ (పాతచిత్రం)

పెరిగిన పన్నుల ఆదాయం

- ఐదేళ్లలో రూ.28,321 కోట్ల పెరుగుదల
- కాగ్ నివేదికలో వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పన్నుల ద్వారా సమకూర్చుకునే ఆదాయం 28,321 కోట్ల రూపాయల మేర పెరిగింది. రాష్ట్ర శాసనసభకు సమర్పించిన కాగ్ నివేదికలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో సొంత పన్నుల ద్వారా 57,601 కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానాకు చేరగా, 2020-21లో ఆ మొత్తం కొంత తగ్గి 57,408 కోట్లకు పరిమితమైంది. కరోనా రక్కసి విరుచుకుపడటం దీనికి కారణంగా భావిస్తున్నారు. అయితే, ఆ మరుసటి సంవత్సరమే పన్నుల ఆదాయం 70,979 కోట్ల రూపాయలకు చేరింది. 2022-23లో 78,026 కోట్ల రూపాయలు, 2023-24లో 85,922 కోట్ల రూపాయలు సొంత పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరాయి. ఆ మేరకు ప్రజల మీద భారం పడింది. కేంద్రం నుండి పన్నుల వాటా రూపంలో వచ్చే మొత్తం కూడా 2021-22లో 35,386 కోట్ల రూపాయల నుండి 2023-24కు 45,711 కోట్ల రూపాయలకు పెరిగింది.

తగ్గుతున్న పెట్టుబడి వ్యయం

మరోవైపు అభివృద్ధికి అత్యంత కీలకమైన పెట్టుబడి వ్యయం తగ్గుతోంది. బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొంటున్న మొత్తానికి ఆచరణలో చేస్తున్న ఖర్చుకు పొంతన ఉండటం లేదు. 2019-20లో బడ్జెట్ ప్రతిపాదనల్లో 32,293 కోట్ల రూపాయల మొత్తాన్ని పెట్టుబడి వ్యయం కోసం కేటాయించగా, ఖర్చు చేసిన మొత్తం 12,242 కోట్ల రూపాయలు మాత్రమే! ఆ ఏడాది జిఎస్‌డిపిలో ఇది 4శాతం! 2020-21లో 29,908 కోట్ల రూపాయలు కేటాయించగా 18,975 కోట్ల రూపాయలు (1శాతం) ఖర్చు చేశారు. 2021-22లో 18,529 కోట్ల కేటాయింపులకు గాను 16,273 కోట్లు (22శాతం) 2022-23లో30,679 కోట్ల రూపాయలకు గాను 7,244 కోట్లు (10శాతం) 2023-24లో 27,3908 కోట్ల రూపాయలకు గానూ 23,330 కోట్లు (9శాతం) పెట్టుబడి వ్యయంగా ఖర్చు చేశారు.

కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తప్పుడు ప్రకటనలు ఇవ్వకూడదు

- మౌలిక సదుపాయాలు కచ్చితంగా ఉండాలి
- మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కోచింగ్ రంగంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించడం, పారదర్శకతను కొనసాగించడం కోసం, తప్పుదారి పట్టించే ప్రకటనల సమస్యను పరిష్కరించడానికి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. కోచింగ్ సెక్టార్‌లో తప్పుదోవ పట్టించే ప్రకటనల నివారణకు తీసుకోవాల్సిన చర్యల కోసం అప్పటి సిసిపిఎ చీఫ్ కమీషనర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్, ట్రైనింగ్, విద్యా మంత్రిత్వ శాఖ, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్ఎల్‌యూ) ఢిల్లీలతో కమిటీ ఏర్పాటు చేసింది.

తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు

- కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తప్పుడు ప్రకటనలు ఇవ్వడం నిషేధం. అందించే కోర్సులు, వాటి వ్యవధి, ఫ్యాకల్టీ అర్హతలు, ఫీజులు, రీఫండ్ విధానాలు. ఎంపిక రేట్లు, విజయ కథనాలు, పరీక్ష ర్యాంకింగ్‌లు, ఉద్యోగ భద్రత వాగ్దానాలు, హామీ ఇస్తూ అడ్మిషన్లు, అధిక పరీక్ష స్కోర్లు, హామీ ఎంపికలు లేదా ప్రమోషన్లు వంటి నిషేధిస్తున్నాం.
- నాణ్యత ప్రమాణాల గురించి తప్పుదారి పట్టించే ప్రాతినిధ్యాలు ఖచ్చితంగా నిషేధం. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తమ మౌలిక సదుపాయాలు, వనరులు, సౌకర్యాలను ఖచ్చితంగా సూచించాలి.
- కోచింగ్ సెంటర్‌లు విద్యార్థుల పేర్లు, ఫోటోలు లేదా టెస్టిమోనియల్‌లను వారి రాతపూర్వక అనుమతి లేకుండా ప్రకటనలలో ఉపయోగించకూడదు. ముఖ్యంగా విద్యార్థి విజయం సాధించిన తరువాత మాత్రమే ఈ సమ్మతిని పొందాలి. ఒత్తిడిని తగ్గించడానికి ఈ నిబంధన ఉద్దేశించబడింది.
- కోచింగ్ సెంటర్‌లు ప్రకటనలలో విద్యార్థి ఫోటోతో పాటు పేరు, ర్యాంక్, కోర్సు వివరాలు వంటి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి. కోర్సుకు విద్యార్థి ఫీజు చెల్లించారా? లేదా? అనేది కూడా స్పష్టంగా పేర్కొనాలి. ఆకర్షణీయమైన ప్రకటనతో తప్పుదారి పట్టించకుండా చూసుకోవాలి.
- పరిమిత సీట్లు వంటి తప్పుడు అంశాలు, విద్యార్థులను తక్షణ నిర్ణయం తీసుకునేలా ఒత్తిడి చేయడం వంటివి ఉండకూడదు.
- ప్రతి కోచింగ్ సెంటర్, నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉండాలి. తద్వారా విద్యార్థులు తప్పుదారి పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వ్యాపార పద్ధతులకు సంబంధించి ఆందోళనలు, ఫిర్యాదులను సులభంగా లేవనెత్తవచ్చు.
- విద్యార్థులు తరచూ కోచింగ్ సెంటర్‌లతో కుదుర్చుకునే అన్యాయమైన ఒప్పందాల సమస్యను పరిష్కరించడానికి మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కోచింగ్ సెంటర్లలో నమోదు చేసుకునేటప్పుడు చాలా మంది విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని తొలగించడానికి ఈ నిబంధన ఉద్దేశించబడింది.
- ఈ మార్గదర్శకాల్లో ఏదైనా ఉల్లంఘన జరిగితే, వినియోగదారుల రక్షణ చట్టం- 2019 ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. నేరస్థులపై జరిమానాలు విధిస్తారు. జవాబుదారీతనాన్ని నిర్ధారించడం, అటువంటి మోసపూరిత సంఘటనలు తదుపరి జరగకుండా నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంది.

కళాజాతలో మాట్లాడుతున్న తిరుపతయ్య

ప్రైవేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టొద్దు

- ప్రభుత్వ రంగ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర
- సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ప్రయివేట్ రంగ సంస్థల్లో ప్రజలు పెట్టుబడులు పెట్టొద్దని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య సూచించారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఆ సంఘం జోనల్ 13వ మహాసభ బెంగళూరులో జరుగుతున్న సందర్భంగా "ప్రజాధనం-ప్రజా వినియోగం కోసం" అనే నినాదంతో హైదరాబాద్ నుంచి చేపట్టిన కళాజాతా బుధవారం కర్నూలు చేరుకుంది. ఈ సందర్భంగా కర్నూలు సి క్యాంప్ సెంటర్‌లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ కర్నూలు యూనిట్ కార్యదర్శి ఆర్ సునీయ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో తిరుపతయ్య మాట్లాడారు. కేంద్రానికి ఎల్ఐసి రూ. లక్షల కోట్ల నిధులను సమకూరుస్తోందని, ఎల్ఐసి ద్వారా ప్రతి ఏడాది రూ. రెండున్నర లక్షల కోట్లు చెల్లిస్తోందని తెలిపారు. అలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ రంగాలు బలపడాలంటే ప్రజలు వాటిలో పొదుపు చేయాలని, అందుకు ఉద్యోగాలు అవసరమని, దేశంలో ఉద్యోగ కల్పన నానాటికీ పడిపోతోందని చెప్పారు. సామాజికంగా వెనుకబడిన వాళ్లకు కనీసం నాలుగో తరగతి ఉద్యోగాలు కూడా లేకుండా చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోందన్నారు. నాలుగో తరగతి ఉద్యోగాల కోసం విపక్షాలు మాత్రమే పోరాడుతున్నాయని చెప్పారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆస్తులు కాపాడుకోవడం ప్రజల బాధ్యతన్నారు. ప్రజల కష్టార్జితాన్ని ఎల్ఐసి, బ్యాంకులు, జిఐసి రంగాల్లో దాచుకుంటున్నారని, దీనిని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని, ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టడం ప్రజలందరి బాధ్యత అని తెలిపారు. రైతులు నష్టపోయినప్పుడు పరిహారం రూపంలో ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు ఆదుకుంటున్నాయని, ప్రైవేట్ బీమా సంస్థలు రైతులను కొల్లగొడుతున్నాయని వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి మాట్లాడుతూ.. ఎల్ఐసిని రక్షించుకోవడం కోసం ప్రజలందరూ అండగా నిలబడాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్ పాటి, మెడికల్ యూనియన్ నాయకులు వెంకట్, రైతు సంఘం నాయకులు శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, సిఐటియు నాయకులు నరసింహులు... కళాజాతకు మద్దతుగా మాట్లాడారు. కళాజాతా కన్వీనర్ సుజాత ఆధ్వర్యంలో కళాజాతా బృంద సభ్యులు గేయాలు, నాటికలతో ఆలోచింపజేశారు.

యువత అభివృద్ధికి పెద్దపీట

- శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యువత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బంగారు బాటలు వేస్తోందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. క్రీడా వికాసానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఏ రంగంలోనైనా క్రీడాకారులు రాణించేలా ప్రభుత్వం యువతను ప్రోత్సహిస్తుందని చెప్పారు. క్రీడాంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న డబ్బంతా దోచుకుని క్రీడాకారులకు ద్రోహం చేశారని తెలిపారు. ఐటిశాఖ మంత్రి లోకేష్ అమెరికా పర్యటన వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. అతి త్వరలో 16,347 టీచర్, 6,100 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయబోతున్నామని తెలిపారు. పాఠశాల క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులను ముందుగానే లోకేష్ పంపిణీ చేశారని చెప్పారు.

గ్రీవెన్స్ నిర్వహణ

శాప్ ఛైర్మన్ రవి నాయుడు, ఆర్గానిక్ ప్రోడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శ్వావల దేవదత్ టిడిపి కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ సమస్యలు, వినతులపై వచ్చిన అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వెంటిలేటర్ నుంచి ఐసియులోకి రాష్ట్రం

- బడ్జెట్‌పై చర్చ ప్రారంభంగా ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని సిఎం చంద్రబాబు ప్రస్తుతం ఐసియులోకి మార్చారని, తరువాత సాధారణ రోగిగా డిశ్చార్జి చేయిస్తారని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బుధవారం శాసనసభలో చర్చ ప్రారంభమైంది. తొలుత కూన రవికుమార్ చర్చను ప్రారంభించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి విధ్వంసకర పాలన చేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కెఆర్ నాగేశ్వరరెడ్డి అన్నారు. వైసిపి హయాంలో ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.23 వేల కోట్ల వరకు బకాయిలు పెట్టారని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దాలని ఆదోని ఎమ్మెల్యే వి పార్థసారథి అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. టూరిజానికి ప్రాధాన్యత ఇచ్చారని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇది సమతుల బడ్జెట్ అని పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్ కొనియాడారు. ఉచిత బస్సు పథకంపై పూర్తిస్థాయి అధ్యయనం చేశాకే ముందుకెళ్లాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఐదు నెలల పాలనలో ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం వచ్చిందని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేదిగా బడ్జెట్ ఉందని పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు తెలిపారు. అన్నదాతకు అండగా బడ్జెట్ ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మల జయకృష్ణ తెలిపారు.

భూ కబ్జా, హత్యయత్నం కేసులో వైసిపి నేత గౌతంరెడ్డిపై కేసు

- సుపారీ గ్యాంగ్‌లో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ

వైసిపి నాయకులు, ఎపి ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ పూనూరు గౌతంరెడ్డిపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. తన ఇంటి సమీపంలోని కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని కబ్జా చేసి, ఆ స్థల యజమానిని చంపేందుకు సుపారీ మాట్లాడుకుని హత్యాయత్నం చేసినట్లు నమోదైన కేసులో నలుగురిని విజయవాడ సత్యనారాయణపురం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా పి.గౌతంరెడ్డితోపాటు మరో ఐదుగురు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సత్యనారాయణపురం సిఐ బాలరాజాజి కథనం ప్రకారం... సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డులో అత్యంత విలువైన స్థలం వ్యవహారంలో స్థల యజమాని ఉమామహేశ్వరరావు శాస్త్రికి, పూనూరు గౌతంరెడ్డికి మధ్య 2017 నుంచి వివాదాలు, కోర్టు కేసులు నడుస్తున్నాయి. ఈ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా స్థల యజమాని శాస్త్రిని అడ్డు తొలగించుకోవాలనే ఆలోచనతో ముగ్గురు మధ్యవర్తిత్వం ద్వారా నలుగురు సుపారీ గ్యాంగ్‌ను రూ.20 లక్షలకు గౌతంరెడ్డి మాట్లాడుకున్నారు. ఈ నెల 6న సుపారీ గ్యాంగ్ సత్యనారాయణపురంలోని శివాలయం వీధిలో నివాసం ఉంటున్న స్థల యజమాని ఉమామహేశ్వర శాస్త్రి ఇంటికెళ్లి తీవ్రంగా కొట్టింది. ఆ గ్యాంగ్ నుంచి ఆయన తప్పించుకుని సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి మొత్తం 9 మందిలో నలుగురిని యర్రకట్ట సెంటర్లో అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన లారీ క్లీనర్ గడ్డం వినోద్, జగ్గయ్యపేటకు చెందిన చికెన్ షాపు వర్కర్ తాళ్లూరి గణేష్, డ్యాన్సర్ దేవళ్ల వంశీ, తాపీమేస్త్రీ ఉప్పుతల అశోక్ ఉన్నారు. సుపారీ గ్యాంగ్‌లోని వీరంతా స్నేహితులని, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న గౌతంరెడ్డితోపాటు విజయవాడకు చెందిన బండ శ్రీను, పురుషోత్తం, చిల్లకల్లుకు చెందిన పృథ్వీరాజ్, అనిల్ పరారీలో ఉన్నారని తెలిపారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 16.11.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 26-25-29, 1st Floor, Gnavoluvari Street, Gandhi Nagar, BRTS Junction, Vijayawda - 520003. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

PORANKI ARVOG BRANCH : PORA-93718.
VIJAYWADA ARVOG BRANCH :
VIJA-56994, VIJA-19856, VIJA-11898, VIJA-62761.

More Details, Please Contact :
Pappuru Nagaraju, Mobile : 9704755679

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

మంగళగిరి బ్రాంచ్, డి.నెం.ఎఫ్-427 & 428, 1వ అంతస్తు, అంకమాస్ ప్లాజా, తెనాలి రోడ్డు, మంగళగిరి-522503
CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్ నెం : 08645-234589

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
1) శ్రీ ముల్పూరు రమేష్ బాబు, తండ్రి. ముల్పూరు సుబ్బారావు, డోర్ నెం.8-67, జంపని గ్రామం, గుంటూరు-522261.
2) శ్రీ లేటు ముల్పూరు సుబ్బారావు, తండ్రి. యేసుబ్, డోర్ నెం.8-67, జంపని గ్రామం, గుంటూరు-522261.

మీలో **శ్రీ ముల్పూరు రమేష్ బాబు గారు** ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **మంగళగిరి బ్రాంచ్** నుండి **గృహఋణ** సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతా లో **తేది.29.10.2024** నాటికి **రూ.5,56,873/- (అక్షరాల ఐదు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల డెబ్భై మూడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ : గుంటూరు, వేమూరు మండలం, జంపని గ్రామం వద్ద గల, జంపని - ముల్పూరు రోడ్డు, మెయిన్ రోడ్డు, డి.నెం.372/2 నందు విస్తీర్ణం 66 చ॥గ॥లులోని డోర్ నెం.8-67 తో ఉన్న ఇల్లు. **హద్దులు : తూర్పు :** సర్కార్ బజార్ రోడ్డు 33 అ॥లు, **పడమర :** వేల్పుల అన్నమ గారి స్థలం, **ఉత్తరం :** పంచాయితీ బజార్, **దక్షిణం :** జంపని పాల్ ప్రసాద్ గారి స్థలం.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **తేది.29.10.2024 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది.** ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.06.11.2024** నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 13.11.2024
ప్రదేశం : మంగళగిరి

సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

nido HOME FINANCE

(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీసు : టవర్-3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400 070.
రీజినల్ ఆఫీసు : 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట్, హైదరాబాద్-500 016.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) ఆర్డినెన్స్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది : 09.03.2024 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, **చంద్రకళ రవ్వ (ఋణగ్రహీత) & రవ్వ మధుసూధన్ రావు (సహ-ఋణగ్రహీత)** లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో పేర్కొన్న మొత్తాలు **రూ. 29,35,845.62 పై.లు (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల నలభై ఐదు మరియు అరవై రెండు పైసలు)** లను తిరిగి చెల్లించవలసిందిగా సదరు ఋణగ్రహీతలను కోరబడినది. సదరు ఋణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **12 నవంబర్ 2024న భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.**

ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, మొత్తాలు **రూ.29,35,845.62 పై.లు (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల నలభై ఐదు మరియు అరవై రెండు పైసలు)** లను, **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై ఋణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి యొక్క షెడ్యూలు

వైఎస్ఆర్ తడిగడప మున్సిపాలిటీ, పెనమలూరు మండలం, 521134 వద్ద ఆర్.ఎస్.నం.25/4, శ్రీసాయి టవర్స్, 400.88 చ.గ.ల విస్తీర్ణం, అసెస్మెంట్ నం.4600, పాత డోర్ నం.9-24, ప్రస్తుత డోర్ నం.8-2, 3వ అంతస్తులోని ఫ్లాట్ నం.టి-ఎఫ్4 యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : ఉత్తరం :** మహ్మద్ అబ్దుల్ ఖాలీద్ ఆస్తి- 111.6 అ.లు, **దక్షిణం :** మునగపాటి ఇంద్ర ఆస్తి-114.0 అ.లు, **తూర్పు :** మేడసాని జగన్‌మోహన రావు ఆస్తి-32.0 అ.లు, **పడమర :** 30' అ.ల వెడల్పు రోడ్డు-32.0 అ.లు.

పై సదరు నాలుగు సరిహద్దుల్లో 400.88 చ.గ.లు లేదా 335.175 చ.మీ.ల విస్తీర్ణపు సైటులో ఏదైతే 1/15వ విడదీయలేని భాగం 26.725 చ.గ.లు లేదా 22.345 చ.మీ.ల సైటు.

ఫ్లాట్‌కు సరిహద్దులు : ఉత్తరం : ఉమ్మడి దారి, **దక్షిణం :** ఒపెన్ టు స్కై, **తూర్పు :** ఫ్లాట్ నం.టిఎఫ్-3, **పడమర :** ఒపెన్ టు స్కై.

పై సదరు నాలుగు సరిహద్దుల్లో ఫ్లాట్ యొక్క ప్లింత్ ఏరియా 877.266 చ.అ.లు, ఉమ్మడి ఏరియా 30 చ.అ.లు, పార్కింగ్ ఏరియా 20 చ.అ.లు మరియు దానిలో ఈజిమెంట్ హక్కులన్నింటితో.

ప్రదేశం : విజయవాడ
తేది : 12.11.2024

సం/- అధీకృత అధికారి, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరుపున, (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరుగలది)

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

మంగళగిరి బ్రాంచ్, డి.నెం.ఎఫ్-427 & 428, 1వ అంతస్తు, అంకమాస్ ప్లాజా, తెనాలి రోడ్డు, మంగళగిరి-522503
CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్ నెం : 08645-234589

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
1) శ్రీ గోడి గౌతమ్, తండ్రి. వెంకటేశ్వర రావు గోడి, డోర్ నెం.43-106/1-53/ఎ-3ఎఫ్-401, అల్లూరి సీతారామరాజు రోడ్డు, విజయ దుర్గ హైట్స్, ఇందిరా నాయక్ నగర్; విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015.
2) శ్రీమతి గోడి వైకుంఠ లక్ష్మీ, భర్త. వెంకటేశ్వర రావు గోడి, డోర్ నెం.43-106/1-53/ఎ-3ఎఫ్-401, అల్లూరి సీతారామరాజు రోడ్డు, విజయ దుర్గ హైట్స్, ఇందిరా నాయక్ నగర్; విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015.

మీలో **శ్రీ గోడి గౌతమ్ గారు** ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **మంగళగిరి బ్రాంచ్** నుండి **గృహఋణ** సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతా లో **తేది.29.10.2024** నాటికి **రూ.31,62,619/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల అరవై రెండు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ : ఎన్‌టిఆర్ జిల్లా, ఎస్‌ఆర్‌ఓ విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విజయవాడ గ్రామం పోర్షన్ వద్ద గల సర్వే నెం.59/1హెచ్ నందు విస్తీర్ణం 172.59 చ॥గ॥లులోని నివాసయోగ్యమైన భూమి. **హద్దులు : తూర్పు :** గారపాటి సుబ్బారావు గారి ఆస్తి, **పడమర :** కెవిఎస్ శాస్త్రి గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** ఇతరులు యొక్క ఆస్తి.

షెడ్యూలు-బి : ఎన్‌టిఆర్ జిల్లా, ఎస్‌ఆర్‌ఓ విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విజయవాడ గ్రామం పోర్షన్ వద్ద గల ఆర్.ఎస్.నెం.59/1హెచ్ నందు విస్తీర్ణం 172.59 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 28 చ॥గ॥లు లేదా 23.41 చ॥మీ॥లు స్థలం నందు ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లుతో కామన్ ఏరియాలతో కలిపి, 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో శ్రీ సాయి రెసిడెన్సీ యొక్క 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.301 నకు **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** కామన్ కారిడార్ & లిఫ్ట్.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **తేది.29.10.2024 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది.** ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.06.11.2024** నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 13.11.2024
ప్రదేశం : మంగళగిరి

సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

అప్పులపై అబద్ధాలు చెప్పారు

- అవి బయటపడతాయనే బడ్జెట్‌ను జాప్యం చేశారు
- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి ఎన్నికల ముందు చెప్పిన అబద్ధాలు బయటపడతాయనే ఇంతకాలం బడ్జెట్ పెట్టకుండా కాలం గడిపారని వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఒక పథకం ప్రకారం వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులపై దుష్ప్రచారం చేశారని తెలిపారు. దీంతో పాటు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లంటూ ఎన్నో వాగ్దానాలు చేశారని అన్నారు. బడ్జెట్ పెడితే అప్పులపై వాస్తవాలు చెప్పాల్సివస్తుందని, అదే విధంగా హామీలు నెరవేర్చాల్సి ఉంటుందని అన్నారు. అవి రెండు చేయడం ఇష్టంలేకే బడ్జెట్‌ను జాప్యం చేశారని అన్నారు. ఏ ప్రభుత్వం అయినా అప్పులు చేస్తుందని, జిఎస్‌డిపిలో కొంత శాతం మేర 3.5 శాతం అప్పులు చేస్తారని, అంతకుమించి తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం దిగిపోయేనాటికి అప్పులు రూ.6.46 లక్షల కోట్లు ఉంటే రూ.14 లక్షల కోట్లని ప్రచారం చేశారని తెలిపారు. ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అసలు వాస్తవం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో ఏటా 19.54 శాతం అప్పులు పెరిగాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో 15.61 శాతమే పెరిగాయని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం రెండేళ్లు కోవిడ్‌ను ఎదుర్కొన్నా సిఎజిఆర్ 15.61 శాతం నమోదైందని పేర్కొన్నారు. 2019లో చంద్రబాబు దిగిపోయేనాటికి వేలకోట్ల బకాయిలు పెడితే వైసిపి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. విద్యుత్ రంగం కూడా అప్పుల పాలైందని అన్నారు. అధికారంలోకి వచ్చి ఆరునెలల కాలంలోనే విద్యుత్ ఛార్జీల మోత మోగించారని అన్నారు. ఇప్పుడు రూ.6000 కోట్లు వేశారని, మరో రూ.11 వేల కోట్లు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేశారని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఆరునెలల్లో రాష్ట్ర సంపద ఏమీ పెరగలేదని, ఏమీ తగ్గిందని పేర్కొన్నారు. మద్యం షాపులు తమ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిపిస్తే ఇప్పుడు సిండికేట్‌తో నడిపిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు చేస్తున్న మోసాలపై 420 సెక్షన్ కింద కేసు పెట్టాలని ట్వీట్ చేస్తున్నారని, దీన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ షేర్ చేస్తున్నారని అన్నారు. అరెస్టు చేయాలనుకుంటే ముందు తాను అరెస్టు అవుతానని అన్నారు.

'108' ఉద్యోగులతో చర్చలు

- ప్రభుత్వాన్ని కోరిన షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడే 108 వాహనాల ఉద్యోగుల డిమాండ్లు న్యాయబద్ధంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే వారిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల కోరారు. అత్యవసర పరిస్థితిలో ప్రాణాలను కాపాడాల్సిన ఈ వాహనాల వ్యవస్థను ప్రతీ కార రాజకీయాలకు వాడుకుంటున్నారంటూ 'ఎక్స్'లో బుధవారం వెల్లడించారు. ఈ వాహనాల్లో డీజిల్ పోయకుండా, వైద్య పరికరాలు లేకుండా, మరమ్మతులు చేయించకుండా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఇందుకు నిదర్శనం గత నెలలో 140 వాహనాలను ఆపడం ఏంటని ప్రశ్నించారు. 90 వాహనాలు ఇప్పటికే మరమ్మతులకు లోనైనా పట్టించుకోలేదన్నారు. దేశంలో ఎన్నో రాష్ట్రాలకు 108 వాహనాల వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు మారిన ప్రతిసారి గ్రహణం పడుతోందని తెలిపారు. వ్యవస్థను పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారన్నారు.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖా కార్యాలయం : # 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520 012.

ఇ-వేలం విక్రయ నోటీసు

(ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/సాధారణ ప్రజలకు) (సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9 (1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న ఋణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు & చిరునామా : 1) మా క్రియేషన్స్, డో.నం.9-79-9, ధర్మపురి వారి వీధి, హిందూ స్కూల్ వద్ద, కొత్తపేట వార్డు-1, విజయవాడ-520002. 2. గెహ్లాట్ నందిని, డో.నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడేపల్లి, గుంటూరు-522501. 3. భవర్లాల్ గెహ్లాట్ (మరణించిన వారి ద్వారా చట్టపరమైన వారసులు), డో.నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడేపల్లి, గుంటూరు-522501. ఎ) గెహ్లాట్ నందిని (చట్టపరమైన వారసులు), డో.నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడేపల్లి, గుంటూరు-522 501.
ఖాతా నం.: 3461051, పూర్తి బకాయి మొత్తాలు : 13-11-2024 నాటికి రూ.39,55,230/- (ముప్పై తొమ్మిది లక్షల యాభై ఐదు వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే). **సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవేని ఋణభారాల వివరాలు :** ..... నిల్.

స్థిర రెసిడెన్షియల్ ఆస్తి వివరాలు

ఆస్తి షెడ్యూల్ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారర్స్ కార్యాలయం, తాడేపల్లి మండలం, తాడేపల్లి మున్సిపల్ ఏరియా పరిధిలోని తాడేపల్లి రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ బేరింగ్ డో.నం.210, బ్లాక్ నం.1, డో.నం.1-57 వద్ద మొత్తం విస్తీర్ణం 137.14 చ.గ.లు. ఉన్న **హద్దులు : ఉత్తరం :** మార్గం 30.0 అ.లు., **దక్షిణం :** సైట్ మార్గం 4.0 అ.లు., **తూర్పు :** ఉయ్యాల సరోజిని 1 అ.లు. వెడల్పు పై కప్పు నీరు పడే ప్రదేశం 20.6 అ.లు., **పడమర :** బొజ్జగని మేరీ ఆస్తి 41.0 అ.లు. **ఈ సరిహద్దుల 137.14 చ.గ.లు. లేదా 114.66 చ.మీ.లు. సైట్ తో గ్రౌండ్, ఒకటవ అంతస్తుల ఆర్‌సిసి భవనం మరియు దానిపై అన్నీ సౌలభ్య హక్కులు.**

రిజర్వు ధర	బయానా మొత్తం	బిడ్ పెంపుదల మొత్తాలు	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డికు చివరి తేది మరియు సమయం
Rs.48,68,991/-	Rs.4,86,899/-	Rs.1,00,000/-	26-11-2024 at 11 AM to 12 Noon	25-11-2024 up to 06:00 p.m

టెండరు కం వేలం అమ్మకపు నియమాలు మరియు నిబంధనలు : 1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ **https://www.vehicleduniya.com** లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది. **2.** ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా www.vehicleduniya.com తో (https://www.bankeauctions.com తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. 1) ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ; 2) పాన్ కార్డ్ యొక్క కాపీ; 3) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (కెవైసి) అనగా. ఓటరు ఐడి కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-2 మరియు 3 యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయడం (వెబ్ పోర్టల్ www.vehicleduniya.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు: అప్పుడు సరిగ్గా పూరించిన తర్వాత మరియు సంతకం చేయడం కూడా అవసరం. లానిగ్ ఐడి మరియు పాస్‌వర్డ్ నెలకొల్పుట, డేటా అప్‌లోడింగ్‌చేయుట, బిడ్ పత్రాలు సమర్పించుట, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్‌పై శిక్షణ/డిమానుస్ట్రేషన్ మొ॥వాటిలో కావలసిన సహకారానికి సంప్రదించండి: **మెసెర్స్.ఆర్‌ఎఫ్‌సి వెహికల్ దునియా ప్రైవేట్ లిమిటెడ్, పి3/56 పిడిఎఫ్ ఫేజ్ 2 గుర్గావ్ హర్యాణ-122001, ఇమెయిల్ ఐడి:** property@vehicleduniya.com, **సపోర్ట్ హెల్ప్‌లైన్ నంబర్లు : ప్రతాప్ సింగ్ రాజ్‌పూత్,** pratap@vehicleduniya.com, 8860426010, yogesh@vehicleduniya.com 9109689799. **3.** వేలంలో ఉంచబడిన ఆస్తులను మరియు శాఖను సందర్శించాలని మరియు ఛార్జీలు, భారాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని పొందాలని అతను ఉద్దేశించిన బిడ్డరుదారులు సూచించబడ్డారు. కొనుగోలుదారు తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా మూడవ పక్ష ప్రయోజనాలను నిర్ధారించుకోవాలి మరియు అన్ని అంశాలలో తనను తాను/ఆమె/తనను తాను సంతృప్తి పరచుకోవాలి. ఆస్తి పన్నులు, విద్యుత్ బకాయిలు మరియు ఏదైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తికి జోడించబడి ఉంటే, వాటిని విజయవంతమైన బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారు(లు) నిర్ధారించి చెల్లించాలి. బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారు(లు) బిడ్‌లను సమర్పించే ముందు, పైన పేర్కొన్న వాటికి సంబంధించి మరియు పైన పేర్కొన్న ఆస్తి/ఆస్తులకు సంబంధించిన ఇతర సంబంధిత వివరాలకు సంబంధించి తమ స్వంత ఆసక్తితో తనను/ఆమెను/తానే సంతృప్తి చెందాలని అభ్యర్థించబడ్డారు. **4.** ఉద్దేశించిన బిడ్డర్లు వేలం కోసం వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కొరకు వేలం వేస్తున్నట్లు లిఖితపూర్వకంగా ఒక ప్రకటన ఇవ్వాలి. అధీకృత వ్యక్తిని అనుమతించలేదు. **5.** ఉద్దేశించిన బిడ్డర్‌లు తమ బిడ్‌లను మేనేజర్, మెసెర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, భవానిపురం, విజయవాడ-520012 పొందవచ్చు. వేలం వేదిక :76-8-10/1, ఎఫ్.నం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, భవానిపురం, విజయవాడ-520012. **6**. మెసెర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు సంబోధించిన సీల్డ్ ఎన్వలప్‌లలో సూచించిన టెండర్ ఫారమ్‌లో, రిజర్వ్ ధరలో 10 శాతం ఇఎమ్‌డి కోసం పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సమర్పించాలి. "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" కొరకు 25-11-2024న సాయంత్రం 6 గంటలలోపు లేదా టెండర్-కమ్-వేలం విక్రయానికి అనుకూలంగా డ్రాని చేయడం ద్వారా తెలియజేయబడింది. **7.** ఆస్తి మరియు ఇతర వివరాల తనఖీ కొరకు, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012 - సిహెచ్.శ్రీనివాసరావు (9963928773), రాఘవేంద్ర (9848102103), మహమ్మద్ ఖాసీం (7386748107) మరియు చింతపల్లి సతీష్ (9000249815) సంప్రదించగలరు "ఎక్కడ ఉన్నాయో" మరియు "ఏమి ఉన్నాయో" ఆధారంగా ఆస్తులు విక్రయించబడతాయి. **8.** టెండర్-కమ్-వేలం విక్రయం 26-11-2024న ఉదయం 10:30 గం.కు ఉద్దేశించిన బిడ్డర్‌ల సమక్షంలో సీలు చేయబడిన టెండర్‌లు తెరవబడతాయి. సాధారణంగా క్లోజ్డ్ టెండర్ల ద్వారా అదే జరిగినప్పటికీ, అధీకృత అధికారి తన స్వంత అభీష్టానుసారం, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్‌ను కోట్ చేయాలనుకునే ఆసక్తిగల బిడ్డర్‌ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చు. ఒక ఈవెంట్, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి విక్రయం ఇవ్వబడుతుంది. అయితే, విక్రయం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది. **9.** విజయవంతమైన బిడ్డర్ సేల్ మొత్తంలో 25% (చెల్లించిన ఇఎమ్‌డితో సహా) వెంటనే అదే రోజున లేదా తర్వాత పని దినం కంటే అమ్మకం పూర్తయిన తర్వాత మరియు 75% బ్యాలెన్స్ మొత్తాన్ని ధృవీకరించిన అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అది తిరిగి చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్, పైన పేర్కొన్న మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లింపు చేయడంలో విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్ పరిగణించబడతారు మరియు విక్రయాన్ని పూర్తి చేయడానికి అర్హులు. **10.** ఇక్కడ నిర్దేశించిన కాల పరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది. **11.** విజయవంతమైన కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైనవి వంటి రవాణా కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను చట్టం ప్రకారం వర్తించవచ్చు. **12.** విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే, ప్రభుత్వం, ప్రభుత్వ బాధ్యతలు మరియు స్థానిక సంస్థలకు చెల్లించాలి. **13.** అధీకృత అధికారికి టెండర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను బిడ్ చేయడానికి మరియు ఏ కారణం చెప్పకుండానే వేలాన్ని మార్చడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి మరియు ఎటువంటి కారణం చూపకుండా విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకానికి సంబంధించిన షరతులను సవరించడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది.

ప్రదేశం : తాడేపల్లి, తేది : 13.11.2024
సం/- అధీకృత అధికారి, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

'ఆర్చరీ'లో బంగారు పతకాలు

- బాలికల విభాగంలో ఎపి ఓవరాల్ ఛాంపియన్ షిప్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ 'ఆర్చరీ'లో రాష్ట్ర విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి భానుమూర్తి వెల్లడించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 68వ జాతీయ స్కూల్ గేమ్స్ ఈ నెల 11, 12 తేదీల్లో గుజరాత్‌లోని నడియాడ్‌లో జరిగాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-17 విభాగంలో బాలుర, బాలికల విభాగంలో బంగారు పతకాలు సాధించినట్లు వెల్లడించారు. ఆర్చరీ కాంపౌండ్ రౌండ్ బాలికల టీం విభాగంలో పశ్చిమ గోదావరి జిల్లా విద్యామంలోని భీమవరం విద్యాధరణ పబ్లిక్ స్కూల్ 11వ తరగతి విద్యార్థిని మాదల సూర్య హంసిని, పశ్చిమ గోదావరి జిల్లా పెద అమిరంలోని బెర్రీ హైస్కూల్ 12వ తరగతి విద్యార్థిని కె సుష్మిత, పదోతరగతి విద్యార్థిని స్మృతి వేగేసిన, విజయవాడలోని కార్నర్‌స్టోన్ నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పదో తరగతి విద్యార్థి రిషి కీర్తన బంగారు పతకాలు సాధించారని తెలిపారు. ఆర్చరీ కాంపౌండ్ రౌండ్ 1, 2వ 50 మీటర్ల విభాగం, వ్యక్తిగత ఓవరాల్ విభాగంలో మాదల సూర్య హంసిని, బాలురు 25 60 మీటర్ల విభాగం, ఓవరాల్ వ్యక్తిగత విభాగంలో నెల్లూరు జిల్లా సైదాపురంలోని సిలికాన్ స్టేట్ ఆఫ్ సైన్స్ జూనియర్ కళాశాల విద్యార్థి కొండపాటి ధర్మేష్ జత్య బంగారు పతకాలు సాధించారని వివరించారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు, క్రీడాకారులను, టీమ్ కోచ్, మేనేజర్లు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపినట్లు వెల్లడించారు.

నటుడు పోసానిపై ఫిర్యాదు

- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సినీ నటుడు పోసాని కృష్ణమురళీ సోషల్ మీడియాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను అసభ్య పదజాలంతో దూషించడాన్ని నిరసిస్తూ పల్నాడు జిల్లా నరసరావుపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ హైమారావుకు టిడిపి నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ మాట్లాడుతూ.. వైసిపి అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారని, టిడిపి కూటమి ప్రభుత్వాన్ని అసూయతో నటుడు పోసాని అవాకులు, చెవాకులు పేలడం సరికాదన్నారు. పోసానిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఫిర్యాదు అందజేసిన వారిలో టిడిపి లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అలీ బాషా, తెలుగు యువత జిల్లా కార్యదర్శి అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ, న్యాయవాదులు పి.చక్రపాణి, సురేష్ టిడిపి నాయకులు ఉన్నారు.

అలవెన్సులు చెల్లించాలి

- పిటిడి కమిషనర్‌కు ఎపి పిటిడి వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నైట్ అవుట్, డే అవుట్ అలవెన్స్‌లు, ఇన్సెంటివ్‌లు, టిఎ బిల్లులు ఇతర అలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ (ఆర్‌టిసి) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఎపి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కమిషనర్ అండ్ ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు ఫెడరేషన్ నేతలు వినతిపత్రం అందజేశారు. 1/2019 సర్క్యులర్‌ను విధిగా అమలు చేయాలని, జిఓ నెంబరు 70, 71ను సమానంగా మార్చాలని, ట్రాఫిక్ సిబ్బందిపై స్ట్రింగ్ డ్యామేజ్, టైర్ డ్యామేజ్, యుటిఎస్ టిమ్ డ్యామేజీలపై రికవరీలు చేయడాన్ని ఆపాలని కోరారు. అన్ని కేటగిరీల్లో ప్రమోషన్స్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కమిషనరుకు విజ్ఞప్తి చేశారు. స్క్రాప్ వేయదగిన స్థాయిలో ఉన్న బస్సులను గ్యారేజ్ కార్మికులు అత్యంత నైపుణ్యంతో రిపేరు చేస్తున్నప్పటికీ, గ్యారేజ్ సిబ్బంది, సూపర్‌వైజర్లపై పనిఒత్తిడి, వేధింపులు చేపట్టడం మానుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగుల వారసులకు ఉద్యోగం కల్పించాలని, కొత్త బస్సులు కొనాలని, గ్యారేజ్ కార్మికులు పనిచేసే వాతావరణం కల్పించాలని, సకాలంలో నాణ్యమైన స్పేర్స్, టూల్స్ తెప్పించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరరావు, జనరల్ సెక్రటరీ ఎం అయ్యప్పరెడ్డి పిటిడి కమిషనరుకు విజ్ఞప్తి చేశారు.



డోలీలో తరలిస్తున్న కుటుంబ సభ్యులు

రోగులకు తప్పని డోలీ ఇక్కట్లు

ప్రజాశక్తి -అనంతగిరి (అల్లూరి జిల్లా)

ఏదైతే క్రింది సంతకందారు నిడో హోమ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (చట్టం) 2002, (54ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (రూల్3)తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా నోటీసులోని పేర్కొన్న మొత్తాలు **రూ.27,42,735.3/- (రూపాయలు ఇరవైఏడు లక్షల నలభైరెండు వేల ఏడువందల ఇరవైఐదు & మూడు పైసలు మాత్రమే)**లను తిరిగిచెల్లించవలసిందిగా **శ్రీమతి చిట్టమ్మ జానీ (రుణగ్రహీత) మరియుశ్రీ లక్ష్మీ హరనాథ్ బాబు మలేపాటి (సహ-రుణగ్రహీత)**లను కోరుతూ **తేది.08.08.2024నాటి డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, రుణగ్రహీతలు మరియు సాధారణప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడ మేమనగా, దిగువ సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన **అధీకృత అధికారి ద్వారా ఖాళీ ఆస్తిని భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచిన వారు **నిడో హోమ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తం **రూ.27,42,735.3/- (రూపాయలు ఇరవైఏడు లక్షల నలభైరెండు వేల ఏడువందల ఇరవైఐదు & మూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత దృష్టిని కోరడమైనది.

ఆస్తికి సంబంధించిన షెడ్యూలు:

పెదవుటుపల్లి (వి), ఉంగుటూరు మండలం, కృష్ణా 521286లోని ఆర్ఎస్ నెం.137/2లోని 100చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 120 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో నిర్మాణ దశలోఉన్న 800 చ.అ.ల ఫ్లింత్ ఏరియా విస్తీర్ణంతో 1వ అంతస్తు, డోర్ నెం.2-11 కలిగిన ఆస్తి యొక్క 300 1/2 చ.గ.లు లేదా 253.76చ.మీ.లకుగాను 43.35చ.గ.లు లేదా 36.25చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం మొత్తం. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** శ్రీ దుర్గా రాణి కాంపౌండ్ వాల్ మరియు పద్మనాభుని శివ కోటి సత్యనారాయణ కాంపౌండ్ వాల్, **దక్షిణం:** పంచాయతీ బజార్, **పడమర:** సొంత కాంపౌండ్ వాల్ మరియు డి.రామ కృష్ణ, కె పాపా రావు, ఎన్ శ్రీనివాసరావు మరియు కె.వెంకటేశ్వర రావు 3.0 చదరపు గజాల వెడల్పు ఉమ్మడి దారి, **ఉత్తరం:** కె వెంకటేశ్వరరావు కాంపౌండ్ వాల్. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్, మెట్లు.

ప్రదేశం: విజయవాడ
తేది: 12-11-2024

సం/- అధీకృత అధికారి
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : శ్రీ మాలెంపాటి రత్నగిరి, ఫ్లాట్ నెం. 113, వెంకటాద్రి బ్లాక్, స్వామీజీ, అపార్ట్‌మెంట్, 6/2, చంద్రమౌళినగర్, గుంటూరు జిల్లా - 522007. **శ్రీ యెండ్లూరి బ్రహ్మేశ్వరరావు,** తండ్రి : వీరయ్య, డి.నెం. 2-203, లింగం గుంట్ల, పెదకూరపాడు, గుంటూరు - 522402.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ మాలెంపాటి రత్నగిరి గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 20-12-2017**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2017** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

1. తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి : గుంటూరు జిల్లా - 522307, తెనాలి మండలం, నందివెలుగు గ్రామం, గుంటూరు రోడ్డు, డి.నెం. 11/3, పెట్రోల్ బంక్ ప్రక్కన, రాధా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా భూమి 54.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లు (కామన్ ఏరియాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 405కి చెందిన నివాస ఫ్లాట్. **మొత్తం స్థలమునకు హద్దులు : తూర్పు :** కట్టా గంగాధర తిలక్ గారికి చెందిన ఆస్తి, **పడమర :** అరిశెట్టి వెంకటరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** అరిశెట్టి రాధారాణి గారి మిగిలిన ఆస్తి (భూమి యజమాని), **దక్షిణం :** హనుమాన్ పాలెం రోడ్డు. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము.

తేది : 30-10-2024
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : మెస్సర్స్ సిద్ధిఖ్ ఐరన్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ శ్రీ షేక్ సిద్ధిఖీ, షాపు నెం. 25-ఎ, బిఆర్ స్టేడియం, గాలిబ్ మార్కెట్, పొన్నూరు రోడ్డు, గుంటూరు - 522001. **శ్రీ షేక్ సిద్ధిఖీ,** తండ్రి : షేక్ సైదా, డి.నెం. 17-12-293/1, గొలుసు కొండలరావు నగర్, 5వ లైన్, గుంటూరు - 522002. **శ్రీ షేక్ సిద్ధిఖీ,** తండ్రి : షేక్ సైదా, డి.నెం. 52-13, ఎన్‌టిఆర్ సర్కిల్, నేషనల్ స్టాండర్డ్ స్కేల్స్, పొత్తూరివారితోట, గుంటూరు. **శ్రీ షేక్ జులైఖా,** భర్త : సిద్ధిఖీ, డి.నెం. 17-12-293/1, గొలుసు కొండలరావు నగర్, 5వ లైన్, గుంటూరు - 522002. **శ్రీ షేక్ అక్బర్,** తండ్రి : షేక్ సలీమ్, డి.నెం. 18-13-40, సయ్యద్ ఖాన్ వీధి, చిన్నబజారు, గుంటూరు - 522001. **శ్రీ షేక్ సిద్ధిఖీ,** తండ్రి : షేక్ సైదా, 2వ లైన్, మద్దుం నగర్, గ్రీన్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ దగ్గర, సుద్దపల్లి డొంక, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ షేక్ సిద్ధిఖీ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 14-02-2022**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

1. తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి : శ్రీ షేక్ సిద్ధిఖీ గారి పేరిట కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, అగతవరప్పాడు గ్రామం, అగతవరప్పాడు డి.నెం. 121, 122/ఎ1 మరియు 128, ప్లాట్ నెం. 193కి చెందిన 266 6/9 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 178కి చెందిన భూమి, **ఉత్తరం :** ప్లాట్ నెం. 192కి చెందిన భూమి, **దక్షిణం :** 33 అ॥ వెడల్పు రోడ్డు. (సేల్ డీడ్ నెం. 8378/2014, తేది : 23-03-2014)

తేది : 30-10-2024
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సఖి కార్యక్రమాలను కొనసాగించాలి

- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ కార్యదర్శి ఎ.సూర్యకుమారి
- రాష్ట్రమంతటికీ విస్తరించాలి : యునిసెఫ్ చీఫ్ డాక్టర్ జెలాలెం

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

విజయనగరం జిల్లాలో సఖి కార్యక్రమాలను కొనసాగించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి తెలిపారు. ప్రజా పోషణ, ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక, విద్యా సూచికలను మెరుగుపరిచే ఉద్దేశంతో 2022లో తాను ప్రారంభించిన సఖి నేడు మంచి ఫలితాలు ఇవ్వడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాలను జిల్లాలోనే కాకుండా రాష్ట్ర మంతటా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలను కొనసాగిస్తూ బాలల కోసం కూడా సఖి వంటి గ్రూపులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కోరారు. బుధవారం సఖిపై నిర్వహించిన సదస్సులో సూర్యకుమారి వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. కౌమార దశ లోనే పిల్లలకు సరైన విలువలను నేర్పించాలని, ప్రస్తుత సోషల్ మీడియా పరిణామాల దృష్ట్యా యువతకు సోషల్ మీడియా వలన కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ లో సఖి బృందాలను ఏర్పాటు చేసి ఇతరుల పట్ల మర్యాదగా ఉండడం, డ్రగ్స్ కు దూరంగా ఉండడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల యునిసెఫ్ చీఫ్ డా.జెలాలెం మాట్లాడుతూ యువత భారత దేశ భవిష్యత్తు అని, సఖి కార్యక్రమాలు రాష్ట్రమంతటికీ విస్తరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ త్వరలో అన్ని శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండేళ్లలో సుమారు వెయ్యి గ్రూప్ లు ఏర్పాటు చేసి, వీటిని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. తొలుత కలెక్టరేట్ లో మొదటి అంతస్తు లో డ్వామా కార్యాలయం పక్కన జిల్లా కలెక్టర్ సఖి కార్నర్‌ను ప్రారంభించారు.

అంతకుముందు కలెక్టరేట్ నుండి సఖి బందాల వారితో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ తదితరులు ప్రారంభించారు. అనంతరం కామాక్షి నగర్ వద్ద నున్న ప్రైవేటు భవనం లో సఖి సదస్సును నిర్వహించారు. సఖి బృందాల్లో ఉన్న బాలికలను , మహిళా పోలీస్, ఐసిడిఎస్ సిబ్బందిని తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ విఎన్ఎస్ అనిల్ కుమార్ , రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ హిమబిందు, ఐసిడిఎస్ పీడీ శాంత కుమారి, డిఎంహెచ్ఒ డాక్టర్ రాణి, నేచర్ స్వచంద సంస్థ ప్రతినిధులు, పాల్గొన్నారు.

'అనంత'లో ఫుట్‌బాల్ సంబురం

- 15 నుంచి సంతోష్ ట్రోఫీ
- పాల్గొననున్న నాలుగు జట్లు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇటీవలే జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నీకి అనంతపురం వేదికైన విషయం తెలిసిందే. తాజాగా ఫుట్‌బాల్ జాతీయ స్థాయి పోటీకి మరోమారు అనంతపురం వేదిక కానుంది. ఈ మేరకు అనంతపురం నగరంలోని ఆర్‌డిటి స్పోర్ట్సు కాంప్లెక్సులో ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ నాలుగు రోజులపాటు జరుగనుంది. ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు, అండమాన్, నికోబార్ జట్లు పాల్గొననున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం చేపడుతోంది. దులీప్‌ట్రోఫిని విజయవంతంగా నిర్వహించనట్టు సంతోష్ ట్రోఫీని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించింది.

తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌కు..

సంతోష్ ట్రోఫీని ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నిర్వహించే అవకాశం లభించింది. 40 ఏళ్లలో ఒక్కసారి కూడా రాష్ట్రంలో ఈ టోర్నమెంట్ నిర్వహించే అవకాశం రాలేదు. అనంతపురం నగరంలోని ఆర్‌డిటి స్పోర్ట్సు కాంప్లెక్సులో ఫుట్‌బాల్ గ్రౌండ్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో, మౌలిక సదుపాయాలు కూడా ఉండటంతో ఆల్‌ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఈసారి ఈ టోర్నీని ఇక్కడ నిర్వహించడానికి అనుమతినిచ్చారు. ఇది వరకు జాతీయ స్థాయి బాలికల ఫుట్‌బాల్ టోర్నీ కూడా ఇక్కడ జరిగింది. ఇప్పుడు సంతోష్ ట్రోఫికి అనంతపురం జిల్లా వేదిక కానుంది. ఈ మ్యాచ్ ప్రారంభోత్సవానికి ఆల్ ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కళ్యాణ్ దుబే, రాష్ట్ర అధ్యక్షులు కోటగిరి శ్రీధర్‌లు హాజరవుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

ఎక్కడా లోటు లేకుండా ఏర్పాట్లు : శివనారాయణ్ శర్మ, జాయింట్ కలెక్టర్

తొలిసారిగా రాష్ట్రంలో జరుగుతున్న సంతోష్ ట్రోఫీని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ తెలిపారు. టోర్నీ నిర్వహణపై బుధవారం నాడు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, డిఎస్‌డిఒ షఫి, ఆర్‌డిటి ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్పోర్ట్సు విలేజ్ విద్యుత్ సరఫరా మొదలుకుని వైద్య సదుపాయలు తదితర అంశాలన్నింటినీ లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు.

ఈ టీచర్ మాకొద్దు

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్ (సత్యసాయి జిల్లా)

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు బడేనాయక్ తండలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ నిత్యం మద్యం మత్తులో పాఠశాలకు వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆయన నిర్వాకానికి విసిగిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఆ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఆర్.ఉమాదేవి బాయ్ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు శంకర్ మద్యం మత్తులో పాఠశాలకు వస్తున్నాడన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తారీఖు వరకు పాఠశాలకు గైర్హాజరయ్యారని ఆరోపించారు. పాఠశాల సమీపంలోనే తన నివాసం ఉండడంతో ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నారన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు వల్ల విద్యార్థుల జీవితం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. తమ టీచర్ మద్యం తాగి వచ్చి పాఠశాలలో నిద్రిస్తాడని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరికి ఐదు రూపాయలు చొప్పున డబ్బులు ఇచ్చి ఎవరైనా వచ్చి అడిగితే తాను లేడని మీటింగుకు వెళ్లాడని చెప్పమంటున్నాడని అన్నారు. ఈ విషయంపై ఎంఇఒ ఖాదర్ వలీని వివరణ కోరగా ఉపాధ్యాయుడు శంకర్ నాయక్ పై ఇదివరకే ఆరోపణలు వచ్చాయని దీంతో నివేదికలు సిద్ధం చేసి డిఇఒకు రిపోర్ట్ పంపామన్నారు. ఇప్పుడు మరోసారి ఆరోపణలు రావడంతో రెండవసారి రిపోర్ట్ పంపుతున్నామన్నారు.

ఆకాశ్‌దీప్-మోనిక నిశ్చితార్థం

జలంధర్: భారత హాకీ జట్టు స్టార్ ఆటగాడు, ఒలింపియన్ ఆకాశ్‌దీప్ సింగ్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడు. భారత హాకీ జట్టు మహిళా క్రీడాకారిణి మోనికతో లూథియానా హైవేలోని ఓ క్లబ్‌లో వీరిద్దరి నిశ్చితార్థం వేడుక ఘనంగా జరిగింది. మోనికా స్వస్థలం హర్యానా సోనిపట్‌లోని గోహనా కాగా.. ఆకాష్‌దీప్ సింగ్ పంజాబ్ టార్న్ తరణ్ జిల్లా ఖదూర్ సాహిబ్ పరిధిలోని విరోవల్ గ్రామస్తుడు. వీరిద్దరి పెళ్లి ఈనెల 15న జరుగనుంది. మొహాలిలోని లాంద్రా-సిర్హింద్ హైవేపై ఉన్న ప్రైవేట్ రిసార్ట్ వివాహ వేడుకకు ముస్తాబైంది. పెళ్లి కార్యక్రమానికి పలువురు ప్రముఖ క్రీడాకారులతో పాటు అధికారులు హాజరవనున్నారు. ఆకాశ్‌దీప్ సింగ్ పంజాబ్ పోలీస్ విభాగంలో ఇటీవల డీఎస్పీగా, మోనికా మాలిక్ భారతీయ రైల్వేలో పని చేస్తున్నారు. 2020లో ఆకాశ్‌దీప్ సింగ్‌కు ప్రతిష్టాత్మక అర్జున అవార్డు లభించింది.

వర్షంతో తొలి వన్డే రద్దు

- ఫెర్నాండో, మెండీస్ సెంచరీలు
- శ్రీలంక 324/4

ధంబుల్లా: శ్రీలంక-న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన తొలి వన్డే వర్షం కారణంగా రద్దయ్యింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 49.2ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 324పరుగులు చేసిన తర్వాత భారీ వర్షం కురవడంతో మ్యాచ్ అర్ధాంతరంగా నిలిచింది. శ్రీలంక జట్టులో ఆవిష్కా ఫెర్నాండో(100), కుశాల్ మెండీస్(143) సెంచరీలతో రాణించారు. వర్షంతో మ్యాచ్ నిలిచే సమయానికి కెప్టెన్ అసలంక(40) ఔటయ్యాక భారీ వర్షం కురిసింది. ఆ సమయానికి జనిత్ లియనగే(12) క్రీజ్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లు జాకోబ్ డఫీకి మూడు, బ్రాస్‌వెల్, ఇష్ సోధీలకు ఒక్కో వికెట్ దక్కాయి. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో వన్డే పల్లెకెలె వేదికగా ఆదివారం జరగనుంది.

ఎనిమిదో సీడ్‌కు సింధు ఝలక్

- తొలిరౌండ్‌లో లక్ష్యసేన్ ఓటమి

టోక్యో : కుమమోటో మాస్టర్స్ సూపర్-750లో పివి సింధు సీడెడ్ క్రీడాకారిణికి ఝలక్ ఇచ్చి క్వార్టర్స్‌కు చేరింది. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సింధు 8వ సీడ్, థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్‌పై సంచలన విజయం సాధించింది. ఈ ఏడాది ఒక్క టైటిల్ కూడా నెగ్గని సింధు తొలి పోరులో అలవోకగా గెలుపొందింది. ఇక పురుషుల విభాగంలో లక్ష్యసేన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. జపాన్‌కు చెందిన అన్‌సీడెడ్‌కు క్రీడాకారుడు జున్-హావో చేతిలో పోరాడి ఓడాడు. బుధవారం ఉత్కంఠగా సాగిన మహిళల సింగిల్స్ 16వ రౌండ్ మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్ ఓంగ్‌బమ్రునంగ్పన్‌పై సింధు 21-12, 21-8తో వరుససెట్లలో నెగ్గింది. ఈ మ్యాచ్ కేవలం 38నిమిషాల్లోనే ముగిసింది. తొలి సెట్లో 5-7తో వెనకబడిన సింధు.. ఆ తర్వాత పుంజుకొని 11-9 ఆధిక్యంలోకి వచ్చింది. 21-12తో తొలి సెట్ సొంతం చేసుకున్న ఆమె.. రెండో సెట్లోనూ జోరు చూపింది. మరోవైపు ఒలింపిక్ క్వార్టర్ ఫైనలిస్ట్ లక్ష్యసేన్ తొలి 3రౌండ్‌లోనే వెనుదిరిగాడు. అన్‌సీడెడ్ అయిన జపాన్ ఆటగాడు లియాంగ్ జున్ హావో చేతిలో 22-20, 17-21, 16-21తో లక్ష్యసేన్ పోరాడి ఓడాడు. మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ, గాయత్రి గోపీచంద్ జోడీ తొలిరౌండ్‌లోనే ఓడిన సంగతి తెలిసిందే.

అండర్-19 మహిళల ఆసియా కప్ షెడ్యూల్ ఇదే..!

- డిసెంబర్ 15నుంచి మలేషియా వేదికగా టోర్నీ

ASIAN CRICKET COUNCIL

కౌలాలంపూర్: మహిళల అండర్-19 ఆసియా కప్ షెడ్యూల్ వచ్చేసింది. టి20 ఫార్మాట్‌లో జరిగే మెగా టోర్నీ మలేషియా వేదికగా డిసెంబర్ 15 నుంచి జరగనుంది. ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్‌ను బుధవారం ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) విడుదల చేసింది. డిసెంబర్ 15న భారత్, పాకిస్థాన్ జట్లు ప్రారంభ పోరులోనే తలపడనున్నాయి. డిసెంబర్ 22న ఫైనల్ మ్యాచ్ జరుగనుందని ఐసిసి తెలిపింది. మహిళల అండర్-19 ఆసియా కప్ రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగనుంది. లీగ్ దశలో ఆరు మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఆపై టాప్-4 జట్లు సూపర్-4కు అర్హత సాధిస్తాయి. ఈ మెగా టోర్నీలో పాల్గొనే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, నేపాల్ ఉండగా.. గ్రూప్-బిలో బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా జట్లు ఉన్నాయి.

హైబ్రిడ్ మోడల్‌కు నో..?

- పిసిబికి పాక్ ప్రభుత్వం సూచన
- ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ

లాహోర్ : వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా జరగాల్సిన ఛాంపియన్ ట్రోఫీపై సందిగ్ధత ఇంకా వీడలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తాము పాకిస్థాన్ గడ్డపై అడుగుపెట్టేది లేదని బిసిసిఐ తేల్చిచెప్పడం, హైబ్రీడ్ మోడల్‌కు పాకిస్తాన్ ప్రభుత్వం నో చెప్పడంతో టోర్నీ అసలు జరుగుతుందా..? లేదా..? అనే సందిగ్ధం నెలకొంది. హైబ్రిడ్ మోడల్‌లో తమ మ్యాచ్‌లను యుఎఇలో నిర్వహించాలని బిసిసిఐ ప్రతిపాదిస్తుండగా.. ఈ విషయాన్ని ఐసిసి.. తాజాగా మరోదఫా పాకిస్తాన్ బోర్డుకు తెలియజేసింది. ఇక పాకిస్తాన్ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో దేశం వెలుపల ఒక్క మ్యాచ్‌ను కూడా మార్చొద్దని పిసిబికి సూచన చేసినట్లు సమాచాం. దాంతో పాకిస్థాన్ కూడా దేశం వెలుపల ఒక్క మ్యాచ్ కూడా ఆడకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. మొత్తం టోర్నమెంట్‌ను స్వదేశంలో నిర్వహించే హక్కులు తమ వద్ద ఉన్నప్పుడు బయటకు టోర్నీని ఎలా నిర్వహిస్తామని పిసిబి చెబుతోంది. ఒకవేళ పిసిబి హైబ్రిడ్ మోడల్ విధానాన్ని అంగీకరించకపోతే టోర్నమెంట్‌ను దక్షిణాఫ్రికాకు తరలిస్తే ఎదురయ్యే ఇబ్బందులు, అలా టోర్నమెంట్‌ను నిర్వహిస్తే ఐసిసి ఆదాయానికి భారీ గండి పడనున్నట్లు సమాచారం.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) అనుబ్రోలు వెంకట రామాంజనేయులు, తండ్రి : వెంకటరత్నం, డి.నెం. 9-9-9, మోతుపల్లి వారి వీధి, కొత్తపేట, గుంటూరు జిల్లా - 522001. **2) చుండి ఫణీంద్ర శ్రీనివాసరావు,** డి.నెం. 2-31, సీతారాంపురం, ఉప్పరపాలెం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా - 522124

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ ఎ.వి. రామాంజనేయులు గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 20-12-2017**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-07-2017** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి : శ్రీ అనుబ్రోలు వెంకట రామాంజనేయులు గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు మెయిన్ రోడ్డు, రాయల్ రెసిడెన్సీ దగ్గర, నల్లపాడు డి.నెం. 434/4, దగ్గరి డోర్ నెం. 3-73/2 వద్ద మొత్తం 4937 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలమునందు నిర్మించిన వాసంతి టవర్స్‌లోని పడమర ఫేసింగ్ నందు అవిభక్త వాటా 48 చ॥గ॥లతో పాటు నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 503కి చెందిన టూ బెడ్ రూమ్ రెసిడెన్షియల్ ఫ్లాట్. (స్టిల్ట్ + గ్రౌండ్ + 4 అంతస్తు) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3069/2016, తేది : 24-04-2016. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము.

తేది : 30-10-2024
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ స్నేహ ఆగ్రో ఇండస్ట్రీస్, ప్రొ॥ దుగ్గెంపూడి మల్లిఖార్జునరెడ్డి, తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, చల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా. **2) శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జునరెడ్డి,** తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, చల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా. **3) శ్రీ శిరసాని వీర రాఘవయ్య,** తండ్రి : రఘురామయ్య, డి.నెం. 10-78, చల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జునరెడ్డి గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-11-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 03-02-2018**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-11-2017** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

1. తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి : **ఆస్తి నెం. 1 :** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, ఓబులనాయుడుపాలెం గ్రామ పంచాయితీ, డి.నెం. 509/2, ప్లాట్ నెంబర్లు 26, 27, 28 వద్ద 450 చ॥గ॥లు (మొత్తం ఎకరా 3.07 సెంట్లు) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8934/2015, తేది : 29-10-2015) **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 29 కి చెందిన స్థలము, **పడమర :** ప్లాట్ నెం. 15, 16, 17కి చెందిన స్థలము, **ఉత్తరం :** ప్లాట్ నెం. 25కి చెందిన స్థలము,
ఆస్తి నెం. 2 : శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జునరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, ఓబులనాయుడుపాలెం గ్రామ పంచాయితీ, డి.నెం. 509/2, ప్లాట్ నెంబర్లు 23, 24, 25 వద్ద 450 చ॥గ॥లు (మొత్తం ఎకరా 3.07 సెంట్లు) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8935/2015, తేది : 29-10-2015) **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 26 కి చెందిన స్థలము, **పడమర :** ప్లాట్ నెం. 18, 19, 20కి చెందిన స్థలము, **ఉత్తరం :** ప్లాట్ నెం. 22కి చెందిన స్థలము

తేది : 30-10-2024
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : మెస్సర్స్ జయలక్ష్మి కాటన్ సిండికేట్, ప్రొ॥ శ్రీ కాట్ల ఏడుకొండలు, తండ్రి : గంగయ్య, డి.నెం. 20-18-133, 12వ లైన్, డి.ఎస్.నగర్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గుంటూరు - 522003. **శ్రీ పావులూరి శంకరరావు,** తండ్రి : శివయ్య, డి.నెం. 4-135, తిమ్మాపురం గ్రామం, యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా - 522233. **శ్రీ కాట్ల ఏడుకొండలు,** తండ్రి : గంగయ్య, డి.నెం. 20-18-133, 12వ లైన్, డి.ఎస్. నగర్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గుంటూరు - 522003.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ కాట్ల ఏడుకొండలు & శ్రీ పావులూరి శంకరరావు గార్ల బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 17-02-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 21-05-2022**న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 17-02-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించు కోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి :
ఆస్తి నెం. 1 : గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, రామచంద్రాపుర అగ్రహారం, దగ్గరి డి.నెం. 25-25-153, డి.నెం. 45/1, ప్లాట్ నెం. 11వద్ద 215 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము శ్రీ కాట్ల ఏడుకొండలు, తండ్రి : గంగయ్య గారి పేరిట ఉన్నది. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 6269/2015, తేది : 22-06-2015) **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ఇతరులకు చెందిన ఫ్లాట్స్ స్థలాలు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 12కి చెందిన స్థలము, **దక్షిణం :** ఫ్లాట్ నెం. 10కి చెందిన స్థలము.
ఆస్తి నెం. 2 : గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, రామచంద్రాపుర అగ్రహారం, బ్లాక్ నెం. 9, పట్టా నెం. 1053, దగ్గరి డి.నెం. 25-27-216, డి.నెం. 45/1, ప్లాట్ నెం. 65 వద్ద 200 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము శ్రీ పావులూరి శంకరరావు, తండ్రి : శివయ్య గారి పేరిట ఉన్నది. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 8570/2011, తేది : 18-07-2021) **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 62కి చెందిన స్థలము, **ఉత్తరం :** రేగుల పరమేశ్వరరావు గారి ప్లాట్ నెం. 66కి చెందిన స్థలము, **దక్షిణం :** ప్లాట్ నెం. 64కి చెందిన స్థలము.

తేది : 30-10-2024
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాలలం..

బాలలం మేము బాలలం
చదువుకునే చిన్నారులం
అమ్మానాన్నల ఆశలకు ప్రతిరూపాలం
బడికెళ్లటం మాకెంతో ఇష్టం
చదువంటే మరింత ఇష్టం
ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లటం మా దినచర్య
హోంవర్కులు శ్రద్ధగా చేయటం మా కర్తవ్యం
అమ్మనాన్నలు చెప్పే మంచి మాటలు వింటాం
ఉపాధ్యాయులు చెప్పే సందేశాలు ఆచరిస్తాం
చక్కగా చదువుకుంటాం
సబ్జెక్టు వర్కులు పెండింగ్ పెట్టం
తోటి స్నేహితులతో ఆడుకోవటంలో సరదా
ఐక్యమత్యంగా ఉంటేనే కదా మంచి స్నేహం
చదువుతోనే జీవితంలో ఉన్నత స్థానం
అందుకే చక్కగా చదువుకుంటాం
ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికెళ్తాం

- కె.అశ్విన్‌కీర్తి,
7వ తరగతి,
లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం
హైస్కూల్, గురజాల, పల్నాడుజిల్లా.

నేను గీసిన బొమ్మ

కళ్లం సహస్ర
మూడో తరగతి
ప్రగతి సెంట్రల్ స్కూల్,
ప్రగతినగర్,
హైదారాబాద్.

మెండెం నరేంద్ర వర్మ
4వ తరగతి
ఎం. పి. పి. ఎస్,
వానపాముల (హెచ్.డబ్ల్యు)
పెదపారుపూడి మండలం
కృష్ణా జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

JEEVANA జీవన the family

బాలల వికాసమే తొలి ప్రాధాన్యం కావాలి!

సమాజం సవ్యంగా ఎదగాలంటే పిల్లలు సక్రమంగా పెరగాలి. పిల్లలకు అన్ని సదుపాయాలు, వికాస అవకాశాలూ అందుబాట్లో ఉండాలి. విద్య, వైద్యం, భద్రత, తిండి, బట్ట వంటి కనీస సదుపాయాలు.. అంతరాలకు చోటివ్వకుండా అందరికీ అందాలి. మరి ఈ ప్రపంచంలో ఎక్కడైనా పిల్లలు ఆ రీతిగా ఎదుగుతున్నారా? పిల్లల కోసం ప్రత్యేకంగా కార్యకలాపాలు నిర్వర్తించే దేశాలు ఉన్నాయా?

పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉన్నతంగా ఎదగటంలో కుటుంబానిది ఎంత బాధ్యతో సమాజానిది అంతకన్నా ఎక్కువ బాధ్యత. ఇలాంటి అవగాహన ఎన్ని దేశాలకు ఉందీ అంటే– టక్కున జవాబు చెప్పలేం. సోషలిస్టు భావజాలం అందించిన చైతన్యంతో చాలా దేశాల్లో పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తుంది. పిల్లల చుట్టూ స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా చూడడం తమ బాధ్యతగా అవి భావిస్తాయి. విద్య, ఆరోగ్యం, భద్రత, పర్యావరణం తదితర విషయాల్లో శ్రద్ధ వహించే సమాజాలు వృద్ధి చెందుతాయి. దేశాలు ప్రగతి బాట పడతాయి.

జీవన ప్రమాణాలు : ప్రపంచ దేశాల్లో నార్వే చాలా చిన్న దేశం. అక్కడ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం కోసం ఓ పెద్ద వ్యవస్థ పనిచేస్తోంది. పాలకులు, పార్టీలతో పనిలేకుండా స్థిరమైన పనితీరును కనబరుస్తుంది. ఉచిత విద్యకు, ఆరోగ్యానికి అక్కడ పెద్దపీట వేస్తారు. సాంప్రదాయ పద్ధతుల్లో విద్యకు ప్రాధాన్యత ఇస్తారు. పెద్దల కోసం ప్రత్యేక సెలవు దినాలు ఉంటాయి. పని ప్రదేశాల్లో సమర్ధవంతమైన కృషి కోసం ఇవి కేటాయిస్తారు. వీటి వల్ల పిల్లలకేమిటి ప్రయోజనం అనుకోవచ్చు. అమ్మానాన్న ఒత్తిడి లేని జీవితం గడిపితేనే కదా పిల్లల కోసం వాళ్ళ ప్రత్యేక సమయం వెచ్చిస్తారు. పిల్లల అభివృద్ధికి దోహదపడతారు.

భద్రతకు పెద్ద పీట : సంతోషకరమైన జీవితం అంటే ప్రజలంతా స్నేహపూర్వక వాతావరణంలో గడపాలి. ఎక్కడా హింసకు, అభద్రతకు తావు లేకుండా, జీవించాలి. ఇలా భద్రతని అందించడంలో డెన్మార్క్ దేశం ముందుంది. సృజనాత్మకమైన, విమర్శానాత్మకమైన విద్యను అందించడం ద్వారా పిల్లలపై ఒత్తిడి లేని అభ్యసనాలు చేయిస్తోంది. పిల్లల సంరక్షణ, ఆరోగ్య సేవల్లో విస్తృతమైన లక్ష్యాలు పెట్టుకుని పనిచేస్తోంది. తద్వారా పిల్లల అభివృద్ధిలో గణనీయమైన మార్పులు చూస్తోంది.

ఆరోగ్యమే ప్రధానం : తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే పిల్లల సంరక్షణ మొదలవుతుంది. ఆ సమయంలో తల్లి ఎంతో ఆరోగ్యంగా ఉండాలి. ఒత్తిడి లేని వాతావరణాన్ని ఆమె చుట్టూ సృష్టించాలి. అటువంటి ప్రణాళికలతోనే స్వీడన్ దేశం నడుస్తోంది. అక్కడ ప్రసూతి, పితృత్వ సెలవులు అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఉన్నత స్థాయి పీడియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయి. పిల్లల్లో శాస్త్రీయజ్ఞానం పెంపొందేలా నూతన ఆవిష్కరణలతో అక్కడ విద్యావిధానం కొనసాగుతుంది. పిల్లల ఎదుగుదలకి శాస్త్రీయత గొప్పగా పనిచేస్తుంది. విస్తృత శ్రేణి విద్యాప్రమాణాలకు ఆ దేశం ముందుపీఠిలో నిలిచింది.

ఆహ్లాదంగా చదువు : పిల్లలకు ఎల్లప్పుడూ ఒత్తిడి లేని విద్యను అందించాలి. బండెడు బండెడు పుస్తకాలు, బట్టీ చదవడాలు విద్య కాదు. విద్య పిల్లలను ఆలోచించేలా చేయాలి. అనుసరించేలా ఉండాలి. స్కూలు వాతావరణం ఆహ్లాదంగా, ఆనందంగా తీర్చిదిద్దాలి. ఫిన్‌లాండ్ దేశం ఈ రకమైన విద్యావ్యవస్థని ప్రోత్సహిస్తోంది. కెనడా దేశం కూడా ఉన్నత విద్యాప్రమాణాలతో ముందుకెళుతోంది.

పర్యావరణం కీలకం : పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచడం ప్రజలందరి బాధ్యత. అయితే అందుకు తగ్గ నిర్ణయాలు వ్యవస్థ చేయాలి. ప్రజల్లో వాటిని అవలంబించే చైతన్యం తీసుకురావాలి. స్విట్జర్లాండ్‌లో ఆ విధమైన వాతావరణం ఉంది. పర్యావరణంపైనే కాక, విద్యలో ఉన్నత ప్రమాణాలు కొనసాగిస్తోంది. కుటుంబ ప్రయోజనాలకు కూడా అక్కడ పెద్దపీట వేస్తారు. ఆరోగ్య సంరక్షణ, కుటుంబాలు ఎదిగే పథకాలు, కార్యక్రమాలు చేయడంలో ఆ దేశం కృషి చేస్తోంది.

పిల్లల హక్కులు : స్వేచ్ఛగా ఎదగడం పిల్లల హక్కు. పిల్లలు చిన్న వయసు నుండే విమర్శనాత్మక విజ్ఞానాన్ని పొందాలి. అంటే ప్రశ్నిస్తూ, ఆలోచిస్తూ విజ్ఞానాన్ని అందుకోవాలి. ఆ వాతావరణం పిల్లల చుట్టూ కల్పించాలంటే సాంప్రదాయ విద్యలో ఉదారవాద విధానాలు అమలు చేయాలి. ఆ దిశగా నెదర్లాండ్ కృషిచేస్తోంది.

శారీరక విద్య : చదువంటే ఎప్పుడూ పుస్తకాల్లోనే ఉండదు. అది ఆటల్లో, పాటల్లో, కళల్లో కూడా దాగుంటుంది. విస్తృతమైన విద్యను పిల్లలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి. వాళ్ల చుట్టూ ఆ వాతావరణాన్ని కల్పించాలి. ఆస్ట్రేలియాలో ఆ విధానాలు అమలుచేస్తారు. విభిన్న విద్యా అవకాశాలు కల్పిస్తూ క్రీడల్లో విద్యార్థులు విశేషంగా ఎదిగేలా అక్కడ ప్రోత్సహిస్తారు.

స్నేహ వాతావరణం : భద్రత, అందమైన ప్రకృతి, స్నేహపూర్వక వాతావరణం పిల్లలకు కల్పించడంలో న్యూజిలాండ్ పాత్ర ఎంతో గొప్పది. కుటుంబాలు అభివృద్ధి పథంలో ఎదిగేలా కార్యక్రమాలు రూపొందించడం, అమలు చేయడంలో ఆ దేశం ప్రత్యేక పాత్ర పోషిస్తోంది.

సోషలిస్టు దేశాల్లో ...

ఏళ్లకు ఏళ్లుగా పాతకుపోయిన భూస్వామ్య సమాజానికి భిన్నమైన కొత్త సమాజం ఆవిష్కరించాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గమని సోషలిస్టు దేశాలు ఎప్పుడో గుర్తించాయి. సోవియట్ రష్యా అవలంబించిన విద్యావిధానాలు నేటికీ ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. దేశ అభివృద్ధిలో విద్య వ్యూహాత్మక పాత్ర పోషిస్తుందని ఆ దేశాలు విద్యావ్యవస్థలో విశేష మార్పులు తీసుకొచ్చాయి. విద్య, ప్రచారం, బోధనలో ఎటువంటి తేడా చూపకుండా చైనా విద్యావ్యవస్థ కొనసాగుతోంది. పిల్లలు సొంతంగా, సవ్యంగా ఆలోచించేలా జీవన నైపుణ్యాలను పెంచటానికి అక్కడ ప్రాధాన్యం ఇస్తారు. మొత్తం విద్యా కార్యక్రమంలో పాఠశాల ఒక చిన్న భాగం మాత్రమే! ఇంటా, బయటా కూడా పిల్లల వికాసానికి ఎన్నో అనువైన చర్యలు తీసుకుంటారు.

బాలలు మంచి పౌరులుగా రూపొందటానికి ఏ దేశమైనా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందే! దానికొక నిర్దిష్ట విధానమూ, ఆచరణ కూడా కావాలి!



15న 'ఎన్‌బికె 109' టైటిల్ టీజర్

బాలకృష్ణ ప్రస్తుతం బాబీ కొల్లితో 'ఎన్‌బికె–109' చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్ర టైటిల్ టీజర్‌కి రంగం సిద్ధమైంది. నవంబర్ 15న టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ పోస్టర్ విడుదల చేశారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. చిత్రీకరణ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, 2025 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది

రాజమౌళి సినిమాలో 'రాముడి'గా మహేష్

ఆర్‌ఆర్‌ఆర్ మూవీ తర్వాత ఎస్ఎస్ రాజమౌళి నిర్మిస్తున్న 'ఎస్ఎస్ఎంబి 29' సినిమాలో హీరో మహేష్‌బాబు రాముడి పాత్రలో నటిస్తున్నారు. వారణాసిలో కీలక సన్నివేశాల చిత్రీకరణ త్వరలోనే చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహేష్‌బాబును రాముడి గెటప్‌లో సిద్ధం చేసిన ఫొటోలను షేర్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఎడారి ప్రాంతంలో రాజమౌళి తిరుగుతున్న ఫొటో షేర్ చేసి 'కనుగొనడం కోసం తిరుగుతున్నా' అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన మహేష్ సినిమా లొకేషన్స్ కోసం సెర్చ్ చేస్తున్నట్లుగా క్లారిటీ వచ్చింది. అయితే ఈ సినిమాలో జంతువులు ఎక్కువగా కనిస్తాయని ఇటీవల రాజమౌళి హింట్ కూడా ఇచ్చారు. ఆయన పోస్ట్‌చేసిన ఫొటోలో జంతువుల గుంపు కూడా కనిపిస్తోంది. ఈ యాక్షన్ అడ్వెంచర్ సినిమాను త్వరలోనే పట్టాలెక్కించనున్నారు. ప్రస్తుతం చిత్ర బృందం దృష్టి అంతా ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులపైనే ఉంది. రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రీ ప్రొడక్షన్ వర్కు జరుగుతుందని చిత్ర పరిశ్రమ వర్గాల నుంచి తెలిసింది. ఈ సినిమాలో పలువురు విదేశీ నటులు కూడా కనిపించనున్నారు. భారతీయ భాషలతోపాటుగా విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజమౌళి ఇంతకు ముందు చేసిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో రామ్‌చరణ్‌ని రాముడిగా చూపించారు.



30 ఏళ్ల తరువాత మళ్లీ థియేటర్లలోకి

బాలీవుడ్ అలనాటి క్లాసిక్ చిత్రం 'కరణ్ అర్జున్'. షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు రాకేష్ రోషన్ దర్శకత్వం వహించారు. హృతిక్ రోషన్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. 1995లో జనవరి 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సంచలన విజయం అందించడమే కాకుండా రూ.6 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి రూ. 50 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాను 30 ఏండ్ల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. నవంబర్ 22న ఈ సినిమాను 4కే వెర్షన్‌లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు వెల్లడించింది. ఈ సినిమాలో మమతా కులకర్ణి, కాజోల్ హీరోయిన్లుగా నటించగా.. రాఖీ, అమ్రిష్ పురి కీలక పాత్రల్లో నటించారు.

డబ్బింగ్‌లో శ్రీవల్లి

అల్లు అర్జున్, రష్మిక మందన్నా నటిస్తున్న పుష్ప–2 సినిమా స్టూడియో నుండి ఓ ఫొటో రిలీజైంది. డబ్బింగ్ స్టూడియోలో ఉన్న తన స్టిల్‌ను రష్మిక సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్స్‌ను షేర్ చేసుకున్నారు. శ్రీవల్లి పాత్రకు డబ్బింగ్ చెబుతున్న ఆ స్టిల్ పోస్ట్ చేస్తూ 'ఇప్పుడు వినోదం, ఆటలు ముగిశాయి. బిజినెస్ నుంచి దిగిపోవాల్సిన టైం వచ్చేసింది. పుష్ప షూటింగ్ దాదాపు పూర్తయింది. పుష్ప ది రూల్ ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తయింది. ప్రస్తుతం సెకండాఫ్ డబ్బింగ్ కొనసాగుతోంది. ఈ సినిమా ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌ప్రీరియన్స్ అందించడం పక్కా. వెయిట్ చేయలేక పోతున్నా' అంటూ పోస్ట్ కింద రాశారు.

'లాస్ట్ లేడీస్'గా పేరు మార్పు

ఆస్కార్ బరిలో ఉన్న చిత్రం 'లాపతా లేడీస్'. ప్రమోషన్‌లో భాగంగా ఈ చిత్రం పేరును 'లాస్ట్ లేడీస్'గా చిత్రయూనిట్ మార్చింది. దర్శక నిర్మాత కిరణ్‌రావు ఈ సినిమాను తెరకెక్కించారు. 2025 ఆస్కార్ పురస్కారాలకు మనదేశం నుంచి అధికారికంగా ఈ సినిమా ఒక్కటే ఎంపికైంది. దేశ విదేశాల్లో ఉన్న సినీ ప్రియులకు ఈ సినిమా గురించి తెలియజేసేందుకు 'ఆస్కార్' క్యాంపెయిన్‌ను చిత్రబృందం ప్రారంభించింది. ఇందులో భాగంగా ఈ సినిమా టైటిల్‌ను 'లాస్ట్ లేడీస్'గా మార్చింది. ఈ మేరకు కొత్త పోస్టర్‌ను చిత్ర యూనిట్ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది. ప్రముఖ చెఫ్ వికాస్ ఖన్నా న్యూయార్క్‌లో ఈ సినిమా స్పెషల్ స్క్రీనింగ్ ఏర్పాటుచేశారు. ఇందులో అమీర్‌ఖాన్, కిరణ్‌రావు పాల్గొన్నారు. ఈ ఫొటోలను వికాస్ షేర్ చేశారు. అమీర్‌ఖాన్ మాట్లాడుతూ 2002లో ఉత్తమ విదేశీ చిత్రంగా తాను నటించిన 'లగాన్' ఆస్కార్‌కు ఎంపికైందని గుర్తుచేశారు. ఇప్పుడు తాను నిర్మించిన 'లాపతాలేడీస్' ఆస్కార్ క్యాంపెయిన్‌కు ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. 2001 కాలపు



చిత్ర కథ 'లాపతా లేడీస్'. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు నవ వధువులు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారైన సంఘటన ఇతివృత్తంగా దీనిని తెరకెక్కించారు. నితాన్షి గోయల్, స్పర్శ్ శ్రీవాస్తవ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ (ఐఎఫ్ఎఫ్ఎం) అవార్డుల్లో క్రిటిక్స్ ఛాయిస్ విభాగంలో బెస్ట్ ఫిల్మ్‌గా ఈ సినిమా నిలిచింది.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తిలక్ వర్మ(107 నాటౌట్)

తిలక్ వర్మ సెంచరీ

మూడో టి20లో దక్షిణాఫ్రికాపై 11 పరుగుల తేడాతో గెలుపు

సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టి20లో భారతజట్టు 11 పరుగుల తేడా విజయం సాధించింది. తొలుత హైదరాబాద్ ఆటగాడు తిలక్ వర్ మెరుపు శతకానికి తోడు, అభిషేక్ శర్మ అర్ధసెంచరీలతో రాణించడంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 219పరుగులు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ముగిసేసరికి 7వికెట్లు నష్టపోయి 208పరుగులు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను మార్కో జాన్సెన్ తొలి ఓవర్లోనే డేంజరస్ సంజూ శాంసన్(0)ను బౌల్డ్ చేశాడు. 3 బంతులాడిన శాంసన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో, పరుగుల ఖాతా తెరవకముందే టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత తెలుగు కుర్రాడు తిలక్ వర్మ(107 నాటౌట్; 56బంతుల్లో 8ఫోర్లు, 7సిక్సర్లు) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. సెంచూరియన్‌లో బౌండరీల వర్షం కురిపిస్తూ టి20ల్లో తొలి సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్లకు చుక్కలు చూపించి జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. ఓపెనర్ అభిషేక్ శర్మ(50) అర్ధసెంచరీతో మెరిసాడు. దాంతో, భారత జట్టు స్కోర్ పవర్ ప్లే 6 ఓవర్లలోనే 70 దాటేసింది. కేశవ్ మహరాజ్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్.. సింగిల్ తీసి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ జోడీని మహరాజ్ విడదీశాడు. క్రీజు వదిలి ముందుకొచ్చిన అభిషేక్‌ను క్లాసెన్ స్టంపౌట్ చేశాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(1), హార్దిక్ పాండ్యా(18), రింకూ సింగ్(8).. సిపమ్లా వేసిన 19వ ఓవర్లో బౌండరీతో తిలక్ తొలి టి20 శతకం సాధించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు సిమిలానే, మహరాజ్‌కు రెండేసి, జాన్సెన్‌కు ఒక వికెట్ దక్కాయి. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా టాపార్డర్ బ్యాటర్లు రాణించారు. ఓపెనర్ రికెల్టన్(20), హెండ్రిక్స్(21), కెప్టెన్ మార్‌క్రమ్(29)కి తోడు చివర్లో క్లాసెన్(41; 22బంతుల్లో ఫోర్, 4సిక్సర్లు), జాన్సన్(54; 17బంతుల్లో 4ఫోర్లు, 5సిక్సర్లు దక్షిణాఫ్రికాను విజయానికి చేరువ చేశారు. చివరి 4బంతుల్లో 18పరుగులు చేయాల్సిన దశలో ఆర్ష్‌దీప్ జాన్సెన్‌ను ఔట్ చేయడంతో భారత్‌కు విజయం ఖాయమైంది. ఆర్ష్‌దీప్‌కు మూడు, చక్రవర్తికి రెండు, అక్షర్, హార్దిక్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తిలక్ వర్మకు లభించింది. ఈ గెలుపుతో నాలుగు టి20ల సిరీస్‌లో టీమిండియా 2–1 ఆధిక్యతలో నిలువగా.. నాల్గో, చివరి టి20 శుక్రవారం జరగనుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68